ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
1-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 242, పేజీలు : 10+4 వెల : 8.00

బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం: చౌహాన్
5లో
స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

## ఐఆర్ఆర్ కేసు
## లోకేష్‌కు సిఐడి నోటీసులు



### 4న విచారణకు హాజరు కావాలని ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:**ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్‌కు సిఐడి 41 సిఆర్పిసి కింద నోటీసులు జారీ చేసింది.ఢిల్లీలో శనివారం ఆయనకు నోటీసులు స్వయంగా అందజేసింది. అక్టోబరు 4న ఉదయం 10గంటలకు సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని విచారణకు హాజరు కావాలని కోరారు.లోకేష్ కోసం నిన్న ఢిల్లీ చేరుకున్న సిఐడి అధికారులకు ఆయన జాడ తెలియలేదు.దీంతో వారు లోకేష్‌కు వాట్సాప్ ద్వారా 41 సిఆర్పిసి కింద నోటీసులు పంపించారు. అనంతర పరిణామాల్లో ఆయన టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించి, లోకేష్‌కు స్వయంగా నోటీసులను ఇచ్చారు. అమరావతి ఇన్నర్ రోడ్డు కేసులో లోకేష్ సిఐడిని ఏ14గా చేరుస్తూ సిఐడి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పరిణామాల్లో లోకేష్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానానికి అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంటు స్కామ్ వ్యవహారంలో నమోదైన కేసులో ఏ14గా నారాలోకేష్ పేరును సిఐడి చేర్చినట్లు, ఇది అన్యాయమని లోకేష్ తరపు న్యాయవాది వాదించారు.నారా లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ దాఖలు చేయడం ఆశ్చర్యకరమని సిఐడి తరపున ఎజి శ్రీరామ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో 41ఏ సిఆర్‌పిసి నోటీసులు ఇస్తామని ≫2

## పట్టణాలు, నగరాల్లో
# శాశ్వత భూహక్కు పథకం

### 123 అర్బన్ ప్రాంతాల్లోని 15 లక్షల ఎకరాల్లో భూ సర్వే

### నిర్దిష్ట వ్యవధిలో సర్వే ప్రక్రియ పూర్తికి చర్యలు : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ,నగర ప్రాంతాల్లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని క్రియాశీలకంగా అమలు చేసే దిశలో కార్యణ ముమ్మరంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.రాష్ట్రంలో శాసన సభలో ప్రస్తావించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. పట్టణ,నగర ప్రాంతాల్లో ఇప్పటి వరకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద జరుగుతున్న పనులను ప్రణాళికయుతంగా చేపట్టాలని సిఎం వైఎస్ జగన్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు స్పష్టమైన అంచనాలతో ముందుకు అడుగులు వేయాలని సిఎం జగన్ సూచించారు. ఈ సర్వేని నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు చేపట్టిన చర్యలపై అప్డేట్ నివేదికలు అవసరమని వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ప్రగతి గుర్తించగలమని స్పష్టం చేసారు. సిఎం జగన్ అధికారులతో ఆయన నేరుగా మాట్లాడే సందర్భంలో 123 అర్బన్ ప్రాంతాల్లో 15,02, 392 సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటికే గ్రామీణ పత్రాల్లో మొదటి దశ సమగ్ర భూసర్వేను పూర్తిచేసి, 2000 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలు అందించామన్నారు. దేశంలోనే ఒక ఆదర్శవంతంగా చేపట్టిన శాశ్వత భూహకు భూరక్షపథకం ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు ఉంటాయన్నారు.ఇవి సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు. వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు.సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీని వలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబు దారీ తనం కుడా వస్తోందన్నారు.సర్వేలో ఏరియల్ ప్లైయింగ్, డ్రోన్ ప్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. సర్వే అనంతరం శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకుకూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫి కేషన్ సంఖ్యను కేటాయిస్తామ ≫2

# గతితప్పిన జగన్ పాలన



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

### ప్రజల దృష్టిని మళ్లించడానికే అక్రమ కేసులు
### స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఒక్క రూపాయి అవినీతి లేదు
### రేపటినుంచి భువనేశ్వరి నిరాహారదీక్ష: టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ

**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గత 20 రోజుల క్రితం ఎక్కడైతే సిఐడి అధికారులు అరెస్టుచేశారో అక్కడే శనివారం రాష్ట్రస్థాయి పొలిటికల్ కమిటీ ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అచెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, యనమల రామకృష్ణుడు, బిసి జనార్థన్‌రెడ్డి, రామనాయుడు, నక్క ఆనందబాబు, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, షరీఫ్, పయ్యావుల కేశవ్, కాల్వ శ్రీనివాసులు, నారా లోకేష్, బీద రవిచంద్రయాదవ్, చింతకాయల అయ్యన్నపాత్రుడులు ఉన్నారు. వీరిలో నారా లోకేష్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. బీద రవిచంద్ర యాదవ్, అయ్యన్నపాత్రుడు హాజరుకాకపోవడం విశేషం. సమావేశం అనంతరం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ అరెస్టులకు అదిరేది లేదు, బెదిరేదిలేదన్నారు. నంద్యాలకు చేరుకున్న బాలకృష్ణకు టిడిపి నాయకులు, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో వైఎస్సార్సీ గతి తప్పిన పాలన చేస్తుందన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిక్కమీద వెంట్రుక పీకలేరని ఘాటైన వ్యాఖ్యాలు బాలకృష్ణ పేర్కొనడం విశేషం. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఒక్కరూపాయ అవినీతి లేకపోయినా అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. జగన్‌రెడ్డి దోపిడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుక, మద్యం, దోపిడితో పాటు అన్నిరకాల బాదుడే బాదుడు ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ చేపట్టిన యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం వైఎస్సార్సీ ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. మా సోదరి భువనేశ్వరీ అక్టోబరు 2న గాంధీ జయంతి నాడు నిరాహారదీక్ష చేస్తుందని సమాచారం ఇచ్చిందన్నారు. జనసేన అధిపతి పవన్ కల్యాణ్ చేపట్టె వారహి యాత్రకు టిడిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత రాష్ట్రంలో కొంతమంది తట్టుకోలేక గుండె అగి చనిపోయిన కుటుంబాలకు వ్యక్తిగతంగా పరామార్శించి ≫2

## నేటి నుంచి పవన్ నాలుగోవిడత వారాహి యాత్ర



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాత వార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రంలో నాలుగువ విడత వారాహి యాత్రను అక్టోబరు 1 నుంచి ప్రారంభిస్తున్నారు.ఈ యాత్రకు తెలుగుదేశం పార్టీ సంఘీభావం ప్రకటించింది. టిడిపి ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ ఈ విషయాన్ని స్పష్టం చేసారు.చంద్రబాబు అరెస్టయి జైలులో ఉన్న నేపథ్యంలో పవన్ చేపట్టిన ఈ యాత్రకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.చంద్రబాబు అరెస్ట్ తరువాత రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ ములాఖత్‌లో కలుసుకున్నారు.

అనంతర పరిణామాల్లో టిడిపితో జనసేనతో పొత్తుకు నిర్ణయించు కుందని పవన్ ప్రకటించారు. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా జనసేన టిడవిపితో కలిసి సంఘటిత ఉద్యమాలను చేస్తోంది.ఈ క్రమం లోనే పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్రను చేపట్టాలని నిర్ణయంచుకున్నారు.ఈ యాత్ర ఉమ్మడి కృష్ణాజిల్లా దివిసీమలోని ఆదివారం .అవనిగడ్డలో ప్రారంభంకానున్నది. అవనిగడ్డ నుంచి మచిలీపట్టణం, పెడన, కైకలూరు నియోజకవర్గాల మీదుగా ఈయాత్ర సాగే విధంగా రూట్ మ్యాప్‌ను ఖరారు చేసినట్లు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహార్ తెలిపారు.

తెలుగుదేశంతో ఎందుకు జనసేన పొత్తులో వెళ్తుంది,చంద్రబాబు అక్ర మంగా అరెస్ట్ చేసిన వ్యవహారంపైన పవన్ వారాహి యాత్ర సందర్భంగా చంద్రబాబు కీలకంగా వెల్లడిస్తారని తెలిపారు.జగన్ ప్రభుత్వ అనుచిత విధానాలను ప్రజలకు వివరిస్తార న్నారు. వారాహి యాత్రలో టిడిపి పాల్గొంటుందన్నారు.



శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

### ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
## రాష్ట్రమంతా ప్రారంభం
### తొలి రోజున 630 శిబిరాలు మొదలు
### 5 దశలుగా జరుగుతున్న కార్యక్రమం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్రమంతటా తొలిరోజున 630 శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఏపిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ నెల 15న ప్రారంభమైన ఈ కార్యక్రమం అయిదు దశలుగా జరుగుతుంది.జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించిన నాలుగవ దశ కార్యక్రమలను శుక్రవారం సిఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ రోజు శిబిరాలన్ని కార్యచరణలోకి వచ్చాయి. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలను జారీ చేస్తూ ఈ ప్రోగామ్ లైన్ డిపార్టుమెంటు అధికారులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషిచేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఏఎన్ఎం/ సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది తీసుకుని వచ్చిన సమాచారం.వివిధ పరీక్షలను అనుసరించి ఆరోగ్యశిబిరాల నిర్వహాణ ఉండాలన్నారు.అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని, సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు.

ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన నివేదికలను అనుసరించి వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయా ≫2

# పోలీసులు జీపుతో ఢీకొట్టి చంపారు?

### పారిపోతున్న నిందితునిపై సెబ్ పోలీసుల అరాచకం
### గాయపడిన ఇద్దరిపై కేసు నమోదు చేయించిన పోలీసులు
### పారిపోతూ తమ జీపును ఢీకొట్టారని పోలీస్ వాదన
### పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్
### పోస్టుమార్టంగది వద్ద ఆందోళన, గిరిజన సంఘాల మద్దతు

**కర్నూలు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** గిరిజన తాండాలో ఉన్న గిరిజనులు నాటు సారా తరలిస్తున్నారన్న అనుమానంతో సెబ్ పోలీసులు వెంబడించారు. వారిని చూసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గిరిజనులు మరింత వేగంగా వెళ్లారు. ఈ క్రమంలో సెబ్ పోలీసుల జీపు తగలడంతో గాయపడ్డారు. ఒకరు కోలుకోగా మరొకరు కోలుకోలేక మృతి చెందారు. వేగంగా వెళుతూ తమ జీపు ముందు వైపు బైక్‌తో ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. అయితే పోలీసులే ఉద్దేశ్యపూర్వకంగా జీపుతో ఢీకొట్టి చంపారని బాధితులు చెబుతున్నారు. ఈ కేసులో ≫2



పోస్టుమార్టంగదివద్ద ఆందోళన చేస్తున్న బంధువులు



### బ్రాహ్మణి పిలుపుతో మార్మోగిన గ్రామాలు, పట్టణాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తాడేపల్లి పేలస్‌లో ఉన్న జగన్‌కు వినబడేలా రాష్ట్రంలో ప్రతీఒక్కరూ వారికి అందుబాటులో ఉన్న విధంగా కంచాలపై గరిటెతో, వారు ఉన్న చోటునుండి హారన్, విజిల్స్, వారికి కుదిరిన విధంగా నిరసన వ్యక్తం చేయాలని నారా బ్రాహ్మణి ఇచ్చిన పిలుపు మేరకు కాకినాడ జిల్లాలో నగరాలు, గ్రామాలు, ప్రజలు చేసిన నిరసనతో మారు మ్రోగించారు. పాదయాత్రలో ≫2

## అంతిమ విజయం న్యాయానిదే

### 'మోత మోగిద్దాం'లో పాల్గొన్న భువనేశ్వరి, బ్రాహ్మణి



హైదరాబాద్‌లో 'మోతమోగిద్దాం' కార్యక్రమంలో భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఆలస్యం అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, దేవుడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి టిడిపి పిలుపునిచ్చిన 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ డమరుకంతో శబ్దం వినిపించిన అనంతరం విజిల్ ఊది, డప్పుకొట్టి బ్రాహ్మణి తన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ ' మోత మోగిద్దాం' అనే పిలుపు కేవలం చంద్రబాబుకు మద్దతు తెలపడం ఒక్కటే కాదని న్యాయం జరగాలని కోరుకునే కార్యక్రమం అని పేర్కొన్నారు. న్యాయం గెలవాలి.. న్యాయమే తప్పకుండా గెలుస్తుందన్నారు. టిడిపి చేపట్టిన మోత మోగిద్దాం కార్యక్రమంలో పిలుపులో పాల్గొన్న రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బ్రాహ్మణి ధన్యవాదాలు తెలిపారు. ≫2

# మాకు రాముడైనా, కృష్ణుడైనా ఎన్టీఆరే

### ఎన్టీఆర్ శిష్యుడిగా కెసిఆర్ హ్యాట్రిక్ కొడతారు: తెలంగాణ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం/సత్తుపల్లి:** రాముడైనా, కృష్ణుడైనా ఎలా ఉంటాడో తెలియదు. మాకు రాముడైనా, కృష్ణుడైనా నటసార్వభౌమ నందమూరి తారక రామారావేనని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలుగుజాతికీర్తిని నాడు ఎన్‌టిఆర్ దేశానికి చాటితే, తెలంగాణ అస్తిత్వం, పౌరుషాన్ని కేసీఆర్ దేశానికి రుచి చూపించారని అన్నారు. రాజకీయంగా ఎన్‌టిఆర్ సాధించలేకపోయిన హ్యాట్రిక్‌ను సిఎం కెసిఆర్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లతో కలిసి రూ.1470 కోట్ల అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు చోట్ల జరిగిన సభల్లో కాంగ్రెస్ టార్గెట్‌గా కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఖమ్మంలో జరిగిన ఎన్‌టిఆర్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్‌టిఆర్‌ను ఆకాశానికి ఎత్తుతూ ప్రసంగించిన కెటిఆర్ ఆ పేరులోనే ఏదో మహత్తు ఉందని అన్నారు. అదే పేరు తనకు పెట్టడాన్ని గర్విస్తున్నానని అన్నారు. మిగిలిన సభల్లోమాత్రం కాంగ్రెస్‌పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ 420 పార్టీ అని దుయ్యబట్టారు. వారెంటీ లేని పార్టీ గ్యారెంటీ కార్డులంటూ ప్రజలను మరోమారు మోసగించడానికి సిద్ధమవుతుందని ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా అధికారంలో ఉండి ప్రజలను అరి గోస పెట్టిన ఆ పార్టీ ఇప్పుడు మళ్లీ విద్యుత్ కోతలు, ఎరువుల కోసం బారులు, సాగునీరు, తాగునీరు లేక అలమటించిన పల్లెలు ఇంకా కళ్ల ముందు మెదులుతూనే ఉన్నాయన్నారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీ పచ్చని తెలంగాణను ఆగం చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములముదామో... ఆగమవుదామో ప్రజలే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

**సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం..**

సీతారామ ప్రాజెక్టు రూపకర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని, 90 శాతం పనులు పూర్తయ్యి జిల్లాలో 7 లక్షల 50 వేల ఎకరాలకు ఈ ప్రాజక్టు ద్వారా ఎక్కువ సత్తుపల్లిలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ అన్నారు. అలాంటి ఈ ప్రాజెక్టును తాము పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు గోదావరి జలాలతో కాళ్లు కడుగుతాను అనే పనికి మాలిన వ్యాఖ్యలు చేయడాన్ని మంత్రి కేటీఆర్ పరోక్షంగా మాజి మంత్రి తుమ్మలను విమర్శించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించలేకపోయిందని, అందుకే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని, ఈ సదర్భంగా మంత్రి కెటిఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతు పక్షపాతిగా రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతు ఖాతాల్లో ఈ పథకం కింద రూ. 73 వేల కోట్లు జమ చేయ డం జరిగిందని, మిషన్ భగీరథ పేరుతో రూ.43 వేల కోట్లతో ఇంటిటికి త్రాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన శిష్యుడిగా రాజకీయాలతో సబంధం లేకుండా అభివృద్ధే ధ్యేయంగా సిఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అన్నారు.



శనివారం న్యూఢిల్లీలోని 'భారత్ మండపంలో 'సంకల్ప్ సప్తాహ్'ను ప్రారంభించిన ప్రధాని మోడీ

# శాశ్వత భూహక్కు పథకం

>> న్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని,కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు.ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామనా న్నరు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కొరత లేకుండా చూడాలన్నారు.సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి,పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు,.ఆ విధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు..ప్రతి గ్రామ సచివాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశా మన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలుకూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంద న్నారు. బిడ్డకు తల్లిపై మమకారం ఎలా ఉంటుందో భూమిపై రైతుకూ అలాగే ఉంటుందన్నారు.ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్థిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు.భూములు, స్థలాలు కాజేస్తే న్యాయపోరాటం చేసే శక్తిలేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈపరిస్థితులు మార్చాలి, మన ఆస్థిపై ఎవరైనా చేయివేసే అవకాశం ఇవ్వకూడదు అనే సంకల్పంతో ఈయజ్ఞాన్ని చేపట్టామ న్నారు. ఏ ఒక్కరి భూమి వారి పరధి నుంచి చేజారి పోకూడదనే శాశ్వత భూమి హక్కు కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడుతలో పలువురు శాశ్వత హక్కు పత్రాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

# జీపుతో ఢీకొట్టి చంపారు?

>> మృతుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పోలీసులు ఎందుకు వాంగ్మూలం నమోదు చేయలేదని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సెబ్ పోలీసుల దురాగతాన్ని సివిల్ పోలీసులు కప్పిపుచ్చి గిరిజనులకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారంటున్నారు. ఈ కేసులో పోలీసుల వాదన బాధితుల వాదన పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. కాగా బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. తమకు న్యాయం చేయాలంటూ కర్నూలు నగరంలోని జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గది వద్ద బాధితులతో కలిసి ఆందోళన చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

ఈ విషయానికి సంబంధించి మృతుడి భార్య బాలీబాయి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం ఆలేబాద్ తాండకు చెందిన బాలు నాయక్ (50) తాండాలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. అయితే అతను నాటు సారా కాచి అమ్ముకుంటారని ఆరోపణలు ఉన్నాయి. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున బాలునాయక్ తన బావమరిది బాలు నాయక్ తో కలిసి బైక్ పై తాండా నుంచి ప్యాపిలి వైపు వెళ్తున్నాడు. అదే సమయానికి సెబ్ పోలీసులు బైక్ పై వారిని వెంబడించారు. పోలీసుల అరుపులతో భయపడ్డ వారు ఆగకుండా మరింత వేగంగా బైక్‌పై వెళ్లారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు వారిని జీపుతో ఢీకొట్టారు.

దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు గాయపడ్డారు. ఒకరికి స్వల్ప గాయాలుకాగా, మరోకరికి కాలు పెరగడంతో పాటు తలకు బలమైన గాయాలయ్యాయి. గాయ పడిన వారిద్దరిని పోలీసులు తమ జీపులో తీసుకొని డోన్ ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు చెప్పడంతో అతనిని కర్నూల్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ రెండు రోజుల వరకు చికిత్స అందించారు, కోలుకోలేక శుక్రవారం చనిపోయాడు. దీంతో బాధితుని కుటుంబ సభ్యులతో పాటు తాండావాసులు మృతదేహ పోస్టుమార్టం జరిగిన కర్నూలు జనరల్ హాస్పిటల్ చేరుకున్నారు. అక్కడ శవపరీక్షలు నిర్వహించేందుకు సంతకం చేయ మంటూ భీష్మించుకుని కూర్చున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ తాము ఎలాంటి సంతకాలు చేయమని, మృతదేహం కూడా తమకు వద్దని... పోస్టుమార్టం గది ముందు బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి ఆందోళన గమనించి స్పెషల్ పార్టీ పోలీసులతో పాటు పలువురు పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని వారి ఆందోళన విరమించేందుకు ప్రయత్నించారు. మృతుడు బాలునాయక్‌ను జీపుతో ఢీకొట్టి చంపిన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, గిరిజనులమైన తమ పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు పోలీసులపై ఎస్సీ ఎస్టీ చట్టం మేరకు కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. సుమారు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోస్టుమార్టం గది ముందు ఆందోళన కొనసాగింది. చివరకు బాధితుని భార్యతో పాటు గిరిజన సంఘ నాయకుడ్ని పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి జీపులో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. దీంతో పరిస్థితి కొంత శాంతించింది. అయితే వారికి న్యాయం చేస్తామని కనీస హామీ కూడా దక్కకపోవడం గమనార్హం.

ఈ విషయాన్ని పోలీసులు మరో విధంగా వివరణ ఇచ్చారు. మృతి చెందిన బాలునాయక్ నాటు సారా కాచేవాడని అతన్ని పట్టుకునేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించిన తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. ఈ క్రమంలో సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున అతను తన బావమరితో కలిసి మోటర్ బైక్ పై నాటసార తరలిస్తున్నాడని సమాచారం అందిందన్నారు. ఆ మేరకు బైక్లో ఇద్దరు పోలీసులు వారిని వెంబడించి ఆపాలని కోరారు. అయితే పోలీసులకు దొరికితే కేసులు పెడతారనే భయంతో బైకును మరింత వేగంగా నడిపారు.

పోలీస్ జీపును వారు ఢీకొన్నారు. దీంతో వారికి గాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని డోన్ ఆసు పత్రికి తరలించామని అక్కడ పరిస్థితి మెరుగు కాకపోవడంతో కర్నూల్లో ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించామని చెబుతున్నారు. ఈ విషయంలో ఈప్రధాన అంశం పోలీస్‌కేసు నమోదు చేయడం. గాయపడిన బాలు నాయక్‌పై సెబ్ పోలీసులు సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వాహనానికి తగిలి కింద పడ్డంతో గాయపడ్డారని ఎఫ్ఐఆర్ చేయించారు. ఈకేసు ఎంఎల్‌సీ కావడంతో పోలీసులు చికిత్స పొందుతున్న వారి నుంచి వాంగ్మూలం నమోదు చేయాలి. కాని ఈ కేసులో అలాంటి పని జరుగలేదు. కాగా సెబ్ పోలీసులే తమ వారిని ఢీ కొట్టి పోలీసులే బాధితులపె కేసు నమోదు చేయించారని బాధితులు చెబుతున్నారు. ఇది పూర్తిగా పోలీసుల నిరంకుశమని బాధితులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా సెబ్ పోలీసులపై హత్య కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



ఖమ్మంలో శనివారం ప్రారంభించిన ఎన్టీఆర్ పార్కు దృశ్యం

# కాంగ్రెస్ ఆవు పేడనూ వదల్లేదు

## తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ

రాయ్‌పూర్, సెప్టెంబరు 30: కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీమ్‌లోనూ స్కామ్ జరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దుయ్యబట్టారు. రేషన్, మద్యం దగ్గర్నుంచి చివరకు ఆవు పేడనూ వారు వదల్లేదని ఎద్దేవా చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో శనివారం జరిగిన పరివర్తన్ మహా సంకల్ప్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేదలకు కాంగ్రెస్ చేసినంత అన్యాయం ఇంకెవరూ చేయలేదు. కొవిడ్ సమయంలో నేను పిఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద అందరికీ ఉచిత రేషన్ పంపిణీ చేస్తే ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ ప్రభుత్వం అందులోనూ అవినీతికి పాల్పడింది. మద్యం విక్రయాల్లోనూ కుంభకోణానికి పాల్పడ్డారు. చివరకు ఆవుపేడను వదల్లేదు. అవినీతి, దుర్మార్గ పాలనలో ఈ రాష్ట్రం కూరుకుపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి స్కీమ్‌లో ఓ స్కామ్‌జరిగింది అని మోడీ ధ్వజమెత్తారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లను మేం పూర్తిచేశాం. ఇప్పుడు కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది. అందుకే కులాల వారీగా రిజర్వేషన్లంటూ కొత్త గిమ్మిక్కు మొదలుపెట్టింది. మహిళలను విడదీయాలనుకుంటోంది. వారి అసత్యాల వలలో పడొద్దు అని మోడీ హస్తం పార్టీపై విమర్శలు గుప్పించారు. ప్రజల కలలే తన తీర్మానాలని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఆ కలలను సాకారం చేసేందుకు ఎలాంటి కఠిన నిర్ణయాలనైనా తీసుకుంటానన్నారు.

# నోటీసులు

>> ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించిన నిభంధనలను పాటిస్తామని కోర్టుకు వివరించారే. 41ఏ సిఆర్‌పిసి నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున ముందస్తు బెయిల్ విచారణను ముగిసిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.అయితే ఈ కేసులో నారా లోకేష్ సిఆర్‌పిసీ 41 కచ్చితంగా తీసుకోవాలని ఆయనను హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో లోకేష్ నోటీసులు తీసుకుని విచారణలో సిఐడికి సహకరించాలని ఎపి హైకోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీలో ఉన్న నారా లోకేష్‌కు 41ఏనోటీసులు ఇచ్చేందుకు సీఐడీ అధికారులు ఢిల్లీ వచ్చారు.ఆయన ఆచూకీ తెలియకపోవడంతో ముందు వాట్సాప్ ద్వారా నోటీసులు ఇచ్చారు.అందుకు లోకేష్ స్పందించారు..అనంతర పరిణామాలో స్వయంగా లోకేష్‌కు నోటీసుల అందించారు.

# గ్రామాలు, పట్టణాలు

>> ఉన్న జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మార్లావ గ్రామంలో కంచాలు, గరిటెతో శబ్దం చేస్తూ, విజిల్స్, హారన్‌లతో టిడిపి నాయ కులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పేలస్‌లో ఉన్న జగన్‌కి వినపడేలా నిరసన వ్యక్తం చేశారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 137610
2nd Prize Rs.7000/- 54321
3rd Prize Rs.3500/-
01034 25437 25540 33571 45006
51358 51846 52858 60566 81265
4th Prize Rs.200/-
0197 0965 1183 2558 3837 4385 5769
5834 6304 6961
5th Prize Rs.100/-
1086 1387 1572 1984 2844 5078 5770
8813 9183 9442
6th Prize Rs.50/-
0353 1866 3240 4652 6552 8002 9029
0383 1973 3476 4887 6591 8024 9108
0576 2082 3661 5022 6656 8044 9313
0597 2555 3725 5090 6932 8117 9397
0675 2609 3858 5121 6936 8207 9445
0763 2661 3940 5203 7008 8263 9520
0866 2665 4039 5230 7149 8392 9528
0901 2814 4226 5353 7191 8452 9529
0971 2815 4260 5590 7249 8495 9687
1027 2833 4270 5629 7419 8506 9772
1042 2913 4322 5922 7595 8584
1128 3012 4346 6056 7659 8621
1268 3032 4411 6395 7697 8697
1538 3064 4528 6418 7714 8787
1561 3122 4608 6461 7760 8980

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 695909
2nd Prize Rs.7000/- 59441
3rd Prize Rs.3500/-
26160 28458 29990 33802 36471
44359 57885 69039 75939 86007
4th Prize Rs.200/-
0080 0293 0693 5042 6535 6704 6863
7161 7670 8704
5th Prize Rs.100/-
0361 0398 1377 2001 2062 2801 3638
6699 6962 7056
6th Prize Rs.50/-
0251 1255 2479 3760 5586 7014 8525
0251 1422 2549 3903 5587 7165 8679
0336 1529 2608 3907 5674 7427 8706
0455 1541 2766 3909 5687 7655 8733
0464 1699 2812 3917 5693 7951 8771
0476 1865 2849 4205 5908 8002 8880
0572 1870 2889 4371 5993 8157 8952
0601 1920 3015 4443 6378 8179 8986
0609 1975 3077 4447 6407 8222 9838
0718 1994 3143 4547 6565 8245 9951
0931 2024 3150 4690 6595 8278
0959 2136 3209 5067 6607 8302
0966 2263 3236 5184 6663 8327
1214 2409 3270 5365 6735 8475
1253 2475 3319 5460 6832 8488

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 722375
2nd Prize Rs.7000/- 55954
3rd Prize Rs.3500/-
24282 34721 45017 55650 60184
72671 77080 85501 89137 96611
4th Prize Rs.200/-
0447 0955 3699 4456 4817 5291 6380
6649 7032 9303
5th Prize Rs.100/-
1827 3973 4755 7527 7999 8206 8381
9260 9284 9723
6th Prize Rs.50/-
0012 1570 3089 4303 5450 7380 9085
0137 1819 3097 4364 5554 7443 9132
0154 1897 3150 4371 5607 7445 9164
0189 1909 3323 4418 5740 7654 9178
0216 1934 3363 4431 5856 7720 9324
0243 2112 3385 4446 5895 7985 9409
0312 2168 3446 4665 6008 8093 9627
0583 2234 3483 4713 6091 8434 9747
0724 2286 3574 4759 6246 8459 9794
0747 2467 3744 4802 6422 8505 9829
1015 2473 3760 4924 6603 8590
1016 2487 3870 5026 6782 8592
1270 2502 4124 5079 6908 8725
1408 2664 4131 5251 7181 8758
1567 2717 4164 5279 7270 8955

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 882746
2nd Prize Rs.7000/- 01277
3rd Prize Rs.3500/-
03098 07386 19507 26558 41006
46984 49859 58169 74679 76271
4th Prize Rs.200/-
0171 0409 4558 4758 6535 6663 7933
8673 9726 9921
5th Prize Rs.100/-
1268 1375 3767 4454 4806 4811 5091
6531 6551 6840
6th Prize Rs.50/-
0157 2539 3433 4752 6009 7547 8764
0229 2556 3446 4910 6222 7628 8769
0343 2608 3548 5045 6329 7780 9256
0356 2642 3653 5111 6389 7886 9305
0982 2737 3773 5155 6391 7952 9309
1050 2750 3999 5259 6575 8004 9673
1313 3102 4025 5355 6586 8030 9727
1370 3114 4045 5415 6908 8069 9818
1383 3134 4141 5538 7051 8237 9863
1388 3213 4341 5624 7102 8260 9895
1721 3221 4523 5654 7220 8329
1733 3265 4537 5684 7282 8395
1997 3314 4539 5806 7314 8589
2201 3394 4547 5823 7422 8697
2346 3404 4640 5930 7428 8710

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 634109
2nd Prize Rs.7000/- 81209
3rd Prize Rs.3500/-
11657 25063 31451 40722 43881
49712 59264 71903 72125 84606
4th Prize Rs.200/-
0378 1100 2442 2997 3923 4303 4465
4593 5654 6055
5th Prize Rs.100/-
0188 1645 2441 2861 3025 3335 5455
7346 8176 8817
6th Prize Rs.50/-
0355 1993 3684 5161 6611 7536 9225
0420 2028 3750 5195 6646 7752 9272
0742 2139 3847 5448 6654 7772 9275
0743 2359 4056 5516 6686 7952 9393
0994 2428 4102 5680 6759 8106 9426
1079 2439 4105 5688 6962 8291 9545
1266 2460 4212 5705 7057 8365 9687
1343 2797 4485 5832 7194 8413 9702
1377 2874 4533 5935 7290 8451 9814
1432 3000 4675 6254 7353 8559 9937
1570 3090 4766 6268 7406 8740
1793 3104 4828 6284 7409 8795
1805 3152 4947 6411 7410 9070
1962 3512 5084 6510 7486 9081
1977 3513 5114 6552 7526 9140

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 558147
2nd Prize Rs.7000/- 35710
3rd Prize Rs.3500/-
04712 15520 22374 38810 41118
65348 65737 72410 92632 92758
4th Prize Rs.200/-
0834 1538 3016 4151 4218 4782 4937
6429 6935 7895
5th Prize Rs.100/-
0943 1851 3142 3809 4821 7218 7300
8702 9779 9921
6th Prize Rs.50/-
0023 1062 2135 3779 5766 7424 8962
0119 1123 2163 3867 5803 7448 8990
0179 1282 2285 3913 5838 7597 9011
0302 1305 2336 4201 5945 7619 9093
0318 1345 2405 4261 6242 7921 9125
0328 1372 2901 4641 6248 7997 9346
0353 1458 3223 4653 6253 8077 9566
0675 1581 3260 4824 6313 8122 9646
0689 1620 3394 4833 6373 8340 9728
0796 1640 3403 4845 6379 8392 9791
0797 1683 3441 4994 6547 8459
0864 1686 3537 5407 6558 8552
0931 1761 3618 5471 6559 8789
0995 1911 3675 5474 7070 8792
1044 2111 3704 5482 7123 8809

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 419500
2nd Prize Rs.7000/- 17050
3rd Prize Rs.3500/-
01906 04290 17988 33004 33555
42288 56544 68480 88672 94675
4th Prize Rs.200/-
0774 0942 1046 2577 3007 5621 6618
7236 7356 7713
5th Prize Rs.100/-
0636 1588 3176 3268 4180 4345 5007
6351 9081 9423
6th Prize Rs.50/-
0139 1367 3649 4853 7091 8079 9373
0211 1564 3689 5211 7181 8157 9406
0274 1858 3746 5245 7212 8178 9502
0395 1863 3760 5327 7293 8188 9526
0495 1929 3903 5449 7389 8291 9546
0514 2213 3996 5511 7474 8576 9674
0633 2308 4063 5632 7591 8601 9859
0689 2372 4147 5671 7595 8751 9880
0797 2463 4184 5867 7691 8902 9947
1010 2551 4239 5922 7786 8944 9951
1019 2750 4414 6151 7796 9052
1094 2802 4467 6178 7975 9080
1201 2971 4586 6181 8030 9093
1211 3049 4611 6466 8059 9244
1280 3310 4682 6945 8061 9300

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 893579
2nd Prize Rs.7000/- 70853
3rd Prize Rs.3500/-
16381 31646 37454 49949 63769
68752 73061 77806 87158 92799
4th Prize Rs.200/-
1502 2647 2652 3595 3819 3969 5493
6847 7800 9314
5th Prize Rs.100/-
0435 0698 2079 3681 3928 4070 4763
6916 9216 9575
6th Prize Rs.50/-
0127 1671 3152 4756 6300 8134 9166
0225 1709 3263 4768 6396 8139 9174
0340 1924 3265 4879 6458 8156 9200
0433 1976 3277 4988 6599 8213 9497
0444 2024 3370 5153 6612 8249 9508
0467 2289 3420 5162 6795 8286 9522
0638 2319 3440 5168 6827 8331 9640
0652 2398 3483 5177 6888 8384 9835
0737 2420 3533 5284 6919 8472 9838
0877 2439 3797 5340 7003 8474 9880
1188 2450 3833 5366 7218 8489
1408 2583 3949 5514 7417 8530
1500 2721 4185 5678 7626 8593
1569 2843 4577 6024 7640 8687
1667 3142 4735 6183 7845 8845

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 846315
2nd Prize Rs.7000/- 39254
3rd Prize Rs.3500/-
03496 04663 17456 31278 31566
40373 57635 57957 86912 92843
4th Prize Rs.200/-
0556 0609 0740 2788 5429 5663 6729
8521 9507 9639
5th Prize Rs.100/-
2088 3220 4753 4779 5065 6704 7152
7641 8510 8545
6th Prize Rs.50/-
0027 1803 3061 5234 6728 7436 8721
0147 1863 3101 5410 6757 7485 8781
0248 1953 3119 5635 6785 7504 8826
0363 2259 3160 5873 6795 7505 9023
0431 2313 3171 5999 6891 7506 9141
0583 2402 3179 6228 6900 7623 9168
0670 2420 3215 6287 6971 7702 9477
1157 2542 3706 6352 7069 7767 9508
1290 2666 3808 6385 7071 7899 9793
1344 2783 3925 6405 7074 8077 9959
1450 2786 4265 6512 7160 8217
1483 2812 4392 6549 7236 8307
1532 2922 4772 6590 7403 8631
1678 2925 4823 6616 7423 8664
1680 3033 4981 6686 7426 8698

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 178432
2nd Prize Rs.7000/- 62842
3rd Prize Rs.3500/-
01989 04819 29960 34802 50913
55311 95089 95907 96575 97998
4th Prize Rs.200/-
0778 2083 2190 3444 4903 4921 6478
7107 7238 7589
5th Prize Rs.100/-
0121 0698 0755 1767 3533 5156 5706
6347 6554 9454
6th Prize Rs.50/-
0012 0818 2636 4051 5873 6939 8674
0054 0938 2865 4171 5941 7074 8686
0066 0958 3027 4245 6009 7167 8801
0098 0980 3075 4324 6030 7443 8900
0108 1023 3128 4339 6129 7532 9015
0134 1104 3286 4545 6196 7918 9379
0216 1219 3319 4694 6238 7995 9462
0285 1224 3381 4697 6369 8005 9573
0313 1400 3520 5216 6445 8250 9639
0557 1430 3731 5242 6498 8326 9679
0618 1432 3849 5322 6544 8486
0683 1489 3852 5337 6546 8492
0717 1616 3930 5365 6683 8527
0724 1933 4033 5704 6694 8550
0753 1992 4047 5859 6861 8656

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 494515
2nd Prize Rs.7000/- 83924
3rd Prize Rs.3500/-
15541 24918 26191 37454 48202
48829 59335 61587 72309 83519
4th Prize Rs.200/-
2423 2627 3046 4593 5948 6328 6941
7243 7417 8512
5th Prize Rs.100/-
0993 1237 3684 5975 6702 7400 7734
7739 8169 9865
6th Prize Rs.50/-
0084 1725 3065 4383 5543 7345 9199
0099 1802 3301 4418 5562 7392 9396
0228 1908 3389 4431 5705 7524 9510
0537 1912 3423 4480 5783 7692 9514
0608 1960 3499 4603 5924 7736 9545
0851 2086 3511 4609 6359 7851 9602
0920 2103 3529 4626 6461 7956 9687
1077 2354 3648 4629 6546 8344 9724
1158 2556 3672 4855 6647 8404 9737
1171 2663 3687 4944 6715 8560 9938
1204 2772 3818 5108 6799 8566
1478 2773 3829 5246 6918 8743
1637 2996 3849 5293 7058 8771
1653 3057 3909 5309 7262 9026
1661 3061 4221 5361 7321 9098

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 725183
2nd Prize Rs.7000/- 58850
3rd Prize Rs.3500/-
14403 25464 36293 36435 47346
47913 69941 71175 82802 93478
4th Prize Rs.200/-
1652 2344 2644 3036 4807 6476 6555
7994 8273 9642
5th Prize Rs.100/-
0307 0375 0389 5765 6704 8790 8823
9161 9304 9617
6th Prize Rs.50/-
0142 1936 3658 5108 6307 7989 9429
0459 2102 3759 5314 6498 8083 9531
0508 2167 3782 5467 6757 8197 9537
0628 2203 3838 5590 6977 8309 9539
0688 2252 3915 5608 6988 8512 9582
0773 2276 3955 5656 7357 8722 9738
0777 2322 3970 5694 7377 8759 9839
0819 2426 4099 5711 7382 9017 9894
0928 2580 4147 5787 7573 9041 9935
1183 2845 4355 5793 7660 9131 9940
1277 3156 4821 5858 7668 9189
1365 3273 4886 5952 7902 9209
1397 3334 4972 5999 7934 9211
1829 3533 5003 6198 7937 9288
1840 3582 5094 6278 7942 9319

# గతితప్పిన జగన్ పాలన

>> వ్యక్తిపరంగా, పార్టీ పరంగా సానుభూతి తెలిపి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కేసులకు ఏవరు భయపడే ప్రసక్తిలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. దసరా పండుగకు టిడిపి భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. టిడిపి జనసేన యాక్షన్ కమిటీ వేసి రెండు పార్టీల నుంచి ప్రభుత్వంపై పోరాటాలు చేసేందుకు సిద్ధం అవుతామన్నారు. పాత్రికేయులపై దాడులు, పోలీసులకు టిఏ, డిఏ కట్‌చేశారని వీక్లి అఫ్‌లు లేవని, అలవెన్స్‌లు కూడ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎన్నిచెప్పినా తక్కువేఅన్నారు. ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి రావడం సమయం అసన్న మయిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఎవి సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు తాతిరెడ్డి తులసిరెడ్డి, వెదుర్ల రామచంద్రారావు, ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి జిల్లాఅధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా ప్రారంభం

>> లన్నారు. ముఖ్యంగా శిశువులు, బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు, గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని ఆయన సూచించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద ్యపరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నున్న మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి,ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని ఆదేశించారు.ఈ రోజు నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసంగా ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 680కి పైగా వున్న ప్రణాళికా బద్దంగా ఈ శిబిరాలు నిర్వహిం చేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలనిసూచించారు.ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపిడిఓ, ఎమ్మార్వో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొవాలన్నారు,.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు.అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు.అందుకు తగ్గట్లుగా ముందుగానే తగిన పరిమాణంతో మందులను కొనుగోలు చేసు కుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అనుమతులు,నిధులను సమకూ ర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలన్నారు. సిఎం జగన్ ఆదేశా లను అనుసరించి శనివారం రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలోను ఆరోగ్యశిబిరాలను నిర్వహణ ఆరంభమైంది. రాష్ట్రమంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలు ఆయా ప్రాంతాల్లో శిబిరాలను ప్రారంభించారు.సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి 30 రోజులు ఈ శిబిరాలు జరుగుతాయి.ఈ శిబిరాల్లో వివిధ ఆరోగ్యంశాల్లో తీవ్రత ఉన్నవారిని ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా పరిధిలో చేరుస్తారు.సంబంధింత ఆరోగ్య,వైద్య సేవల కోసం ఆస్పత్రు లకు తీసుకుని వెళ్తారు. అందరికి సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

# అంతిమ విజయం న్యాయానిదే

>> చంద్రబాబు సతీమణి భువనేశ్వరి డప్పు మోగించారు. పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ చంద్రబాబును ఎలాగైనా జైల్లో పెట్టాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. లోకేష్ పైనా అక్రమ కేసులు బనాయించారని దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నిరసన తెలుపుతున్నారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టారన్నబాధ ప్రతీ ఒక్కరిలో ఉందని, జగన్‌ను ఓడించాలని ప్రజలు నిర్ణయించు కున్నారని తెలిపారు. ప్రపంచ, దేశవ్యాప్తంగా ఉన్న తెలుగురాష్ట్రాలకు చెందిన ఐటీ ఉద్యోగులు చంద్ర బాబుకు మద్దతుగా కదంతొక్కుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 యాక్ట్ ద్వారా ప్రజలు రోడ్లపైకి రాకూడదని,వస్తే కేసులుపెడతామని ఈ ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. చంద్రబాబుకోసం అవసరమైతే త్వరలో జైల్ భరో కార్యక్రమం కూడా చేపడతామ న్నారు. లోకేష్‌పై పెట్టినకేసుల పైనా న్యాయప రంగా పోరాడతామన్నారు. జగన్‌ను ఓడించటమే లక్ష్యంగాపనిచేస్తామని, వచ్చే ఎన్నికల్లో ఓట్లద్వారా జగన్‌కు మోతమోగిస్తామని చిన రాజప్ప అన్నారు.



రాజమహేంద్రవరంలో 'మోతమోగిద్దాం' కార్యక్రమంలో డప్పుమోగిస్తున్న నారా బ్రాహ్మణి

## వారం - వర్జ్యం

తేది : 01-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం
భాద్రపద బ॥ విదియ ఉ.9.42,
అశ్వని రా.7.27. వ.మ.3.44-5.13,
2)తె.4.38-6.10, దు.సా.4.20-5.08
శుభసమయం - లేదు,
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆర్థిక సమస్యల నుండి విముక్తి చెందుతారు.

**మిథునం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు ప్రోత్సాహకంగా వుంటాయి.పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** విద్యా, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారించుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం :** ప్రముఖుల కలయిక. రాజకీయ కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మాజీ సిఎం చంద్రబాబు పిఎస్ పెండ్యాల సస్పెన్షన్



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సిఎం చంద్రబాబుకు పిఎస్‌గా వ్యవహరించిన పెండ్యాల శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వం శ్రీనివాస్‌పై క్రమ శిక్షణకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. పెండ్యాల శ్రీనివాస్ ప్రభుత్వ నిబంధనలు, విధి విధానాలను అతిక్రమించి నందుకు ఈచర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో వివరించింది. శ్రీనివాస్ ప్రస్తుతం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నాడు. ఈ క్రమంలో ఆయన స్కిల్ స్కామ్‌లో సీఐడీ పెండ్యాల శ్రీనివాస్‌ను కీలక నిందితునిగా ఉన్నట్లు గుర్తించింది. ఐటీ నోటీసుల్లో శ్రీనివాస్‌పేరు ప్రధానంగా ఉంది. శ్రీనివాస్ ద్వారానే చంద్రబాబుకు నిధులు చేరాయనే అభియోగాలను సీఐడీ చేసింది. శ్రీనివాస్ దుబాయ్‌లో ఉన్నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయన వ్యక్తిగత పనులపై ముందస్తు నిర్ణయాన్ని అనుసరించి దుబాయ్‌కి వెళ్ళినట్లు కుటుంబసభ్యులు, టిడిపి నాయకులు చెబుతున్న నేపథ్యంలో ఆయన స్కిల్ కేసు నుంచి తప్పించుకునేందుకు దుబాయ్ పరారైనట్లు అధికార పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## భూమి నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలో ఆదిత్య ఎల్1

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోతోంది. సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఈ ఉపగ్రహం ప్రస్తుతం 9.2 లక్షల కిలోమీటర్ల దూరానికి చేరుకున్నట్లు శనివారం ఇస్రో ఎక్స్‌లో ప్రకటించింది. ఎల్1పాయింట్‌కోసం సుదీర్ఘ కాలం ఆదిత్య ఎల్1 ప్రయాణించాల్సి ఉంది. పలు రైజింగ్ ఆపరేషన్లను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసుకుంది. భూమి నుంచి 9 లక్షల కిలోమీటర్లపైగా చేరుకోవడంపట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొత్తం దీని గమనాన్ని 125 రోజులుగా గతంలోనే ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించి ఉన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా బహ్రెయిన్‌లో దీక్షలు



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బహ్రెయన్‌లో తెలుగు దేశం పార్టీ అభిమానులు, తెలుగు ప్రజలు నిరసన ప్రదర్శన చేశారు.. అనంతరం రిలేనిరాహారదీక్ష చేపట్టారు.. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష ద్వారా భువనేశ్వరికి ఓదార్పు సందేశమిస్తూ నారా కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వైద్యవ్యవస్థలపై సిఎం మాటలన్నీ గురువింద నీతులే

### టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల పాలనలో వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం పేరుతో ప్రచారార్భాటం చేయటం సిగ్గుచేటని, పిహెచ్‌సిల్లో జ్వరం మాత్రలకు దిక్కులేదు కానీ,సిఎం ప్రజలం దరికీ ఆరోగ్య సురక్ష కల్పిస్తారా? అంటూ టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ఆరోపించారు.. జర్వాలు, డెంగ్యూ, మలేరియాతో ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టంచుకోకుండా కక్షలు, కార్పణ్యాలతో ప్రత్యర్థులను అన్యాయంగా జైలుపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటింటికీ డాక్టర్‌నుపంపి ఆరోగ్యభాగ్యం కల్పిస్తామనటం మోసం కాక మరేమిటని ప్రశ్నించారు.. నాడు-నేడు కింద ఆరోగ్య విప్లవం తీసుకొస్తానని, నాలుగేళ్లుగా పాడిన పాటే పాడుతున్న సిఎం ఆచరణలో చేసిందేమిటి? అని నిలదీశారు. నానాటికీ రాష్ట్రంలోవైద్య సేవలు దిగజారిపోతున్నాయని, పేదలకు వైద్యం భారమైపోతోందని అన్నారు. రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ ఎక్కడా అమలు కావటం లేదని అన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయలు లేవని, ప్రాథమిక, సామాజిక ఆరోగ్యకేంద్రాలు సక్రమంగా పనిచేయక గ్రామీణులకు కనీస వైద్యం అందటం లేదన్నారు. అంబులెన్సుల అధ్వాన నిర్వణలతో పేదలు బలైపోతున్నారని అన్నారు.

వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మర్చలేందుకు జగన్‌రెడ్డి రోజుకో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో కొన్నాళ్లు హడావుడి చేశారని, ఇపుడేమో జగనన్న సురక్ష అంటున్నారని అన్నారు. ఏంచేశారని ప్రజల వద్దకు వెళ్తారని అన్నారు. అవినీతితోకుళ్లిపోయి, రాజకీయ కక్షతో రగిలిపోతున్న సిఎం, వైఎస్సార్సీ నేతలకే జగనన్న సురక్ష పథకం చాలా అవసరం అన్నారు. ఈ పథకం కింద వారికే ముందుగా వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయాలన్నారు.

# ఉత్తమ మహిళా ఇంజినీరింగ్ కళాశాలగా 'ఐఎస్‌టిఎస్'



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంపికై ప్రతిష్టాత్మకమైన ఏసియా టుడే ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు -2023 ను అందుకున్నట్లు కళాశాల చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సదరన్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవంలో భాగంగా ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజికి 'బెస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనే బిరుదుతో తెలంగాణా గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ చేతులమీదుగా చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలకు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు మహిళా ఇంజనీరింగ్ విద్యా రంగంలో అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్‌కు నిదర్శనమన్నారు.

ఈ విజయం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అద్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అంకిత భావంతో చేసిన కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థినుల తల్లిదండ్రులు తమ కళాశాలపై నమ్మకం ఉంచి ప్రోత్సాహం ఇస్తున్నందుకు కళాశాల చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి సాంకేతికత, ఇంజనీరింగ్ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించడంలో యాజమాన్యం, అధ్యాపక బృందం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యకు విశిష్టమైన సహకారాన్ని అందించినందుకు మహిళలు ఇంజనీరింగ్ రంగంలో రాణించేలా వాతావరణాన్ని పెంపొందించడంలో నిబద్ధతతో ఆంధ్రప్రదేశ్‌లో మహిళా ఇంజనీర్ల భవిష్యత్తును రూపొందించడంలో సంస్థ పాత్రను ప్రశంసిస్తూ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూషలను అభినందించారు.

# పేద ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

### ప్రజలకు అందుబాటులో వైద్యం

### అంజూరు తారక శ్రీనివాసులు



ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మాట్లాడుతున్న అంజూరు శ్రీనివాసులు

మైదానంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజల్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న బాధ్యతలు చేపట్టిన తరువాత నిరుపేదల ఇళ్లకు పథకాలను ఆర్థిక సంక్షేమాన్ని అందిస్తున్నారని వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటంలో ప్రపంచ దేశాల్లోనే ముందంజలో రాష్ట్రాన్ని నిలిపారు. అంతేకాక ప్రతి సచివాలయంలో నిరుపేదలకు వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెచ్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు మహర్దశ:**
జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి కార్పొరేట్ ఆసుపత్రికి మహర్దశ వచ్చిందని శ్రీనివాసులు వివరించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.10కోట్లతో అదనపు భవనాలు నిర్మిస్తున్నారన్నారు. వైద్య సదుపాయాలు అందించటానికి నిధుల లేమి అనే సమస్య తలెత్తకుండా విడుదల చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 45రోజుల పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనిసుమారు పదివేల విలేజ్ క్లినిక్స్ సుమారు 600 అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని శ్రీనివాసులు తెలిపారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**
శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రాగా తీర్చి దిద్దుటకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపొందించి ఎవ్వరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా గుర్తించి వైద్యసేవలు అందించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేయటం పేదల పట్ల జగనన్నకు నిదర్శనం అన్నారు. నిరుపేదల ఆరోగ్యంపై శ్రద్ధ వహించిన ముఖ్యమంత్రి ఫ్యామిలి డాక్టర్ ద్వారా తెలుసుకొని వారికి వైద్యసదుపాయాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# పిల్లల పాలప్యాకెట్లను వదలని సైకో సిఎం

### పాలు సైతం కల్తీ, 2 రోజులకే గాలిబుడగల్లా ఉబ్బి పేలుతున్నాయ్

### అంగన్‌వాడీల పాలప్యాకెట్ల తీరుపై లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పసిపిల్లలకిచ్చే పాలను కూడ సైకో సిఎం జగన్ వదటం లేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈమేరకు శని వారం ఆయన ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో జెబ్రాండ్ల మద్యంతో లక్షలాది మంది మహిళల మెడలో తాళిబొట్లు తెంచుతున్న జగన్ అవినీతిదాహం ఇపుడు పరాకాష్టకు చేరిందని దుయ్యబట్టారు. పాపపు సొమ్ముకోసం కక్కుర్తిపడి పసిపిల్లలు, బాలింతలకు ఇచ్చేపాలనుసైతం కల్తీచేస్తూ కాల కూట విషయంగా మార్చారని లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇప్పటిదాకా టెట్రా ప్యాకుల్లో సరఫరాచేస్తున్న పాలను తాజాగా ఈ సిఎం ముఖారవిందంతో లీటరు పాలిథీన్ పౌచ్‌ల్లో సరఫరా చేస్తున్నారని తెలిపారు.

ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 3వ తేదీన ప్యాక్ చేసినట్టుగా చెప్పబడుతున్న పాలప్యాకెట్లకు డిసెంబర్ 2వ తేదీ వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా.. సదరు సరఫరాచేసిన ప్యాకెట్లు రెండు రోజులకే గ్యాస్ బుడగల్లా ఉబ్బి పోయి పేలిపోతున్నాయని లోకేష్ వెల్లడించారు. వీటిని చూశాక రక్తం రుచిమరిగిన మృగానికి, అడ్డగోలు సంపాదనకు అలవాటుపడ్డ జగన్‌రెడ్డికి పెద్దతేడా ఏమీ లేదని అన్పిస్తోందని లోకేష్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# ఎపి ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై మంత్రుల మతిలేని ఆరోపణలు

### రాష్ట్ర టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ ధ్వజం



**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రపంచం మొత్తం గమనిస్తోందని, టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలుకు పంపిన జగన్‌రెడ్డి అండ్ కోకు ఇపుడు లోకేష్ ఫోబియో పట్టుకుందని రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడ డూండీ రాకేశ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన ఇక్కడిపార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్‌లిమిటెడ్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చి వైఎస్సార్సీ నేతలు, మంత్రులు ఇంగితజ్ఞానం లేకుండా టిడిపి యువ తనేతకు ఏవేవో ఆపాదిస్తూ.. ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.. టిడిపి ప్రభుత్వం అప్పట్లోఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును ఎపిలో అమలు చేయటానికి మూలం కేంద్ర ప్రభుత్వం తీసుకొచిచ భారత్ బ్రాడ్ బ్యాండ్ నెట్ లిమిటెడ్ ప్రాజెక్టే అన్నారు.. ఇందులో భాగంగా నాడు చంద్రబాబు పేదలు, మధ్యతరగతి ,చిన్నాచితక వ్యాపారులకు తక్కువ ఖర్చుతోన కేబుల్‌కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సదుపాయం కల్పించాలని నిర్ణయించారని అనాననరు. నేటి సమాజంలోచదువుతో పనిలేకుండా ప్రతిఒక్కరూ టివి, ఇంటర్నెట్ వినియోగంలో ఉన్నారనే సంగతి తెలిసిందే అన్నారు. కానీ అందుకోసం నెలకు రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి అని, అలాంటి పరిస్థితుల్లో దూరదృష్టితో ఆలోచించిన చంద్రబాబు బిబిఎన్ఎల్ ప్రాజెక్టులో భాగంగా ఎపిలో ఫైబర్‌నెట్ ప్రాజెక్టు అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. అందుకోసం కారుచౌకగా నెలకు కేవలం రూ.149కే కేబుల్ కనెక్షన్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం తక్కువ ధరలో అమల్లోకి తీసుకొచ్చిన ఈ సదుపాయం ముఖ్యంగా చిరువ్యాపారులకు బాగా ఉపయోగపడిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు నాటి ప్రభుత్వం నిపుణులు, అధికారులతోఒక కమిటీ వేసి సాధ్యాసాధ్యాల అమలుపై నివేదిక ఇవ్వాలని సూచిందని గుర్తుచేశారు.. ఆ కమిటీ నివేదిక అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టు అమలు కోసం మార్గదర్శకాలను సూచిస్తూ రూ.330కోట్లతో టెండర్లు పిలిస్తే.. రూ.321 కోట్లకే టెండర్ ఫైనల్ అయ్యిందన్నారు..తర్వాత ప్రాజెక్టు పనులను ఎంఎస్‌సిస్థాయి కంపెనీలకే నాటి ప్రభుత్వం అప్పగించిందన్నారు.. కొరియన్ కంపెనీ డాట్సన్ ఆధునిక పరిజ్ఞానంతో 10 లక్షల సెట్‌టాప్ బాక్సులు అందించిందన్నారు. మొత్తంగా ప్రాజెక్టు దిగ్విజయంగా అమలైందన్నారు. రూ.321 కోట్లకు టెండర్‌ఫైనల్ అయితే, నాటి ప్రభుత్వం ఇంకా తక్కువకే పనులుచేయించి ఫైనల్‌గా చెల్లించింది కేవలం రూ.284 కోట్లు మాత్రమే అని అన్నారు. ఇపుడు వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడ ఫైబర్‌నెట్ కేబుల్‌ను నాటి ప్రభుత్వం తీసుకెళ్లగలిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ బోధన అందించటానికికూడ ఈప్రాజెక్టును సమర్ధంగా అమలు చేశారని అన్నారు. రూ.284 కోట్ల ఖర్చుతో పూర్తయిన ప్రాజెక్టులో రూ.2వేల కోట్ల అవినీతి జరిగిందా? వైఎస్సార్సీ నేతలు, మంత్రుల ఆరోపణలు మతిలేని ఆరోపణలు అనటానికి ఇంతకంటే రుజువేం కావాలని అన్నారు.

ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్నవి తప్పుడు ఆరోపణలుకాబట్టే,. ప్రజలు, ప్రతిపక్షాలప్రశ్నలకు సమాధానం చెప్పటంలేదన్నారు. చంద్రబాబు పేరు రాష్ట్రంలో వినపడకూడదన్న దుష్ట ఆలోచన తప్ప మరేం లేదన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్, ఫైబర్‌నెట్ ప్రాజెక్టులు ఇలా ఏ అంశంపై అయినా వైఎస్సార్సీ పాలకులు చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటీ నిజం కాదన్నారు. అమరావతిలో నిర్మాణం పనులు కొనసాగిస్తే..అక్కడా చంద్రబాబు పేరే వినపడుతుందని దాన్ని నామరూపాలు లేకుండాచేశారన్నారు. పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని దుయ్యబట్టారు.

# విశాఖ తీరానికి కొట్టుకొచ్చిన భారీ పురాతన పెట్టె

### 50 కర్ర దూలాలు బయటపడిన వైనం, లంగర్ కోసం ఉపయోగించే దూలాలుగా గుర్తింపు



**విశాఖ క్రైం-ప్రభాతవార్త:** విశాఖలో ఒ ఆసక్తికరమైన సంఘటన వెలుగుచూసింది.. 100 టన్నుల భారీ పురాతన పెట్టె విశాఖబీచ్‌కు కొట్టుకువచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం విశాఖ తీరానికి ఒ పెద్దపురాతన పెట్టె కొట్టుకు వచ్చింది. ఆ పెట్టెలో విలువైన సంపద ఏదో ఉండే అవకాశం ఉందనే చర్చ జోరందుకుంది. మరోవైపు లంగర్ వేసే సమయంలో జెట్టీలను ఢీకొట్టకుండా వాడే చెక్కదిమ్మె అయి ఉంటుందని కొందరంటున్నారు. వైఎంసిఏ బీచ్‌లోకి పెట్టె కొట్టుకు వచ్చిందన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని దానికి కాపలాగా ఉన్నారు. ఎవరూ ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పురావస్తుశాఖ అధికారులు, డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్ అక్కడకు చేరుకున్నారు. దాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ భారీ ఆకృతిలోనే చెక్కపెట్టె బ్రిటీష్‌కాలం నాటిదిగా తొలుత అంచనా వేశారు. ఆపెట్టెలో ఏముందనే ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ చెక్కపెట్టెను పగలకొట్టడంతో ఉత్కంఠకు తెరపడింది. జబాంబుస్క్వాడ్ పర్యవేక్షణలో రెండు ప్రొక్లెయిన్లతో అధికారులు పగులకొట్టారు. ఇందులో సుమారు 50 వరకు కర్ర స్లీపర్లు (దూలాలు)ఉన్నాయి.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన' హౌస్‌అరెస్టు

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి బిసి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు కేసన శంకరరావు చేపట్టిన చలో ఉప్పాలవారిపాలెంను పోలీసులు భగ్నం చేశారు. శని వారం తెనాలిలో ఆయనఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...తన కుమారుడు ఉప్పాల అమ ర్నాథ్‌ను పెట్రోల్ పోసి తగులబెట్టిన నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చిన హతమారుసానతమని బెదిరిస్తున్నారని, కేసును వెనక్కితీసుకోవాలని లేకుంటే చంపేస్తామని వేధి స్తున్నారంటూ మృతుడు అమర్నాథ్ తల్లి ఉప్పాల మాధవి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. అమర్నాథ్‌ను హతమార్చిన నిందితులనుంచి తమకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. కాగా, సంబంధిత వ్యవహా రంలో వాస్తవాలు తెలుసుకోవ టానికి ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసనశంకరావు ఉప్పాలవారిపలెం బయలుదేరారు. దీంతో ఆయన్ని బాపట్ల, గుంటూరుజిల్లాల పోలీ సులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హౌస్ అరెస్టుచేశారు.

శ్రీ వీరభద్రస్వామి దేవాలయము
బొంతవారిపల్లి, H/o రచ్చబిడివారి పల్లె(గ్రా) నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
e-Procurement Tender
NIT No. P1/COE/247/2023-18, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: ధర్మకర్త

శ్రీ నేల మల్లేశ్వరస్వామి దేవాలయము
తవలం(గ్రా), నిమ్మనపల్లె(మం), అన్నమయ్య జిల్లా
e-Procurement Tender
NIT No. P1/COE/247/2023-19, Dt.03.06-2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. ఇట్లు: కార్యనిర్వహణాధికారి

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5122544, 5237647, 5245796. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5169010, 5181704, 5219196, 5227429, 5232018, 5242727, 5308623. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5178661, 5286141, 5284589, 5307988. అనంత్‌పూర్; P567GOL5169770, 5236394, 5284519, 5298068. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5159621, 5242559, 5255728. చీరాల సంత బజార్ I; P6R9GOL5158784, 5182698. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5160818, 5189156, 5308006. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5129165, 5150843, 5203303, 5210899, 5211018, 5207886, 5243483, 5256451. (14-10-23) గుడివాడ; P563GOL5133049, 5144905, 5143985, 5193502, 5232288, 5232176, 5305807, 5305650. గూడూర్; P5N7GOL5289238, 5289528. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5203039, 5200328, 5231834, 5295790. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5171578. హిందూపూర్ లక్ష్మీ ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5234546, 5298797. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5121338, 5121400, 5121708, 5120355, 5168659, 5208794, 5256767, 5274530, 5288592, 5304620. (16-10-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL5135371, 5135195, 5134656, 5158728. కంచర పాలెం జీఎల్; PI54GOL5213202. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5172369, 5202990, 5284395, 5294838. కొత్తపేట గుంటూర్; P73FGOL5143025, 5189672, 5200862, 5243872. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5136775, 5143286, 5143360, 5158822, 5162600, 5158296, 5158335, 5158618, 5203931, 5202936, 5208023, 5235335, 5244356, 5256795, 5287799, 5308233. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5158246, 5179917. మదనపల్లె; P6Q8GOL5146282, 5203425. మధురవాడ జీఎల్; PI93GOL5122753, 5191851, 5219044, 5274613. (17-10-23): వహార్కాపూర్; PW03GOL5161898. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5125286, 5125372, 5170027, 5180757, 5192298, 5286182. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5179444. నెల్లూర్; P468GOL5174438, 5189278, 5189248, 5265025, 5273436, 5288557, 5298985, 5304781. నెల్లూరు జిఐ; P19IGOL5142893, 5145717, 5190790, 5232195, 5231871. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5120528, 5129490, 5129247, 5129347, 5129579, 5124886, 5124955, 5161846, 5162026, 5263483, 5271889. పాత గాజువాక జీఎల్; PB47GOL5126292, 5168248, 5192120, 5192148, 5201838, 5232849, 5244897, 5245331, 5245502, 5253960, 5262573, 5264291, 5263219, 5271598, 5285798, 5306309. (18-10-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5183484, 5272776, 5275538, 5275869. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5141407, 5141517, 5144293, 5144583, 5173500, 5221112, 5243074, 5270878. పెందుర్తి జీఎల్; PI92GOL5121437, 5126515, 5136168, 5162422, 5183008, 5183102, 5188856, 5191324, 5203181, 5218886, 5217463, 5220389, 5236653, 5235735, 5234334, 5234717, 5247805, 5246838, 5244704, 5244387, 5257591, 5266168, 5271348, 5284742, 5284341, 5286155, 5308991. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5179145, 5288960. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5173379, 5169213, 5189076, 5263050, 5271209, 5295331, 5296698. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5151643, 5204115, 5232574, 5308212, 5308356. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5132134, 5152746, 5168645. (19-10-23): శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5146207. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5182432, 5284798. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5141634, 5254215, 5305477. తణుకు; P6I4GOL5182215, 5212725, 5226049, 5226013, 5243703, 5265906, 5273241, 5273323. తెనాలి; P5L0GOL5255837, 5297778, 5306757. తిరుపతి; P442GOL5150024, 5284912. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5137916, 5162865, 5201433, 5201387, 5252897, 5252743, 5252590, 5254308, 5254392, 5298708, 5298468, 5299004, 5298781, 5299463, 5299116. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1GOL5195329, 5195137, 5195705. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL5208565, 5251609. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL5237798, 5242717, 5242820, 5242861, 5255807. విజయవాడ అడిషనల్ గురు నానక్ కాలోనీ జీఎల్; PA76GOL5211593, 5211687, 5211737, 5211835. విజయవాడ అజీత్ సింఘ్ నగర్ జీఎల్; PLB9GOL5149834, 5149886, 5189564, 5271970, 5295844. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1GOL5235358, 5257813, 5266034. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7GOL5267051. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL5233342, 5241810, 5254472, 5284327, 5287829, 5297163. (20-10-23) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; P409GOL5245434, 5245520. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5122194, 5243078, 5294615. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5GOL5308439. వైజాగ్; P408GOL5120870, 5120062, 5135949, 5142953, 5141805, 5146010, 5145883, 5169135, 5170484, 5182439, 5189152, 5190426, 5200588, 5200324, 5212762, 5220786, 5236132, 5237558, 5244339, 5244403, 5242554, 5272723, 5295087, 5295590, 5305054, 5305417, 5305344, 5305242. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5120996, 5128072, 5128010, 5201661, 5201453, 5202912, 5220634, 5217621, 5217570, 5232514, 5231506, 5231547, 5231595, 5231778, 5231710, 5243525, 5252522, 5252580, 5255509, 5262051, 5308158. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5122958, 5122861, 5122934, 5134309, 5136068, 5134258, 5180673, 5201691, 5204382, 5199965, 5252331, 5252483, 5251762, 5274834, 5284707, 5304936.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణసమయంలో నిబంధనలను పాటించలేదని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్ర యించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి గ్రూప్-1పరీక్షను రద్దు చేయాలనితిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్‌జడ్జిఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణ లో కమిషన్‌ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్‌టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్‌షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమా రు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీచేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధన లను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణ లో బయోమెట్రిక్‌ను సేకరించామని, కొన్ని ప్రాంతాల్లో సాంకేతికకారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంతమంది హాజరయ్యారో అంతమందికిమాత్రమే ఓఎంఆర్‌షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీకూడా అదనంగా వచ్చే అవ కాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయ వాదులు కోర్టుకుతెలిపారు. కమిషన్ నోటిఫికే షన్‌ను పేర్కొన్ననిబంధనలను కూడా పాటించ కుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందనికాబట్టి పరీక్షనురద్దుచేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది.

# గ్రూప్-1 అంటేనే భయపడుతున్న నిరుద్యోగులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష అంటేనే నిరుద్యోగులు భయపడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల కోసం ఎదురు చూస్తుండగా.. ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమై పరీక్షను రాయడం.. తరువాత అది రద్దు కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొందరైతే ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని పరీక్షలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఒకసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడంతో.. మరోసారి రాయడానికి ఇబ్బందిపడుతూనే పరీక్షను రాశారు. అది కూడా మళ్లీ రద్దయింది. ఇపుడు రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-1 పరీక్షను రాయాలంటనే భయపడుతున్నారు. తిరిగి ఆ పరీక్ష ఉంటుందా? లేకపోతే తిరిగి రద్దవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. 503 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.30 లక్షల మంది గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 2.86 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం వారి ఫలితాలను సైతం ప్రకటించారు. పరీక్షకు హాజరైన వారిలో గ్రూప్-1 మెయిన్స్‌కు 25,050 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ కేసు నమోదు చేసింది. అనంతరం దీనిపై లోతుగా విచారణ చేపట్టారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ



ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వహణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది.

దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ సమయంలో నిబంధనలను పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని తిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణలో కమిషన్ ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్ టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్ షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమారు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీ చేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని.. కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక కారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంత మంది హాజరయ్యారో అంత మందికి మాత్రమే ఓఎంఆర్ షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీ కూడా అదనంగా వచ్చే అవకాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కమిషన్ నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను కూడా పాటించకుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందని కాబట్టి పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ●

---

తమిళనాడు

# విడి 'ఆకులు'!

**ఎ.వి.వి ప్రసాద్**

కమలదళం నుంచి 'రెండాకులు' ఎందుకు విడిపోయాయి? తమిళనాటనే కాక, జాతీయస్థాయిలో కూడా చాలా ఆసక్తికలిగిస్తున్న ప్రశ్నఇది. రాష్ట్రంలో రెండాకులు (అన్నాడిఎంకె) ఎండిపోతున్నాయనేది వాస్తవం. ఎమ్జిఆర్, జయలలితల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించే సమర్థ నాయకత్వం ఆ పార్టీలో కొరవడిందనడంలో సందేహం లేదు. ఏవిధంగా చూసినా డిఎంకె పార్టీ పరిస్థితి మళ్లీ ఉచ్ఛస్థితికి చేరింది. కరుణానిధి మరణానంతరం ఆ పార్టీ పని కూడా అయిపోతుందని చాలామంది భావించారు కానీ, స్టాలిన్ నాయకత్వంలో మళ్లీ పార్టీ పటిష్టంగా సాగుతూనే ఉంది. డిఎంకెలోనూ అంతఃకలహాలు తారస్థాయిలోనే ఉన్నాయి. కరుణానిధికి స్టాలిన్ ఓ కుమారుడే కాని ఒక్క కుమారుడు కాదు. ఎన్ని కుటుంబ కలహాలున్నా, పార్టీపై వాటి ప్రభావం పడకుండా 'ద్రవిడ కార్డు' బాగా ఉపయోగించుకొంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు స్టాలిన్. కానీ అన్నాడిఎంకెలో పరిస్థితి వేరు. జయలలిత మరణానంతరం గత ఏడేళ్లలో ఆపార్టీ మరింత దిగజారే పరిస్థితి ఏర్పడింది గాని, మెరుగుపడే సూచనలు కనిపించలేదు. ఎన్నో ఒడిదుడుకులకు గురవుతున్న సమయంలో జాతీయ ఫ్రంట్ అయిన ఎన్డీయె నుంచి బయటకు వస్తున్నట్లుగా గత సోమవారం (25 సెప్టెంబర్) అన్నాడిఎంకె ప్రకటించడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆపార్టీలోఇద్దరు ముఖ్య నాయకులైన మాజీ సిఎంలు పళనిసామి, పన్నీర్ సెల్వంల మధ్య సయోధ్య లేనందువల్లే ఈ 'కుదుపు' వచ్చిందని కొందరు భావిస్తుంటే, బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కావాలనే అన్నాడిఎంకెను వదిలించుకొందని మరికొందరు భావిస్తున్నారు. ఆ కారణంగానే బిజెపి తమిళనాడుశాఖ అధ్యక్షుడుగా ఉన్న అణ్ణామలై తరచుగా పళనిసామితో కయ్యానికి కాలు దువ్వుతున్నాడనీ, బిజెపి అధిష్టానమే అతడిచేత ఆ పనిచేయిస్తున్నదనీ భావిస్తున్నారు. అన్నాడిఎంకెతో ఉంటే ఆ పార్టీ తిరోగమనమే తమకూ వర్తిస్తుందని భావించడం వల్లే బిజెపి ఇటువంటి వ్యూహం పన్ని ఉండవచ్చునీ, ఒకబలమైన రాజకీయ శక్తిగా ఎదిగే వ్యూహంలో భాగంగానే బిజెపి ఆపార్టీకి దూరం కావాలనుకున్నదనీ అనుకొంటున్నారు. రెండు నెలలక్రితం జులైలోఎన్డీయే మిత్రపక్షాలతో సమావేశమైనప్పుడు ఆ భేటీలో అన్నాడిఎంకె కూడా పాల్గొనడమేగాక, ప్రధాని మోడీపక్కనే పళనిసామి కూడా కూర్చున్నారు. ఆ దృశ్యం చూసిన వారికి, ఎన్డీయెలో అన్నాడిఎంకెకు ఉన్న ప్రాధాన్యమేమిటో తెలికగానే అర్థమైంది. బిజెపి అధిష్టానం అన్నాడిఎంకె పార్టీకి అగ్ర ప్రాధాన్యమివ్వడం వల్లనే పళనిసామి అలా ప్రధాని పక్కన కూర్చోగలిగారనే మెసేజ్ దానిని బట్టివచ్చింది. కానీ అంతలోనే ఏమయిందో ఏమో! ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లుగా అన్నాడిఎంకె ప్రకటించింది. భావసారూప్య పక్షాలతో తాము కొత్త కూటమిని ఏర్పాటు చేసి లోక్‌సభ ఎన్నికలకు వెళ్తామనీ, ఇక ఎన్డీయెతో తమకు పొత్తులేదనీ అన్నాడిఎంకె జనరల్ సెక్రటరీ కెపి మునుసామి ప్రకటించగానే పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చిసంబరాలు చేసుకొన్నారట. అంటే బిజెపితో అన్నాడిఎంకె సంబంధాలు అంతటి నిష్టస్థాయికి పడిపోయాయని అర్థమవుతుంది. అన్నాడిఎంకెలో శశికళ రగిల్చినచిచ్చు కూడా సామాన్యమైనదికాదు. ఆమెపై వచ్చిన అవినీతిఆరోపణలు, కొంతకాలం జైలుపాలవడం అన్నాడిఎంకెలో చాలా పరిణామాలకు దారితీసింది. తరువాత ఆమె బిజెపికి దగ్గరకావడంతో అప్పట్లోనే చాలామంది అనుమానించారు. ఏదో జర గబోతోందని, అప్పటినుంచే అంటే తొమ్మిది, పదినెలలుగాబిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణామలై ద్రవిడోద్యమ పితామహుడు అణ్ణాదురై, జయలలితను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టాడనీ, అప్పటి నుంచి అణ్ణామలై, పళనిసామి మధ్యదూరం మొదలైందనీ, చివరికి అదే అన్నాడిఎంకె-ఎన్డీయే మధ్య విడాకులకు దారితీసిందనీ చెప్పవచ్చు. అన్నామలైని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి మరొకరిని నియమించాలని పళనిసామి బాహాటంగానే డిమాండ్ చేశారు. దానిని బిజెపి నేతలువెంటనే తిరస్కరించారు. దానివల్ల కూడా విభేదాలు ముదిరాయి. బిజెపి-అన్నాడిఎంకె కటీఫ్ వల్ల ఉభయపార్టీల నేతలుకూడా సంతోషంగానే ఉన్నట్లు చెబుతున్నారు. నాలుగేళ్లుగా ఎన్డీయె కూటమిలో ఉన్నప్పటికీ, ఎన్నికల్లో అన్నాడిఎంకెకు ఎప్పుడూప్రయోజనం చేకూరలేదనీ, ఆ పొత్తు వల్ల బిజెపికి కూడా ఎలాంటి లాభం చేకూరలేదనీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుంది. జయలలిత కాలంలో 45శాతం ఉన్న ఓటువాటా తర్వాత గణనీయంగా పడిపోయింది. 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి-అన్నాడిఎంకె కూటమి డిఎంకె చేతిలో చిత్తుగా ఓడిపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడిఎంకె 37 సీట్లనుంచి ఒకస్థానానికి, అసెంబ్లీ ఎన్నికల్లో 136నుంచి 75 సీట్లకు దిగజారింది. బిజెపి కనీసం ఉనికినికూడా చాటుకోలేకపోయింది. ఇటువంటి ఎన్నికల రికార్డు ఉన్నప్పటికి, ఇటీవల అమిత్‌షా పళనిసామిని ఢిల్లీ పిలిపించుకొని తమకు కనీసం 50శాతం సీట్లు కావాలని అడిగారనీ, దానికి పళనిసామి అంగీకరించకపోవడం వల్లనే రెండు పార్టీలమధ్య పొత్తుకు విఘాతం కలిగిందని కూడా తెలుస్తోంది. ఎన్డీయె నుంచి అన్నాడిఎంకె బయటకు రావడంతో దక్షిణాది ఐదు రాష్ట్రాలలో బిజెపికి ఒక్క మిత్రపక్షం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటకకు చెందిన జెడిఎస్ ఎన్డీయె కూటమిలోకి వెళ్తున్నట్లు ప్రకటించింది కానీ, ఆ విషయంలో కూడా విభిన్నమైన ప్రకటనలు వినబడుతున్నాయి. ఎన్నికలు వచ్చేలోగా ఎవరు ఎటు మొగ్గినా, బిజెపికి మాత్రం ఆశాజనకమైన పరిస్థితులు లేవనే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్ణాటకలో అధికారం కోల్పోయిన తర్వాత బిజెపి పరిస్థితి దక్షిణాదిలో అగమ్యగోచరంగానే మారింది. పూనర్వైభవానికి ఆ పార్టీ ఎలాంటి వ్యూహారచిస్తుందో చూడాలి. ●



రెండాకులు

---

పాకిస్థాన్

# ఇమ్రాన్‌ను వెంటాడుతున్న 'ఉగ్ర'కేసుల చిట్టా!

**గన్ని మోహన్**

దాయాది దేశంలో ప్రతీకార రాజకీయ కుట్రలు పెరుగుతున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై జీవితకాలం వేటువేసేందుకు సంకీర్ణ కూటమి రాజకీయాలు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వహోదాలో వచ్చిన బహుమతుల కేసు ఆయన్ను వెంటాడుతోంది. అదేవిధంగా గత మేనెల 9వ తేదీ జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసు ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చింది. సుమారుగా దేశద్రోహం, ప్రభుత్వ రహస్యాలు లీక్‌చేయడం వంటి తీవ్రస్థాయి ఆరోపణలున్న కేసులతోసహా మొత్తం 180కిపైగా కేసులు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఆయన పార్టీ పిటిఐకి చెందిన పలువురు నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఒక కేసు ఇపుడు తెరపైకి తెచ్చారు. అవినీతికి కేసులో ఇప్పటికే ఖాన్ అరెస్టు అయిన తర్వాత పంజాబ్‌ప్రాదేశికంలో జరిగిన హింసాకాండపై దర్యాప్తుచేసేందుకు సంయుక్త విచారణ టీమ్ ఏర్పాటుచేసారు. ఆపరేషన్స్ డిఐజి ఇమ్రాన్ కిశ్వర్ ఆధ్వర్యంలో ఈ విచారణలో వందలాదిమంది కార్మికులపై ఛార్జిషీట్లు కూడా దాఖలుపరిచారు. ఉగ్రవాదనిరోధక చట్టంపరిధిలో వీరందరిపైనా కేసులు నమోదుచేయడంతో ఇపుడు ఒక కేసునుంచి బయటకు వస్తే మరో కేసు ఇమ్రాన్‌ను వెంటాడుతోందని స్పష్టం అవుతోంది. ఇమ్రాన్‌తోపాటు 900 మందికిపైగా ఆయన పిటిఐ పార్టీ నాయకులు ఈ నిరసనర్యాలీలో హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. 400కిపైగా విడియోలును సాక్ష్యంగా చూపిస్తున్నారు. అలాగే ఉద్రేకపూరితంగా పిటిఐ ఛైర్మన్ చేసిన ప్రసంగాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. పార్టీ కార్యకర్తలు మిలిటరీ స్థావరాలు, కంటోన్మెంట్ ప్రాంతంలోని రక్షణరంగ స్థావరాలపైనా దాడులకు దిగడం వెనుక వ్యూహాత్మక కుట్ర ఉందని, అందుకు పార్టీ అధినేత ఇమ్రాన్ ప్రధాన సూత్రధారి అని తేల్చారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ నివాసం జిన్నాహౌస్, అస్కరీ టవర్, షాద్‌మాన్ పోలీస్‌స్టేషన్ మరికొన్ని మిలిటరీ స్థావరాలపై దాడులుచేసారు. ఉగ్రవాద నిరోధక చట్టంపరిధిలో మొత్తం 14 కేసులునమోదయ్యాయి. వాటిలో 12 కేసుల్లోనే ఇమ్రాన్ ఆయన పార్టీకీలక నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని తేలింది. ఇమ్రాన్ సన్నిహితులపైనే ఎక్కువ కేసులున్నాయి. వీటన్నింటినీ పరిశీలిస్తే రాజకీయంగా ఇక ఇమ్రాన్ భవిష్యత్తు పూర్తి అంధకారంలోని నెట్టివేయబడుతోందని తెలుస్తోంది. డిజిటల్ సాక్ష్యాలతోపాటు మౌఖిక సందేశాలున్న రికార్డులను ఈ సిట్‌బృందం ఉగ్రవాద కేసుల విచారణ కోర్టుకుఅందచేసింది. కేంద్ర, ప్రాదేశిక, స్థానికనాయకత్వాల అండతో ఇమ్రాన్‌ఖాన్ ఈ హింసనుప్రేరేపించారని, పౌరయుద్ధంవైపు పాకిస్థాన్‌ను తీసుకువెళ్లేవిధంగా ఇమ్రాన్ కుట్రలుచేసారని జెఐటి(జిట్) నివేదికలో వివరించింది. బోగస్, స్వీయసృష్టి చేసిన కథనాలను విస్తృత వ్యాప్తిచేయడంద్వారా ప్రజలను రెచ్చగొట్టిమిలిటరీ స్థావరాలపైదాడులు చేయించారని ఆరోపించారు. పారామిలిటరీ రేంజర్స్ గత మేనెల 9వతేదీ ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంతోనే ఈ భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. డజన్లకొద్దీ మిలిటరీ భవనాలు, ప్రభుత్వ భవనాలు విధ్వంసానికి గురయ్యాయి. రావల్పిండిలోని ఆర్మీకేంద్ర కార్యాలయం కూడా ఈదాడులకు గురైంది. ఫైసలాబాద్‌లోని నిఘా విభాగం కేంద్రక ఆర్యాలయం ఐఎస్ఐభవన్‌కూడా ఉంది. ఈదాడులు, నిరసనలకు సంబంధించి పోలీసులు పదివేలమందికిపైగా కార్యకర్తలను అరెస్టులు చేసారు. వీరిలో వందమందిపై ఆర్మీచట్టంప్రయోగించారు. దాడులకు సూత్రధారి తానే అని జిట్‌అభియోగాలు నమోదుచేయడంపై ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. గతఏడాది ఏప్రిల్‌వరకూ ప్రధాన మంత్రిగా కొనసాగిన ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుత సంకీర్ణప్రభుత్వం 180కేసుల వరకూ నమోదుచేసింది. వాటిలో ఎక్కువభాగం మే 9వ తేదీ సంఘటనలకు సంబంధించినవే ఉన్నాయి. తోషాఖానా కేసులో ఇస్లా మాబాద్ హైకోర్టు దోషిగా తేలినతర్వాత ఆగస్టునుంచి నిర్బంధంలో ఉన్న ఇమ్రాన్‌ఖాన్‌కు విధించిన జైలుశిక్షను తాత్కాలికంగా నిలిపివేసింది. దీనితో ఆయనకు ఉపశమనం లభించినా సైఫర్‌కేసుకు సంబంధించి ఖాన్ ప్రస్తుతం ఆదియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మొత్తంకేసులన్నీ విచారణకువస్తే ఇమ్రాన్ జీవితకాలంమొత్తం కోర్టుకేసులతోనే నడిచిపోతుంది. పైగా ఎక్కువశాతం అవినీతికి సంబంధించిన కేసులే ఉన్నాయి. దీనితో ఇమ్రాన్‌రాజకీయ భవిష్యత్తు మొత్తం పూర్తిగా విఛ్ఛిన్నంచేసినట్లవుతుంది. ప్రస్తుత సంకీర్ణంలోని ప్రధాన పార్టీలు ఇమ్రాన్ రాజకీయ ప్రతిబంధకాలుగా ఉన్నవికూడా రెండేరెండు అని చెప్పాలి. ఒక మాజీప్రధాని నవాజ్‌షరీఫ్ పార్టీ అయితే మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో స్థాపించిన పీపుల్స్ పార్టీ కూడా మరోటి. ఈ రెండింటినుంచే ఎప్పుడూ ఇమ్రాన్ రాజకీయప్రతికూలతలు, సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎందుకంటే ఆరెండు పార్టీలనేతలను కూడా ప్రస్తుతం ఇమ్రాన్‌పై నమోదుచేసిన తరహాలోనే కేసులు నమోదై ఎన్నికల్లో పోటీకిఅనర్హత వేటుతోపాటు జీవితకాల శిక్షలు వంటివి వేసేంతవరకూ రాజకీయవ్యూహాలునడిపించారన్నది నిర్వివాదాంశం. గతప్రభుత్వాధినేతలపై మిలిటరీ వత్తాసుతో నడిపించిన వేధింపులే ఇపుడు ఇమ్రాన్‌కు ప్రతిబంధకంగా మారాయి. నవాజ్‌షరీఫ్ సోదరుడు ప్రస్తుతప్రధాని షెహబాజ్‌షరీఫ్ తన సోదరుడినిఇప్పటికే లండన్‌నుంచి పాక్‌కురప్పించేవ్యూహాలు అమలుచేస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా రాజకీయంగా తనకు ఎదురేలేదని నిరూపించుకునేదిశగా ఈరెండు పార్టీలుఉమ్మడి కార్యాచరణను అమలుచేస్తున్నాయనడానికి ప్రస్తుతం ఇమ్రాన్‌ను వెంటాడుతున్న కేసులే నిదర్శనం అనిచెప్పాల్సిందే. ఈ కేసులవిచారణ పూర్తయితేనేకానీ ఇమ్రాన్ భవిష్యత్తుపై కమ్ముకున్న నీలినీడలు తొలగిపోవన్నది జగమెరిగిన సత్యం. ●



ఇమ్రాన్‌ఖాన్

---

# జీవితానుభవాలసారం వృద్ధతరం



**సుంకవల్లి సత్తిరాజు**

నడుస్తున్న చరిత్రలో వృద్ధాప్యానిది ఒక విషాద గేయం. ఒకప్పుడు వృద్ధాప్యానికి ఒక గౌరవం ఉండేది. ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. వృద్ధాప్యం అంటే నెరసిన జుట్టు, ముడతలుపడిన శరీరంకాదు. వృద్ధాప్యమంటే ఒక సుదీర్ఘ అనుభవాల సౌధం. అలాంటి అనుభవాల సౌధాన్ని కడదాకా పదిలంగా కాపాడుకోవడం కనీస మానవత్వం. ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో కనిపెంచి, పెద్ద చేసిన పెద్దరికం నేటి ఆధునికంలో అగచాట్లు పడుతున్నది. నడక నేర్పిన నాటితరం నడత చెడిన నేటితరం చేతిలో వంచనకు గురై అలమటిస్తున్నది. తపించిన మనసు, శ్రమించిన కాయం కొరగానిదై కాలగర్భంలో కలిసే జీవన సంధ్యా సమయంలో ప్రశాంతతకు నోచుకోక, మనశ్శాంతికరవై ఆవేదనతో కృంగి, అరణ్యరోదనతో అస్తమించడం అత్యంత ఘోరం. బాధల బరువులను మోసి, కష్టాల సంద్రాన్ని కన్నీళ్లతో ఎదురీది, బాధ్యతలతో నిండిన జీవన వేదంలో తుది దశ దుర్భరంగా సాగడం, నిరాశా నిస్పృహలతో అంతిమశ్వాస వదిలే ఆఖరి ఘడియల్లో సైతం అక్కరకు రాని వారికోసం ఎదురు చూపులు చూసి, హృదయం చెమర్చి, అనాథల్లా అస్తమించడం నేటి మన సమాజంలో చోటు చేసుకుంటున్న వికృత పరిణామాలకు అద్దంపడుతున్నది. స్వేదంతో తనువంతా తడిసి, రక్తమాంసాలనే మూలధనంగా వెచ్చించి, ఎముకల గూడైనా చలించక తపించి, కూటికోసం, గూటి కోసం, బిడ్డల అవసరాల కోసం అహరహం శ్రమించిన త్యాగమూర్తులను ఆదుకునే దిక్కులేక వృద్ధాప్యంలో అస్థిపంజరాల్లా, జీవచ్ఛవల్లా కొట్టుమిట్టాడుతున్నారు. గుక్కెడు గంజికోసం పోరాడుతున్నారు. కొంత మంది గత్యంతరం లేని పరిస్థితుల్లో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. పిడికిలంత గుండెకు చిటికెడంత ఆత్మీయస్పర్శ కోసం అలమటిస్తున్నారు. అయినా అది నిరాశగానే మిగిలిపోతున్నది. కలలో సైతం దొరకని అప్యాయత కోసం ఇలలోపడే తాపత్రయం వర్ణనాతీతంగా ఉంటున్నది. బతుకుబండిని లాగి, అలసిసొలసి తనకంటూ ఏమీ మిగుల్చుకోక, ఉన్నదంతా ఊడ్చిపెట్టి, అయోమయంగా దిక్కులు చూస్తే జాలిపడే వారెవ్వరు? ఆదుకునే వారెవ్వరు? నిరాదరణతో పగిలిన అద్దం లాంటి హృదయంలో గతకాలపు జ్ఞాపకాల ప్రతిబింబాలు గుండెను పిండేస్తుంటే ఇది మానవత్వానికే మాయనిమచ్చ. దయాదాక్షిణ్యాలు కరవైన వర్త మానంలో వృద్ధుల కన్నీటి గాథలు చరిత్రకు బరువైన అధ్యాయాలుగా మిగిలిపోతున్నాయి. శిథిలమైన శరీరంతో జవసత్వాలుడిగి, కర్రబోటుతో వృద్ధాప్యపు బోటు నీడ్చే జన్మప్రదాతలకు జానెడు నెలవే కరవైపోతున్నది. వృద్ధాప్యమే బరువైపోతున్నది. తుదిదశ లో గుండె నిబ్బరమే కోల్పోయి. గుండె ఆగిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. గుండెల్లో పెట్టుకుని పెంచిన బిడ్డలు పెరిగి పెద్దవారై, గుండెలపై తన్నుతుంటే వృద్ధాప్యం ఈసురోమని ఏడుస్తున్న నేపథ్యంలో మనసులేని మనుషులలోకం మారాలని ఆశించడం కూడా అత్యాశే కాగలదు. మారుతున్న కాలంలో కరుణ కరవై, కష్టాలే శరణ్యమని శాసిస్తే ఆ శాసనమే వృద్ధులపాలిట శిలాశాసనంలా మారింది. కలలన్నీ కన్నీరై, కనుల వెంట ధారలా ప్రవహిస్తుంటే కనికరం లేని వర్తమానం కళ్లప్పగించి చూస్తుంటే, వయోభారం వెంటాడి, వేధిస్తే గతకాలపు కష్టమంతా గతించిన చరిత్రలా పునరావలోకానికి కాని పట్టెడు మెతుకులకు కొరగాకుండాపోతున్నది. ప్రత్యక్ష నరకంచూపిస్తున్న ఆధునిక నాగరికత్వంలో వృద్ధుల ఆవేదనలు అరణ్యరోదనలా మారుతున్నాయి. జీవితపు చివరి మజిలీ వృద్ధాప్యం. ఎన్నో కష్టాల కడగండ్లను అధిగమించి ఎన్నో బాధ్యతలు నెరవేర్చి, తమ సంతానాన్ని ఉన్నత స్థితికి తెచ్చి, అలసిసొలసి ఆఖరి మజిలీ చేరుకున్న తరుణంలో తమ సంతానానికి బరువై ఆలనా, పాలనా కరవై ఆదరణ పూజ్యమై జీవశ్చవల్లా అంతిమశ్వాస కోసంఎదురుచూస్తున్న వృద్ధతరం అంతులేని వెతలు చెప్పనలవి కాదు. ఇది పూర్వజన్మ ఫలమో, ఈ జన్మ కర్మమో అనుకోవడం పొరపాటు. కరెన్సీకట్టలకు దాసోహమై, నైతిక విలువలు విసర్జించి నయవంచన చేసి, వృద్ధులను, అనాథలుగా వదిలేస్తున్న నేటి సమాజంలోని ఘోరకృత్యాలకు మరో కోణం వంచింపబడుతున్న వృద్ధాప్యం. అకారణ మృత్యువు దాపురించి, అర్థాంతరంగా తనువు చాలించకపోతే తప్ప జన్మించిన ప్రతి ఒక్కరూ వృద్ధాప్యమనే జీవిత చివరి దశను స్పృశించక తప్పదు. ఉడుకు రక్తంతో మిడిసిపడుతూ, యవ్వనంలో గర్వంతో ఎగసిపడే వారంతా ఏదో ఒకనాటికి వృద్ధాప్యపు అంచుకు చేరక తప్పదు. గర్వభంగం పొందక తప్పదు. అయితే భావిగతులను ఊహించక ఇదే శాశ్వతమని భ్రమించి, కనిపెంచిన తల్లిదండ్రులను ఈసడించుకుని, వృద్ధాప్యంలో వారిని నడిరోడ్లపై గెంటడం, వృద్ధాశ్రమాలకు అంకితమవ్వడం నడుస్తున్న చరిత్రలోమరో అమానవీయ అధ్యాయానికి శ్రీకారం పలకడమే కాగలదు. పెంపుడు కుక్కలకిచ్చే ప్రాధాన్యత కని పెంచిన తల్లిదండ్రులకు లేకపోవడం అత్యంత దారుణమైన మానసిక దారిద్ర్యం నుంచి పుట్టిన రుగ్మతగా భావించకతప్పదు. ఆకలితో అలమటిస్తున్న వృద్ధులకు ఈసడింపులతో ఎంగిలి మెతుకులు వేస్తూ తిట్ల దండకంతో నిత్య నరకాన్ని చవిచూపిస్తున్న నేటితరం ధోరణి అత్యంత జుగుప్సాకరం. అయితే ఈ విశ్లేషణ కేవలం తల్లిదండ్రులను పట్టించుకోని వారికి మాత్రమే వర్తిస్తుంది. వృద్ధతరాన్ని నిర్లక్ష్యంచేస్తూ, మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తున్న అమానుషత్వం పోవాలి. మానవత్వం వెల్లివిరియాలి. వృద్ధులను గౌరవభావంతో చూడాలి. వృద్ధ అనుభవ సారాంశాన్ని అనుభవ రాహిత్యంతో తృణీకరిస్తున్న వర్తమాన అనాగరిక, అనైతిక పోకడలను అరికట్టాలి. వృద్ధుల సంక్షేమంకోసం వారుపడుతున్న బాధలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి వృద్ధులను గౌరవించే లక్ష్యంతో ప్రతియేటా అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా పాటిస్తున్నది. సంవత్సరంలో ఒక రోజు లాంఛనంగా వృద్ధులను కృత్రిమంగా గౌరవించే సంస్కృతి మారాలి. వృద్ధులను గౌరవించాలనే నిజమైన ఆలోచన హృదయం నుండి పెల్లుబికాలి. వృద్ధులు అనుభవాలకు గుర్తులు. వృద్ధులు రేపటి చరిత్రకు నేటి సజీవ సాక్ష్యాలు. జీవిత సారాంశాన్ని ఒడిసి పట్టుకుని, భావి తరాలకు వారసత్వ సంపదగా మిగిలే వృద్ధుల సుదీర్ఘ జీవిత అనుభవ సారాంశం వెలకట్టలేనిది. ఎలా జీవించాలో, ఎలా జీవిస్తే ఈ సమాజం హర్షిస్తుందో తెలియచెప్పే వృద్ధతరం పెద్దరికానికి ప్రతిరూపం. అలాంటి పెద్దలను అవసాన దశలో వదిలించుకోవడానికి ప్రయత్నించడం అత్యంత అమానుషం. భారతదేశంలో 2021లో జరగవలసిన జనగణన జరగలేదు. కాబట్టి వృద్ధుల గురించిన గణాంకాల్లో స్పష్టత లేదు. అయితే యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ నివేదిక ప్రకారం భారతదేశంలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల సంఖ్య సుమారు 14కోట్లు. వృద్ధులసంఖ్యమొత్తం జనాభాలో 10.5 శాతం. 2050 నాటికి వృద్ధుల జనాభా 34 కోట్లకు చేరుతుందని అంచనా. వృద్ధులనుభారంగా భావించి వదిలేస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో ఇంతమంది వృద్ధుల అవసరాలను వృద్ధాశ్రమాలు ఎలాతీర్చగలవు. ప్రస్తుతం భారతదేశంలో ఆరువేలకుపైగా వృద్ధాశ్రమాలున్నాయి. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వృద్ధులు పడుతున్న కష్టాలు బాధాకరంగా ఉంటున్నాయి. మనదేశంలో గతంలో పెద్దలను గౌరవించి, అవసానదశలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే సంస్కృతి ఉండేది. అయితే ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భారతదేశాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ పిల్లలను ఇంటి వాతావరణానికి దూరంగా పెంచుతున్నారు. అప్యాయతలకు దూరంగా పెరిగిన పిల్లలకు తల్లిదండ్రులు పరాయివారుగా అగుపిస్తున్నారు. చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలపేరుతో ఎక్కడో స్థిరపడిపోయి, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదు. పెళ్లిళ్లయ్యాక ప్రైవసీ పేరుతో వేరుకాపురాలు పెట్టి, అవసాన దశలో అగచాట్లుపడుతున్న పెద్దల ఆలనాపాలనా గాలికి వదిలేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? తప్పెవరిది? శిక్ష ఎవరికి? దీనిపై క్లుప్తమైన విశ్లేషణ జరగాలి. గతంలో భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మనుగడలో ఉండేది. కుటుంబంలో ఎలాంటి సమస్యఎదురైనా ఆ కుటుంబంలోని పెద్దలు ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించేవారు. నాటి పెద్దలమాటనుగౌరవించడంవలన ఎలాంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణం నెలకొని ఉండేది. రానురాను నేటిసమాజంలో వేగవంతమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. వృద్ధులను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలి. కనిపెంచిన వారిని కడదశలో కష్టాలపాలు చేసే కఠినత్వం విడనాడాలి. చదువులు సంస్కారాన్నినేర్పాలి. వృద్ధాప్యంలో వదిలేసే విలువలు లేని వ్యక్తులను సంస్కరించాలి. ●



# న్యూయార్క్ నగరాన్ని ముంచెత్తిన వరదలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ అతలాకుతలమైంది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలతో పాటు వీధులన్నీ నీటమునిగాయి. అక్కడి డ్రైనేజ్ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో నీరు మొత్తం రోడ్లపైకి చేరడంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాల్లో ఒకటిగానే కాకుండా ఆర్థిక రాజధాని కానీ అక్కడ ఓ మోస్తరు వర్షం కురిసినా మహానగరం కాస్త మునిగిపోవడం తలపిస్తుంది. నిన్నరాత్రి కురిసిన వానకు న్యూయార్క్ పరిస్థితి దాదాపుగా ఇలాగే మారింది.



ఒకపక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు మరోపక్క ముంచుకొస్తున్న వరదలు అక్కడి ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఇక అక్కడి రహదారుల్లో దృశ్యాలను చూస్తే ఇది న్యూయార్క్ నగరమేనా అనిపించక మానదు. వరదనీటి మధ్యలో నిలిచిపోయిన కారు నుంచి ప్రయాణికుడిని భుజాన మోసుకుంటూ బయటకు తీసుకొచ్చారు. వరద ప్రభావానికి నగర వీధులు కొలనులు తలపిస్తున్నాయి. వరదనీటిలో ముందుకెళుతున్న బస్సులోకి నీళ్లు ప్రవాహంలా వస్తున్నాయి. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరవాసులంతా ఇంటికే పరిమితమయ్యారు. ఎవరైనా బయటకు వెళ్లాలంటే నడుము లోతు వరకు చేరిన నీటిలో ఎదురీదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైన వాన, కింద వరద, మధ్యలో న్యూయార్క్ నగర పరిస్థితి అద్దం పడుతూ సోషల్ మీడియాలో వీడియోలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. స్థానిక వాతావరణ శాఖ కూడా అత్యవసరమైతే తప్ప ఎవరినీ బయటకు రావద్దని హెచ్చరించింది. ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలు, రైల్వేస్టేషన్ల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. అడుగువేయడానికి కూడా లేకుండా ఎక్కడికక్కడ నీరు చేరింది. అక్కడి మెట్లపై నీరు ప్రవాహం చూస్తే అవేవో జలపాతాలను చూసిన భావన కలుగుతోందని ఇంతగా అభివృద్ధి చెందిన దేశంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ఈ వీడియోలను చూసిన నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



# రెండువేల కరెన్సీనోట్ల మార్పిడి గడువు పెంపు

## ఆర్బీఐ ప్రాంతీయకార్యాలయాల్లోను అనుమతి
## ఏడవ తేదీ వరకూ మాత్రమే మార్పిడికి వెసులుబాటు

**ముంబయి, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లు మార్పిడి గడువును రిజర్వుబ్యాంకు పొడిగించింది. అక్టోబరు ఏడవ తేదీవరకు ఈనోట్లను మార్పిడిచేసుకోవడం, లేదా బ్యాంకుఖాతాల్లో డిపాజిట్‌చేసుకోవచ్చని వెల్లడించింది. ఈమేరకు శనివారం మార్గదర్శకాలు జారీచేసింది. ఎక్కువ డినామినేషన్ ఉన్న ఈనోట్లను ఆర్‌బిఐకి చెందిన 19 శాఖల్లోను మార్పిడిచేసుకోవచ్చని, అయితే నిమిషంలోని వాణిజ్యబ్యాంకుల్లో మాత్రం నోట్లమార్పిడిని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. నిర్దిష్టమైన గడువు తేదీ ముగుస్తున్నందున మరింతగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. ఈనెల ఏడవ తేదీవరకూ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనే మార్పిడి ఉంటుందని సూచించింది. ఇకపై 2వేల నోట్లు రద్దవుతాయని కూడా స్పష్టంచేసింది. గరిష్టంగా 20వేల రూపాయలవరకూమాత్రమే బ్యాంకుల్లో మార్పిడిచేసుకోవచ్చని తెలిపింది. అయితే డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితులు లేవని, ఎన్ని నోట్లతో అయినా డిపాజిట్‌చేసుకోవచ్చని వివరించింది. వ్యక్తులు, సంస్థలు, కార్యాలయాలు వంటివికూడా రెండువేల రూపాయల నోట్లను ఇండియా పోస్ట్‌ద్వారా కూడా పంపించుకోవచ్చు. వీటిని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో ఎక్కడయినా మార్చుకోవచ్చు లేదా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలనుంచి జమ అవుతాయన్నారు. ఇప్పటివరకూ 96శాతం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు జమ అయ్యాయని ఆర్బీఐ తెలిపింది. కోర్టులు, దర్యాప్తు ఏజెన్సీలు, ప్రభుత్వశాఖలు లేదా ఇతర ప్రభుత్వ అథారిటీ, దర్యాప్తు చేస్తున్న విభాగాలు కూడా ఈ మొత్తాలను 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో జమచేయాలని ఎలాంటి పరిమితులు, ఆంక్షలు లేవని వివరించింది. ఇప్పటివరకూ ఆర్బీఐకి 3.56 లక్షలకోట్ల రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు చెలామణిలో ఉంటే ఇప్పటివరకూ 3.42 లక్షలకోట్లు జమ అయ్యాయని, కేవలం 0.14 లక్షలకోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నట్లు తెలిపింది. దీన్నిబట్టిచూస్తే 96శాతం 2వేల రూపాయలనోట్లు తిరిగి బ్యాంకు శాఖల్లో జమ అయినట్లు ఆర్బీఐ వివరించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రం తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ బ్యాంకునోట్ల మార్పిడి ఉంటుందని ఈ సౌకర్యం అమలులో ఉంటుందని వివరించింది. నోట్ల ప్రకటనలో భాగంగా ఆర్బీఐ రెండువేల రూపాయలను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మేనెల 19వ తేదీ ప్రకటించింది. సెప్టెంబరు 30వరకూ గడువునుప్రకటించిన తర్వాత అందుతున్న విజ్ఞప్తులమేరకు ఏడవ తేదీవరకూ పాక్షికంగా పొడిగించింది. ఈ ఎక్కువ డినామినేషన్ కలిగిన నోట్లు లావాదేవీల్లో ఉపయోగించడంలేదని, అందువల్ల వీటి ఉత్పత్తి వ్యయంకంటే చెలామణి తక్కువ ఉన్నందున వాటిని రద్దుచేసేందుకు నిర్ణయించింది. ఇతర డినామినేషన్ల నోట్లు అన్నీ చెలామణిలోనే ఉంటాయని తెలిపింది. 2016 నోట్ల రద్దు తర్వాత కరెన్సీ కొరతను అధిగమించేందుకుగాను రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణిలోకి తెచ్చిందని ఆనాడు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. కరెన్సీ పర్యవేక్షణ చర్యల్లో భాగంగా వీటిని అమలుచేస్తున్నట్లు తెలిపారు.



# ముగిసిన పంజాబ్ రైతుల మూడు రోజుల రైల్‌రోకో ఆందోళన

**ఛండీఘర్, సెప్టెంబరు 30:** పంజాబ్ రైతులు మూడురోజులపాటు నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రైల్‌రోకో ఆందోళనను శనివారం ముగించారు. ఈ మూడురోజుల ఆందోళన కారణంగా పంజాబ్, హర్యానాల్లో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. తద్వారా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కేంద్రానికి వ్యతిరేకంగా రైతు సంఘాలు నాయకులు తమ డిమాండ్లు పరిష్కరించాలని పట్టుబడుతూ ఆందోళనకు దిగారు. వీటిలో గిట్టుబాటుధరకు చట్టబద్దత కల్పించాలని, అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత హామీని అమలుచేయాలని, వరదలకు నష్టపోయిన రైతులకు రుణాలు మాఫీచేయాలని కోరారు. గురువారంప్రారంభం అయిన ఈ ఆందోళన రైల్రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. కొన్ని రైళ్లను రద్దుచేస్తే, మరికొన్నింటిని రూటు మార్చారు. మరికొన్నింటిని పాక్షికంగా మాత్రమే నడిపారు. మొత్తం 581 ప్యాసింజర్‌రైళ్లు, 17 గూడ్స్‌రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మొత్తం 376 రైళ్లు రద్దయ్యాయి. 89 రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి. 46 రైళ్లు కొద్దిదూరం మాత్రమే నడిచాయి. 70 రైళ్లను పాక్షికంగా రూట్లు మార్చేసారు. ఫరీద్‌కోట్, సామ్రాలా,మోగా, హోషియార్‌పూర, గురుదాస్‌పూర్, జలంధర్, తరన్‌తరన్, సంగ్రూర్, పాటియాలా, ఫిరోజ్‌పూర్, భటిండా, అమృత్‌సర్ ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లలో ఈ ఆందోళనలు జరిగాయి. అంబాలా, ఫిరోజ్‌పూర్ రైల్వే డివిజన్లలో ఈ రైళ్ల రద్దు ఆందోళన తీవ్ర ఆటంకాలు, నష్టాలను కలిగించింది.

# 3 నెలల్లో 4 విజయాలు మోడీ భాయ్‌తోనే సాధ్యం

## ప్రధానిపై హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

**గాంధీనగర్, సెప్టెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పొగడ్తల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల వ్యవధిలో పార్లమెంట్ నూతన భవనం, చంద్రయాన్ 3, జి20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు నాలుగు విజయాలు నమోదు చేశారని కొనియాడారు. ఇంకెవరికైనా అయితే 50 ఏళ్లు పట్టేదని అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్‌లో శనివారం నిర్వహించిన సభలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రధాని మోడీ పునరుజ్జీవనం పోశారని, శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని అమిత్‌షా అన్నారు. జి20 సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందేశాన్ని పంపారని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడుగుపెట్టడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర లిఃంచారన్నారు. ఇవన్నీ కేవలం 3 నెలల వ్యవధిలో పూర్తి చేశారని, ఇంకెవరికైనా ఇందులో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుందన్నారు.



# స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

## చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**చెన్నై, సెప్టెంబరు 30:** హరిత విప్లవ పితా మహుడు, వ్యవ సాయ శాస్త్రవేత్త పరి శోధకులు ఎంఎస్ స్వామి నాథన్‌కు ఘనంగా తమిళ నాడు ప్రభుత్వం అంతిమ వీడ్కోలు పలికింది. శనివారం ప్రభుత్వ లాంఛ నాలతో ఆయన అంత్య క్రియలు నిర్వహించారు. రిజర్వు పోలీస్ దళం ఆయన మృతికి సంతాపసూచకంగా స్వామినాథన్ చితివద్ద గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనంచేసింది. బీసెంట్‌నగర్ విద్యుత్ స్మశాన వాటికలో ఆయన కుటుంబసభ్యుల పర్యవేక్షణలో స్వామినాథన్ అంత్యక్రియలు ముగిసాయి. 98ఏళ్ల వయసులో వృద్ధాప్యసమస్యలతో స్వామినాథన్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 1927 ఆగస్టు 7వ తేదీ జన్మించిన ఈ వ్యవసాయ పితామహుడు 98వ ఏట ఈనెల 28వ తేదీ చెన్నైలోని ఆయన నివాసంలోనే కన్నుమూసారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి శనివారం స్వామినాథన్ భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ముందురోజే అధికారిక లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళ కృషిచేసిన ఆయన యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరి అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు.



# వాగ్నార్ చీఫ్‌గా ట్రోషెవ్ నియామకం

**మాస్కో, సెప్టెంబరు 30:** కాంట్రాక్టుయుద్ధసైన్యం విభాగం వాగ్నార్‌గ్రూపు అధిపతి ప్రిగోజిన్ అనుమానాస్పద మృతి తర్వాత ఆ కిరాయి సైనిక దళ బాధ్యతలను అదే సేనలో కీలక విభాగం దళపతి అయిన ఆంద్రి ట్రెషెవ్‌కు అప్పగించారు. రష్యా అధినేత పుతిన్ ఈమేరకు ప్రకటించారు. రష్యా సైన్యంలో గతంలో అధికారిగా ఉన్న ట్రోషెవ్ 2014నుంచి వాగ్నర్‌గ్రూపులోప్రధాన పాత్రలో ఉన్నాడు. వాగ్నర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో సిరియాలో పోరాట కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఆయనపై ఐరోపా సమాఖ్య ఆంక్షలుసైతం విధించిందివ. ఇకనుంచి ఉక్రెయిన్‌లోపోరాటంకొనసాగించే వాగ్నర్‌గ్రూపుదళాలకు నాయకత్వం వహించాలని ట్రోషెవ్‌ను పుతిన్ ఆదేశించినట్లు తేలింది.

# బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం

## మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎన్నికల హామీలు

**భోపాల్, సెప్టెంబరు 30:** రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఈ సారి తమ ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని హామీలు కుమ్మరించారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో చౌహాన్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్న కాంగ్రెస్ విమర్శలకు ధీటుగా శివరాజ్‌సింగ్ ఈ హామీలనుప్రకటించారు. రాష్ట్రప్రజల జీవన సమస్యలను తక్షణమే తొలగిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, దీనివల్ల నిరుద్యోగ సమస్య కట్టడిచేయగలుగుతామన్నారు. అలాగే వలసలను కూడా నివారించగలుగు తామన్నారు. స్వయం సహాయక బృందాలు, ఉదయమ్ క్రాంతియోజన లేదా ప్రభుత్వ ఉద్యోగం వీటిపరిధిలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తప్పనిసరిగా అందుతుందన్నారు. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న ఆలీరాజ్‌పూర్‌జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు సేవ చేసేందుకు, మధ్యప్రదేశ్ పుడమితల్లికి మరిన్ని సేవలందించేందుకు ముఖ్యమంత్రిగా మళ్లీ తిరిగి వస్తామని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రచారప్రతినిది కెకెమిశ్రా మాత్రం ఇలాంటివన్నీ ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాయని ప్రచారంకోసం మాత్రమేనని ఎద్దేవా చేసారు. శివరాజ్‌సింగ్‌ప్రభుత్వం నిరుద్యోగసమస్యలను పెంచిందని, గడచిన 18 ఏళ్లలో నియామక ప్రక్రియలు లేవని ఆరోపించారు. ఇపుడు మరోసారి నిరుద్యోగ యువతను మోసంచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మధ్య ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబరులో నిర్వహించాల్సి ఉంది.

# బిజెపి ఎంపి వికృత చేష్టలు

## అందరి ముందే మహిళా ఎమ్మెల్యేపై చేతులు వేసిన వైనం



**లక్నో, సెప్టెంబరు 30:** ఆయన ఒక బాధ్యతాయుతమైన ఎంపి స్థానంలో ఉన్నారు. ఒక బహిరంగ సమావేశంలో ఆ ఎంపి చేసిన వికృత చేష్టలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పక్క సీట్‌లో ఉన్న మహిళా ఎమ్మెల్యేపట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను అక్కడే ఉన్న ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతోంది. దీంతో సదరు బిజెపి ఎంపిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. మహిళా ఎమ్మెల్యే అన్న గౌరవం లేకుండా ప్రవర్తించిన ఎంపి పట్ల తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లోని శ్రీరామ్ బాంక్వెట్ హాల్‌లో సెప్టెంబరు 25వ తేదీన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా అందులో ఈ సంఘటన జరిగింది. ఈ కార్యక్రమాన్ని కోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ పరాషర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానిఇ ఉత్తర్‌ప్రదేశ్ మంత్రివర్గంలోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, స్థానిక మేయర్ సహా చాలా మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరూ కూర్చొని మాట్లాడుతూ ఉండగా అలీగఢ్ ఎంపి సతీశ్‌గౌతమ్, మహిళా ఎమ్మెల్యేముక్తారాజా పక్కన కూర్చున్నారు. ఈ క్రమంలోనే ఎంపి సతీశ్ గౌతమ్ ఆ ముక్తా రాజా పట్ల అనుచితంగా ప్రవర్తించారు. మహిళా ఎమ్మెల్యే భుజాలపై రెండు చేతులు వేసి గట్టిగా నొక్కినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. ఎంపి సతీశ్‌గౌతమ్ చేష్టలకు ఎమ్మెల్యే ముక్తారాజా షాక్ అయ్యారు. వెంటనే తేరుకుని తీవ్ర అసౌకర్యానికి గురైన ఎమ్మెల్యే తనను తాను ఎంపి చేతుల నుంచి విడిపించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పక్కకు వెళ్లి వేరే సీటులో కూర్చున్నారు. ఆ సమావేశంలో అంత మంది నేతలు ఉన్నా ఎంపి సతీశ్‌గౌతమ్ ఈ విధంగా ప్రవర్తించడం తీవ్ర వివాదాస్పదమయింది. అయితే ఎంపి సతీశ్‌గౌతమ్ చేసిన పనిని అక్కడే ఉన్న కొంత మంది తమ ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో ఉంచారు. దీంతో ఆ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీంతో ఎంపి సతీష్‌గౌతమ్‌ను నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ వీడియోను ట్విటర్‌లో ఉంచిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సదరు ఎంపిపై తీవ్ర విమర్శలు గుప్పించింది. బిజెపి ఎంపి చేసిన పనికి సదరు మహిళా ఎమ్మెల్యే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంది. బిజెపి నేతలు ఒక ఎమ్మెల్యే పట్లనే ఈ విధంగా ప్రవర్తిస్తే ఇక సామాన్య కార్యకర్తలు, జనం సంగతి ఏమిటని ప్రశ్నించింది. అలాంటిది ఆలోచించుకోవడానికి తీవ్ర జుగుప్సా కరంగా ఉంటుందని మండిపడింది. ఒక బహిరంగ కార్యక్రమంలో ఎమ్మెల్యేకే ఇలా వేధింపులు తప్పకపోతే సామాన్య మహిళలు, బాలికలు సురక్షితంగా ఉంటారా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు సమాజానికే అవమానమని పేర్కొంది.

# సైఫర్‌కేసులో ఇమ్రాన్, ఖురేషిలపై ఎఫ్‌ఐఎ ఛార్జిషీట్




**ఇస్లామాబాద్, సెప్టెంబరు 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిలు సైఫర్‌కేసులో నిందితులుగా చేర్చినట్లు దర్యాప్తు సంస్థ ఎఫ్‌ఐఎ వెల్లడించింది. అధికారిక రహస్యాలను బయటికి లీక్‌చేసారని అప్పట్లో ఇరువురిపైనా కేసులునమోదయ్యాయి. ఈకేసును సైఫర్ కేసుగా దర్యాప్తు సంస్థలు పేరుపెట్టాయి. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన ఛార్జిషీట్‌ను దాఖలుచేసింది. ప్రస్తుతం మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌తోపాటు ఆయన డిప్యూటి ఖురేషిని జైలులో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉంచారు. ఇరువురిప్రమేయంపై విచారణచేసేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిక రహస్యాల కేసుల విచారణకోర్టు ఏర్పాటుచేసింది. 70 ఏళ్ల ఇమ్రాన్ గతనెలలోనే అరెస్టు అయ్యారు. అధికారిక రహస్యాలను ఉద్దేశ్యపూర్వకంగానే లీక్‌చేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. గత ఏడాది మార్చినెలలో వాషింగ్టన్‌లో ఉన్న పాక్ దౌత్యకార్యాలయంనుంచి వీటిని లీక్‌చేసిందని అభియోగపత్రంలో నమోదుచేసింది. ఎఫ్‌ఐఎ విచారణకోర్టుకు పిటిషన్ దాఖలుచేస్తూ చట్టపరంగా ఇద్దరిపైనా చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించింది. పిటిఐ మాజీ ప్రధాన కార్యదర్శి అసద్ ఉమర్‌ను ఈ నిందితుల జాబితాలో చేర్చలేదు. మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి అజమ్‌ఖాన్‌ను మాత్రం సాక్షిగా ఎఫ్‌ఐఎ నమోదుచేసింది. అలాగే ఇమ్రాన్‌ఖాన్, ఖురేషిలు ఇద్దరుచేసిన ప్రసంగాలను ఆంగ్లంలో తర్జుమాచేసి నివేదికలిచ్చింది. మొత్తం 28 మంది సాక్షులను విచారించినట్లు ఛార్జిషీట్‌లో వెల్లడించింది.

విదేశాంగకార్యదర్శి అసద్ మాజిద్, మాజీ విదేశాంగ కార్యదర్శి సోహైల్ మహమూద్, అదనపు విదేశాంగ కార్యదర్శి ఫైసల్ నియాజ్ తిర్మిజీలను కూడా సాక్షుల జాబితాలో చేర్చింది. అంతకు ముందు ఈనెల 26వ తేదీ మూడోసారి ఖాన్‌ను రిమాండ్‌కు పంపించింది. ఆయన జ్యుడిషియల్ రిమాండ్ ప్రాథమికంగా ఈనెల 13,ఆ తర్వాత 26వరకూ పొడిగించింది. ఇమ్రాన్‌ఖాన్‌ను అట్టాక్ జైలునుంచి అదియాలా జైలుకు మార్చారు. అంతకుముందు ఉగ్రవాద కేసుల విచారణకోర్టు ఇమ్రాన్ మరికొందరిపై విచారణచేసింది. ఇమ్రాన్‌కు జైలుశిక్ష విధించింది.

# విపత్తు బాధితులకు రూ.4500 కోట్ల ప్యాకేజి

## హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సుఖు



**సిమ్లా, సెప్టెంబరు 30:** రాష్ట్రంలో ఇటీవలికాలంలో వర్షాలవల్ల సంభవించిన విపత్తులకు నష్టపోయినన ప్రజలను ఆదుకునేందుకు వెయ్యికోట్లతో ఎంఎన్‌రేగా పథకంతోసహా 4500 కోట్లప్రత్యేక ప్యాకేజిని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తంప్యాకేజిలో 3500 కోట్లు విపత్తు బాధిత ప్రజలకు పంపిణీచేస్తారు. మరో వెయ్యికోట్ల రూపాయలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం కింద ప్రహరీ గోడల నిర్మాణానికి వినియోగించాలని ఆయన తెలిపారు. ఇళ్లు, వ్యవసాయం లేదా ఇతర రకాల భూమిలేదా పంటలు దెబ్బతిన్న బాధిత ప్రజలందరికీ ఆదాయపరిమితితో సంబంధం లేకుండాప్రత్యేక ప్యాకేజినుంచి సాయం అందుతుందన్నారు. 3500 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, 123 వేలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, సర్వీసుల తాత్కాలిక పునరుద్ధరణకోసం తమ ప్రభుత్వం ఇప్పటివరకూ 1850 కోట్లు తన సొంతనిధులనుంచి వెచ్చించిందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు తెలిపారు. మరో 1051 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. కేంద్రం విడుదలచేసిన 200 కోట్లు ఏమూలకు సరిపోదన్నారు. ఇళ్లపూర్తిగా ధ్వంసం అయిన వారికి రాష్ట్రప్రభుత్వం కచ్చా, పక్కా ఇళ్లు అనే తేడాలేకుండా ఏడులక్షలకు పెంచిందని, సిమెంట్‌తోపాటు ఉచిత విద్యుత్ నీటి కనెక్షన్లుకూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు నాలుగువేలనుంచి లక్షవరకూ, దుకాణాలు, దాబాలకు 6500 నుంచి లక్షవరకూ పరిహారం అందుతుంది. గోశాలలకు మూడువేలనుంచి 50వేలవరకూ సాయం అందించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇక వ్యవసాయం ఉద్యానవన పంటల నష్టానికి హెక్టారుకు 3615 కోట్ల రూపాయలు 12.5 బిఘానుంచి బీగాకు పదివేలకు పరిహారం పెంచామన్నారు. భూములు కొట్టుకుని పోయిన, నిర్మాణానికి అనువుకాని వ్యక్తులకు గ్రామీణ ప్రాంతాల్లో 135 చదరపు గజాల స్థలం, పట్టణాల్లో 90 గజాల స్థలం కేటాయిస్తామని,పూర్తిగా ధ్వంసం అయిన వస్తువులకు బదులుగా 50వేలు పరిహారం ఇస్తామన్నారు. హిమాచల్ విపత్తును జాతీయ విపత్తుగాప్రకటించాలని, 12వేల కోట్లప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలని కోరుతు ప్రభుత్వ తీర్మానానికి బిజెపి మద్దతు ఇవ్వలేదని వరదనష్టంపైనా రాజకీయంచేస్తోందని విమర్శించారు. విపత్తు నిర్వహణ నిధులు మినహా మరే ఇతర అదనపు సాయం రనాలేదన్నారు. ఆర్థిక సంక్షోభంలో తమ ప్రభుత్వం ఉన్నప్పటికీ విపత్తు బాధిత ప్రజలకు ఇతోధికంగా సాయం అందిస్తోందని పేర్కొన్నారు.

వరదలకారణంగా 290 మంది మృతిచెందారని, 168 సార్లు కొండచరియలు విరిగిపడ్డాయని, 72 సార్లు ఆకస్మిక వరదలు సంభవించి రాష్ట్రాన్ని అతలాకుతలంచేసాయన్నారు.

# మణిపూర్ హింసకు మైన్మార్, బంగ్లాదేశ్ లింకులు

## విదేశీ ఉగ్రసంస్థ సానుభూతిపరుడి అరెస్టు

**ఇంపాల్, సెప్టెంబరు 30:** మణిపూర్‌లోని కొండప్రాంత జిల్లా చురచాంద్‌పూర్‌లో ఒక ఉగ్ర అనుమానితుడిని అరెస్టుచేయడంతో రెండుదేశాలతో కలిసి ఈ ఉగ్రవాది కుట్రలు పన్నినట్లు జాతీయ దర్యాప్తుసంస్థ గుర్తించింది. నిందితుడికిమైన్మార్, బంగ్లాదేశ్‌లలో కూడా నెట్‌వర్క్ ఉందని మణిపూర్ సంక్షోభాన్ని సొమ్ముచేసుకునేందుకు ప్రత్యేకకుట్రలు పన్నుతున్నట్లు ఎన్‌ఐఎ అనుమానించింది. నిందితుడు సీమినిన్‌లున్ గాంగ్టే మైన్మార్, బంగ్లాదేశ్‌లలో పనిచేస్తున్న ఉగ్రసంస్థల్లో కార్యకర్తగా ఉన్నాడని, భారత్‌పై యుద్ధం ప్రకటించాలని, ఇలా మణిపూర్‌లో రేకెత్తిన అశాంతి ఉన్న ప్రాంతాల్లో మరింత హింసకు ఆజ్యం పోస్తూ ప్రజలకు నూరిపోస్తున్నట్లు తేలింది. గాంగ్టే గతజూన్ 22వ తేదీ మణిపూర్‌లోని క్వాక్తాలో జరిగిన కారుబాంబు పేలుడు కేసులో ప్రధాన నిందితుడు. చిన్నపాటి వంతెనవద్ద పార్కుచేసి ఉంచిన స్కార్పియో ఎస్‌యువీ హటాత్తుగా పేలిపోవడంతో హింస మరింతగా ప్రజ్వరిల్లింది. ఇలాంటి దుశ్చర్యలు కేవలం శిక్షణపొందిన ఉగ్రవాదులు మాత్రమే చేస్తారని భావించిన ఎన్‌ఐఎ ఆదిశగా దర్యాప్తుచేసి ఉగ్రవాదిని పట్టుకుంది.



# దేశంలో కరోనా తాజా కేసులు - 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 41 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,782కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,307మంది కోలుకోగా 444మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,587కి చేరగా, 80,22,855 మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,301కి చేరింది.అందులో 68,35,238 మంది కోలుకున్నారు.



# తండ్రిపేరు ఉన్నందువల్లనే లైసెన్సు రద్దు

## యుపి ప్రభుత్వంపై బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఉన్న సంజయ్‌గాంధీ ఆసుపత్రి లైసెన్సును రద్దుచేయడంపై ఎంపి వరుణ్‌గాంధీ తన సొంతపార్టీ ప్రభుత్వంపైనే తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. కేవలం పేరువల్లనే లక్షలాదిమంది ప్రజలకు సేవలందిస్తున్న ఆసుపత్రి లైసెన్సు రద్దుచేయడం సహేతుకం కాదని వరుణ్‌గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఈ లైసెన్సు రద్దును పునరాలోచనచేయాలని ఎలాంటి సమగ్ర దర్యాప్తులేకుండా ఇలా సస్పెన్షన్ వేటవేస్తే అన్యాయానికి గురిచేసినట్లవుతుందన్నారు. సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసిన బిజెపి ఎంపి కేవలం ఆసుపత్రిలో పనిచేస్తున్న 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని, అంతేకాకుండా ప్రతిరోజు లక్షలాదిగా వచ్చే ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలను దూరంచేయడమేనని చెప్పారు. మానవత్వంతో కూడిన సేవలు అవసరమని, అంతేకాని అహంతో వ్యవహరించడంవల్ల రోగులు నష్టపోతారని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఆసుపత్రి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు ఈ ఆసుపత్రిని ఎంతమాత్రం మూసివేయవద్దని చేస్తున్న ప్రదర్శన విడియోకూడా పోస్టుచేసారు. డిప్యూటి ముఖ్యమంత్రి బ్రజేష్ పాథక్‌కు లేఖరాస్తూ వరుణ్ గాంధీ లైసెన్సు రద్దుచేయడంవల్ల ఈప్రాంతంలో లక్షలాదిమందిప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. తన తండ్రి మృతిచెందిన తర్వాతనే ఈ ఆసుపత్రికి ఆయన పేరుపెట్టారని ఫిలిబిత్ బిజెపి ఎంపి అయిన వరుణ్‌గాంధీ వివరణ ఇచ్చారు.కాంగ్రెస్ నేత సోనియాగాంధీ ఈ ఆసుపత్రి ట్రస్టుకు ఛైర్మన్‌గా ఉన్నారు. సంజయ్‌గాంధీ మెమోరియల్‌ట్రస్టు పేరిత ఆసుపత్రిని స్థాపించి అమేథిలో సేవలందిస్తున్నారు. పార్టీ నాయకులు రాహుల్, ప్రియాంకగాంధీలుకూడా ట్రస్టు సభ్యులుగా ఉన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు



నరసాపురం ప్రభాతవార్త : విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడి శిక్షార్హులైతే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని, వారికి ఎటువంటి ఉద్యోగ అవకాశాలు రావని, పైగా నేరం రుజువైతే జైలుశిక్ష పడుతుందనీ కాబట్టి విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్ వినియోగం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని" నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు అన్నారు. నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నరసాపురం కాలేజీలో ర్యాగింగ్ అంశంపై ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు వై శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు,



సంస్థ సభ్యులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి రఘు రామారావు, ఐ. జాన్ కెనడి, నక్కా ఆనందబాబు, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ .కనకారావు, అధ్యాపకులు కళ్యాణ్రో రొనల్డు, టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొని ర్యాగింగ్ యొక్క దుష్పరిణామాలు, మోటారు వాహనాలు చట్టం గురించి వివరించారు.



# పేదల చెంతకు మరింత వైద్య సేవలు



నరసాపురం ప్రభాతవార్త : ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా చేయి పట్టుకుని నడిపించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు నరసాపురం పురపాలక సంఘం 18, వ వార్డు లెనిన్ హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాన్యుడు జీవనంలో ఎక్కువగా వైద్యానికి ఖర్చు అవుతుందని చిన్న కుటుంబంలో ఆపద వచ్చి వైద్యం చేయించు కోలేని పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రజలు ఉన్న సమయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్యక్రమమును ప్రవేశపెట్టే రన్నారు. సుమారు 300 రకముల జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చి వైద్యం చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీని మరింత మెరుగుపరిచి 3200 పై చిలుకు జబ్బులకు ఉచితంగా వైద్యం చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడానికి కారణం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలు ఎంతమంది సద్వినియోగం చేసుకుంటున్నారు తెలుసుకునేందుకు ఇంటింటా ప్రభుత్వ యంత్రాంగంని పంపి ఏడు రకములు వైద్యం పరీక్షలు చేసి వారికున్న ఆరోగ్య సమస్యలను గుర్తించి తర్ఫీదు పొందిన డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ఇక్కడ జరుగుతున్న వైద్య శిబిరంలో 100 రకములకు పైగా మందులు అందుబాటులో ఉంచి వారికి ఉన్న రోగమును బట్టి మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్య రంగంలోకి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఐదు దశలలో జరిగే ఈ సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఏ ఎన్ ఎం లు,వాలంటీర్లు ఆశా వర్కర్లు, సి హెచ్ ఓలు, గృహసారథులు, చురుగ్గా వ్యవహరిస్తూ అనారోగ్యంతో బాధపడే వారిని గుర్తించి ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించాలని 45,రోజులు పాటు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగిని, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు వలవల నాని కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ షేక్ బుల్లి మస్తాన్,నాయకులు బర్రె శంకర్. అద్రరాజు చల్లారావు, గోరి సత్తిబాబు, మెడికల్ ఆఫీసర్లు , డాక్టర్లు, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు, ట్రైనింగ్ నర్సులు, ఫరం సిస్టులు, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష

## జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



గణపవరం ప్రభాతవార్త సెప్టెంబరు30: ప్రజారోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు శనివారం జిల్లాలో గణపవరం నుండి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గణపవరం సచివాలయం-2 లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు రూమ్ లు , కంప్యూటరు డేటా సెంటర్ ను ఆమె పరిశీలించారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడకు వచ్చిన పేషంట్లతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. మీరు ఏ ఇబ్బందితో వచ్చారు, మీ ఇంటికి సర్వే సిబ్బంది వచ్చారా లేక మీ అంతట మీరే వచ్చారా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నాణ్యమైన వైద్యసేవలు ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టరు చెప్పారు. జిల్లాలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీ వైద్యం అందించడం ఈ అద్భుత కార్యక్రమం లక్ష్యమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లికార్జునరావు సిపివో బి.శ్రీనివాసరావు, వైద్యాధి కారులు, తహశీల్దారు పి.లక్ష్మి, యంపిడివో జి.జ్యోతిర్మయి, గణపవరం పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సంతోష్ నాయుడు ,కిరణ్మయి, సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, సచివాలయం, ఐసిడియస్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.


# అత్తిలి డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



. అత్తిలి -సెప్టెంబర్ 30(ప్రభాత వార్త ):అత్తిలి డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 2 న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కళాశాల జాతీయ సేవాపథకం విద్యార్థులు స్వచ్ భారత్ కార్యక్రమం క్రింద కళాశాల పరిసరాలను ఊడ్చారు .విద్యార్థులను కళాశాల కమిటీ అధ్యక్షుడు దాసం గోవిందరావు , కార్యదర్శి మద్దాల వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపల్స్ శ్రీరామ శర్మ , రమణ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు .

# పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి : కలెక్టర్

## -నేడు ద్వారకాతిరుమల దేవస్థానంలో 1000 మందికి పైగా కార్మికులతో ఒకగంట శ్రమదానం



**ప్రభాతవార్త-ఏలూరు :** స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం కింద అక్టోబరు 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా భారీఎత్తున శ్రమదానం చేపట్టాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్లకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంల భాగంగా ప్రజా భాగస్వామితో సంపూర్ణ స్వచ్ఛ గ్రామ ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ పారిశుధ్యం పాటించడం అనేది ప్రతి ఒక్కరి భాధ్యత అనే నినాదాన్ని బలోపేతం చేయాల్సి వుందన్నారు. స్వచ్ఛతా హి సేవా యొక్క లక్ష్యంగా పరిశుభ్రత, పారిశుధ్య కార్మికుల సంక్షేమంపై దృష్టిసారించే చెత్తరహిత భారతదేశం నెలకోల్పాలనే స్ఫూర్తితో జిల్లాలో స్వచ్ఛంధ శ్రమదాన కార్యక్రమాన్ని అక్టోబరు 1వ తేదీ ఉదయం 10 గంటల నుండి జిల్లాలోని అన్ని బస్ స్టాండ్లు, అన్ని రైల్వే స్టేషన్లు, దేవాలయ ప్రాంగణాలు, పర్యాటక ప్రదేశాలు, పార్కులు, చారిత్రిక స్మారక చిహ్నాలు, నదీ ప్రవాహక ప్రాంతాలు, డ్రైన్లు, మొదలైన జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతకోసం ఒక గంట శ్రమదానం పేరుతో జరిగే ఈ కార్యక్రమంలో సమిష్టిగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్వారక తిరుమల దేవస్థానంలో సుమారు 1000 మంది కార్మికులతో ఒక గంట శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో గల గ్రామ, మండల స్థాయిలో గల అన్ని ప్రదేశాల్లో ఈ ఒక్కగంట శ్రమదాన కార్యక్రమానికి ప్రజల విస్తృత భాగస్వామ్యాన్ని కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ వారు రాత్రి సమయాల్లో, అర్ధరాత్రి 1 గంట నుంచి 3 గంటల మధ్యఫ్యాక్టరీ నుంచి వదులుతున్న దుర్వాసనతో కూడిన వాయువుతో పట్టణ ప్రజలంతా అనారోగ్యాలకు పాల్పడుతున్నారని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాలులో శనివారం జరిగిన సాధారణ సమావేశానికి చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. సమావేశంలో సాధారణ సమావేశపు అజెండాలోని 48 యఅంశాలను, టేబుల్ అజెండాలోని ఏడు అంశాలను సమావేశం ఆమోదించింది. వార్డు కౌన్సిలర్ అయినాల వెంకటరమణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), చిటికల అచ్యుతరామయ్య, పీపీఎన్.చంద్రరావు, మాట్లాడుతూ ఫ్యాక్టరీ మురుగునీటితో పట్టణంలో సగభాగంలో నుంచి నీరు రావడం లేదన్నారు. ఈ రాత్రి విష వాయువును వదలడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఫ్యాక్టరీ వల్ల పట్టణానికి ఏ విధమైన ఉపయోగం కనబడటం లేదని ఆరోపించారు. ఫ్యాక్టరీ ఆవరణలో అనేకకట్టడాలు నిర్మాణం జరుగుతున్నా ఆ భవనాల నుంచి ట్యాక్స్‌లు వసూలు చేయడం లేదని ఆరోపించారు. కనీసం కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకురావడం లేదని విమర్శించారు. ఇందిరాప్రియదర్శిని వాటర్ ప్లాంట్ కట్టించమన్నా కట్టించలేకపోయామన్నారు. దీనిపై కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ తాను ఫ్యాక్టరీ ఆవరణ అంతా పరిశీలించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తగు చర్యలు చేపడతామన్నారు. మున్సిపాల్టీకి ల్యాబ్ లేకపోవడంతో ఫ్యాక్టరీ నుంచి వచ్చే మురుగు నీటిని పరీక్షించే అవకాశం కలగడం లేదన్నారు. పన్నులు చెల్లించకుండా ఉన్న భవనాలను పరిశీలించి, వాటిపై పన్నులు వేస్తామని హామీనిచ్చారు. వచ్చే సమావేశం నాటికి పూర్తి వివరాలు అందజేస్తామని తెలపడంతో కౌన్సిలర్లు ఆందోళన విరమించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం తదితర కౌన్సిలర్లు మున్సిపాల్టీలో పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కేవీ.రమణ చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. దీనిపై కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ సక్రమంగా పనిచేయని పారిశుధ్య కార్మికులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు వలవల తాతాజీ, నేట్రు సుబ్బలక్ష్మి, సంకు సురేష్ తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. సమావేశంలో ప్రధానంగా నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ మురుగు నీరు, దుర్వాసనతో వెలువడుతున్న విష వాయువు పారిశుద్ధ్యంపై తీవ్రంగా చర్చ జరగడం విశేషం.



# వైద్య రంగంలో పేదలకు మరింతగా సాయం -చిట్టవరం సభలో ప్రసాద్ రాజు



నరసాపురంరూరల్, ప్రభాతవార్త పేదరికంలో ఉన్న ఎవ్వరు ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం రూరల్ మండలం చిట్టవరం గ్రామంలో సచివాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమమును ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మరియు నరసాపురం ఇన్చార్జి ఆర్డీవో కె .కృష్ణవేణి అధ్యక్షున జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 15 రోజులుగా ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, వాలంటీర్లు,ఇంటింటికి వచ్చి మీ కుటుంబంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు చేసి లోపాలు ఉన్నవారికి గుర్తించి ఇక్కడకు తీసుకురావడం జరిగిందన్నారు. చిట్టవరం గ్రామంలో 1400 కుటుంబాలు ఉండగా 1200 మందికి వైద్య పరంగా ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించి కుపనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇక్కడకు వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు చేయుటకు నలుగురు డాక్టర్లు పర్యవేక్షణలో పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ నయము కానీ రోగాలకు పైకు రిఫర్ చేసి వైద్యం చేయించడం జరుగుతుందన్నారు. వైద్య ఖర్చులను ప్రభుత్వమే బరాయిస్తుందని ఆయన చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన కోరారు. జిల్లా రెవిన్యూ అధికారి మరియు నరసాపురం ఇన్చార్జి ఆర్డీవో శ్రీమతి కె .కృష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాప్రాయస్థితికి వచ్చేంతవరకు మనలో ఉన్న ఆరోగ్య పరిస్థితులను బయటపడటం లేదన్నారు. ఉదయం లేచినప్పటి నుండి మందులు తోటే కొంతమంది జీవనం సాగిస్తున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముందుగా పరీక్షలు చేయించుకుంటే మనలో ఏ ఆరోగ్యం లోపము ఉందో తెలుసుకోవచ్చు అని ఆమె అన్నారు. ఉదాహరణకు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహార లోపం అధిగమించడానికి ప్రభుత్వం వైయస్సార్ సంపూర్ణ పోషకాహారం ద్వారా మంచి ఆహారం అందిస్తుందని తద్వారా చిన్నప్పటినుండి పోషకాహార లోపం లేకుండా పెరగటం జరుగుతుందన్నారు. గత 15 రోజుల నుండి వైద్య నిపుణులు మీ ఇంటి దగ్గరకు వచ్చి వైద్య పరీక్షలు చేసి మీలో ఏమైనా లోపాలుంటే మందులు ఇచ్చి మీ పేర్లను కంప్యూటర్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. తద్వారా ఇంకా అవసరాన్ని బట్టి వైద్యం చేయించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం నిరంతరం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎండిఓ వీ కె.వీరభద్రరావు, సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిలేట్ ఆనంద్ కుమార్, వైద్య సిబ్బంది, వాలంటరీలు ,ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరా ద్వారా పోయిన సొమ్ము పట్టుకున్న పోలీసులు



ఆగిరిపల్లి ప్రభాతవార్త : వీరపనేని గుడానికి చెందిన గుర్రం రాములమ్మ తన మేన కోడలి ఫంక్షన్ కార్యక్రమానికి సరుకులు కొనే నిమిత్తం ఆగిరిపల్లి సరుకులు దుకాణం వద్ద పర్సు మరిచిపోయి మందులు దుకాణం వద్దకు వచ్చి మరలా తిరిగిసరుకుల దుకాణం వద్ద కువచ్చే సరికిపర్సు అందులోని నగదు పోవటంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. త క్షిణం స్పందించిన ఎస్సై ఎన్ చంటిబాబు కానిస్టేబుల్ అశోక్ సీసీ కెమెరాలు పరిశీలించి పర్సు తీసిన వ్యక్తిని గుర్తించి అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి అతని వద్ద నుండి 14 వేల రూపాయలు నగదును గుర్రం రాములమ్మకి ఇ ప్పించటం జరిగింది. ఆగిపోతుంది అనుకున్న ఫంక్షన్ పోలీసులు కృషితో డబ్బులు ఇప్పించటంతో ఫంక్షన్ జరుపుకుంటున్న ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

# అందరికి ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం : మంత్రి కారుమూరి



అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త ):ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోనీ వారికి అవసరమైన వైద్య సహాయం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు నియోజకవర్గంలో తణుకు, కాకిలేరు, దువ్వ, అత్తిలి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను ఆయన శనివారం సందర్శించారు. క్యాంపులో వైద్య సేవలు పొందుతున్న వారిని పలుకరిస్తూ వారికి చేస్తున్న పరీక్షలు, వైద్య సేవలపై ఆరా తీశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమల్లో సిబ్బంది ఎటువంటి నిర్లిప్తత లేకుండా వ్యవహరించాలని అన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీ వైద్యం అందించడం ఈ అద్భుత కార్యక్రమం లక్ష్యమని మంత్రి చెప్పారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను మంత్రి సందర్శించారు. రాష్ట్రంలోని సుమారు కోటి, 63 లక్షల కుటుంబాల్లోని దాదాపు ఐదు కోట్ల మందికి చెందిన ఆరోగ్య డేటాను సేకరించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వారందరికీ ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేసి, ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని చెప్పారు. నవంబరు 15 లోపల రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో, అన్ని సచివాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు, సొంత కొడుకు కంటే ఎక్కువగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తపన పడుతున్నారని కొనియాడారు. ఈ ఆరోగ్య పరీక్షల ద్వారా ప్రతిఒక్కరి ఆయుష్షును మరో పదేళ్లు పెంచారని అన్నారు. అందరికీ ఆరోగ్యంతో పాటు ముందస్తు జాగ్రత్తలు సూచించే ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి సీఎం జగనన్న ఆకాంక్షలను నెరవేర్చాలని తెలిపారు. ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించి అందరూ ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కానూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



పెరవలి మండలం ప్రభాత వార్త : పెరవలి మండలం కానూరు గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు నిడదవోలు నియోజక వర్గం ఎమ్మెల్యే జి శ్రీనివాస నాయుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలందరికీ అవసరమైనటువంటి వివిధ అనారోగ్యాలకు సంబంధించినటువంటి స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చి ప్రతి ఒక్కరికి ఆ అనారోగ్యానికి సంబంధించిన ఎక్విప్మెంట్స్ పై పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ప్రజలందరూ వచ్చి ఈ యొక్క క్యాంపైను ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఆర్థోపెడిక్ ,డంటిస్ట్, జనరల్ అండ్ గైనిక్, ఆప్తమాలజిస్ట్, స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొనడం జరిగింది అలాగే 108 ద్వారా ఈసీజీ సేవలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడుతో పాటు నిడదవోలు నియోజకవర్గం మండల ఎంపీపీలు మరియు పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ మండల కన్వీనర్లు గ్రామ సర్పంచులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అర్బికే కేంద్రాల ద్వారా రూ.442 కోట్ల విలువైన 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ : జెసి లావణ్య



**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు జిల్లాలో రబీ 2022 -2023 పంట కాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రూ.442 కోట్ల విలువ గల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 31399 మంది రైతుల నుండి సేకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి శనివారం తెలిపారు. జిల్లాలోని 98 రైస్ మిల్లులకు మరియు ఇతర జిల్లా రైస్ మిల్లులకు ఆన్లైన్ ద్వారా ధాన్యాన్ని మర ఆడించుటకు తరలించడం జరిగిందన్నారు. రబీ సీజన్ లో ప్రతికూల వాతావరణం కారణంగా రాష్ట్రంలో అకాల వర్షాలకు తడిసిపోయిన, మొలకెత్తిన ధాన్యం సైతం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యములో నాణ్యత కొంత దెబ్బతిన్నప్పటికీ జిల్లా యంత్రాంగం దిశానిర్దేశాల మేరకు జిల్లాలోని రైస్ మిల్లులకు మరియు ఇతర జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి సేకరించినటువంటి 2.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులో మర ఆడించి బియ్యంగా మార్చిన మొత్తం 1.44 లక్షల మెట్రిక్ టన్నులను అనుసంధానం చేసిన గోదాములు ద్వారా (భారత ఆహార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఏలూరు) నిర్దేశించిన 30వ తేదీలోపు పూర్తిగా సేకరించడం జరిగిందన్నారు. సకాలములో ధాన్యం కొనుగోలు మరియు బియ్యం సేకరణకు సహకరించిన జిల్లా యంత్రాంగానికి, ధాన్యము కొనుగోలు ప్రక్రియకు అవసరమైనటువంటి గోనె సంచులు, వాహనాలు అందించినటువంటి రైస్ మిల్లు వారికి, లారీ అసోసియేషన్ వారికి ప్రత్యేకమైన అభినంధనలు జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి తెలిపారు. అదే విధంగా వచ్చే పంట కాలము అనగా ఖరీఫ్ 2023-2024 నకు కూడా ఇదే విధముగా అందరి సమన్వయంతో ధాన్యము సేకరణ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించే విధి విధానాలకు అనుగుణంగా జరిపించాలని జెసి లావణ్య కోరారు.

## కోర్టులో న్యాయవాదులకు ఉచిత మెడికల్ క్యాంపు



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 30.....లపూడి కోర్టు. ఛైర్మన్ మరియు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జ ఆదేశముల మేరకు చింతలపూడి కోర్టు జడ్జి మధు బాబు, ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి ఏరియా హాస్పిటల్ డాక్టర్ లు మహర్షి, కళ్యాణ్ శ్రీనివాస్ అధ్వర్యంలో చింతలపూడి న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మరియు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించి, ఉచితముగా బీపీ షుగర్ , హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి మందులు అందచేసినారు. టెన్షను ల వల్ల స్ట్రెస్ కు లోనై వివిధ రకాల జబ్బుల బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని, ఇలాంటి మెడికల్ క్యాంపు లను సద్వినియోగం చేసుకుని మంచి ఆరోగ్యం తో జీవించాలని తెలిపారు. ఇందులో జడ్జి మధు బాబు, ఏరియా హాస్పటల్ డాక్టర్ లు, నర్సులు పాల్గొన్నారు.

## చీడూరు లో పాఠశాలను ప్రారంభించాలి - బొరగం వెంకటలక్ష్మి



జీలుగుమిల్లి, సెప్టెంబర్-29, ప్రభాతావార్త: పోలవరం నిర్వాసిత గ్రామం అయిన చీడూరు లో పాఠశాలను తక్షణం ప్రాంభించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి అన్నారు. శనివారం ఆమె బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చాత్రాతి ప్రసాద్ తో కలసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ చీడూరు నుండి సుమారు పదిహేను మంది విద్యార్థులు ఆరు కిలోమీటర్లు దూరం ఉన్నా పి.నారాయణపురం పాఠశాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్ధులు పాఠశాలకు వెళ్ళాలంటే నెలకు ఒక్కో విద్యార్ధికి రూ.300/-లతో నిత్యం ఆటోలో వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. మరికొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంటున్నట్లు తెలిపారు. గ్రామంలో పాఠశాల పూర్తిగా నిర్మాణం అయిందని అన్నారు. పాఠశాల ప్రారంభం కాక పోవడం చుట్టు పరిసరాలు అడవిని తలపిస్తున్నాయని అన్నారు. పైగా విద్యార్డులు అంత కొండరెడ్ల గిరిజనులని తెలిపారు. తక్షణం పాఠశాలను ప్రారంభించి, ఉపాధ్యాయులను నియమించకపోతే గ్రామస్తులను సమీకరించి ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, మండల కార్యదర్శి రేపాక గోపాలం, నిర్వాసిత మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలి



పెనుమంత్ర, సెప్టెంబర్-30, ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆచంట నియోజకవర్గ పరిశీలుకరాలు, రాజమండ్రి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట నియోజకవర్గం పరిధిలోని ఆచంట పెనుగొండ పెనుమంత్ర మండలాల్లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామంలో, ఆచంట మండలం ఆచంటలో,పోడూరు మండలం పోడూరు గ్రామంలో, పెనుమంత్ర మండలం నెగ్గిపూడి గ్రామం నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచిత కార్పొరేట్ విద్య, ప్రజల వద్దకే కార్పొరేట్ వైద్యం అందించాలని దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందుకు నిదర్శనం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా నిలపటానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్ లోనే సీఎం వైయస్ జగన్ ఇంటింటా ఆరోగ్య సర్వే ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి ఇంట మెరుగైన వైద్యం అందించాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యం అని అన్నారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో నిపుణులైన వైద్యులచే అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు పంపిణీ చేస్తారని అన్నారు. నెగ్గిపూడి లో జరిగిన. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.ధనలక్ష్మి, ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి, పెనుగొండ ఏఎంసి ఛైర్మన్ వెలగల మిస్సమ్మ, జడ్పిటిసి గౌరీ సుభాషిని, వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్ దొర,కొవ్వూరి సీతా వెంకట నాగలక్ష్మి, ఉప సర్పంచ్ అల్లం బాలసాయిరెడ్డి, సత్తి విష్ణు రెడ్డి, పెనుగొండ నరసింహమూర్తి,ఎంపిటిసి పెనుగొండ లక్ష్మి,ఎంపీడీవో పి.పద్మజ, ఐసిడిఎస్ పిఓ కృష్ణకుమారి, వైద్యాధికారులు కార్తీక్, ప్రదీప్, సొసైటీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, రైతు నాయకులు సత్తి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది నారాయణ,చాందిని, జ్యోతి, ఆయా విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు పట్టణంలో ప్లాట్ఫారం రిక్షా స్టాండ్ ఏర్పాటు చేయాలి




నిడదవోలు సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) : నిడదవోలు పట్టణం ఎర్నగూడెం రోడ్డులో ప్లాట్ఫారం రిక్షా స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆదర్శ ప్లాట్ఫారం రిక్షా వర్కర్స్ యూనియన్ కార్మికులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా మార్కెట్ పై ఆధారపడి వివిధ వ్యాపార సరుకులను చేరవేసే ప్లాట్ఫారం రిక్షా కార్మికులకు నిలువ నీడ లేక ఎండలో జీవనాన్ని సాగిస్తున్నారని అన్నారు. వారి పట్ల అధికారులు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే రిక్షా స్టాండ్ ఏర్పాటు చేసి ఆ కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేటి మల్లేశ్వరరావు పిచ్చా సూర్య కిరణ్ సత్యనారాయణ బంకపల్లి నాగేశ్వరరావు లంకాడ గణపతి ప్రకాశం అడబాల రమణ వెంకట్రావు తోరం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## అందరికీ ఆరోగ్యాన్నించటమే లక్ష్యం



చాట్రాయి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్యం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. పేదలందరకూ వైద్య సేవలు అందాలని ఏ గ్రామంలో ఎవరు ఎటువంటి జబ్బులతో ఇబ్బంది పడుతున్నారు అని ముందుగానే వాలంటీర్ల ద్వారా తెలుసుకొని వారికి మెరుగైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్టు ఆయన వివరించారు. నిరుపేదలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి ఆరోగ్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూరుగు గూడెం సర్పంచ్ దేశిరెడ్డి హైమావతి, ఎంపీపీ లంకా నిర్మల, మండల వైసీపీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, ఎండిఓ మురళీమోహన్, ఎమ్మార్వో విశ్వనాథరావు, వైద్యాధికారి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసీపీ అధ్యక్షుడిగా మిద్దె బాలకృష్ణ



చాట్రాయి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : చాట్రాయి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మిద్దె బాలకృష్ణ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కూడా మిద్దె బాలకృష్ణ ఆ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై పార్టీకి సేవలందిస్తున్నారు. ఈసారి కూడా ఆయనకే మరో ఛాన్స్ ఇస్తూ పార్టీ పగ్గాలు అప్పజెప్పింది. ఈ సందర్భంగా బాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిందని పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయ పథాన నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ దేశ రెడ్డి రాఘవ రెడ్డికి తన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన వివరించారు.


## జగనన్న ఆరోగ్య సురక్షలో తొలిరోజు 26 గ్రామాల్లో 5,128 ఓపి నమోదు : డిఎంహెచ్వో శర్మిష్ట వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి రోజైన శనివారం మంచి స్పందన లభించిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.శర్మిష్ట తెలిపారు. తొలిరోజు 26 గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష లో శనివారం సాయంత్రం 5 గంటల వరకు 5 వేల 128 ఓపి నమోదయిందన్నారు. వీరిలో 2 వేల 100 మంది పురుషులు కాగా, 3 వేల 028 మంది మహిళలు అవుట్ పేషెంట్లుగా నమోదయ్యారు. తొలిరోజు నమోదైన వారిలో ఆరోగ్య పరీక్షల అనంతరం 144 మందికి మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేయడమైందన్నారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 743 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు. తొలిరోజు జగనన్న ఆరోగ్య సురక్షలో అత్యధికంగా దెందులూరు మండలంలో 460 ఓపి నమోదయిందన్నారు. కలిదిండి మండలంలో 41 ఓపి నమోదు కాగా ముదినేపల్లి మండలంలో 102, మండవల్లిలో 104, చింతలపూడిలో 105, పెదపాడులో 118, నిడమర్రులో 131, కుక్కునూరు 142, కామవరపుకోటలో 153, కొయ్యలగూడెంలో 161, ఉంగుటూరులో 172, ఏలూరులో 180, టి. నర్సాపురంలో 188, పెదవేగిలో 195, ద్వారకాతిరుమలలో 200, వేలేరుపాడులో 209, నూజివీడులో 212, జంగారెడ్డిగూడెం లో 219, పోలవరంలో 221, కైకలూరులో 231, భీమడోలులో 237, బుట్టాయిగూడెంలో 245, లింగపాలెంలో 247, చాట్రాయి 252, ముసునూరు మండలంలో 281 ఓపి నమోదైయిందన్నారు.

## కొబ్బరి దింపు కార్మికుని కుటుంబానికి సహాయం ఇస్తున్న మంత్రి.

అత్తిలి -సెప్టెంబర్ 30(ప్రభాత వార్త ): తణుకు పట్టణానికి చెందిన కొబ్బరి దింపు కార్మికుడు కొలుసు రాము కుటుంబానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు భీమా పరిహారంగా 5 లక్షలు కుటుంబ సభ్యులకు అందచేశారు . కొబ్బరి దింపు కార్మికుడు కొలుసు రాము ఇరవై రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ పై నుండి పడిపోయి హఠాన్మరణం చెందారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర మంత్రి వెంకట నాగేశ్వరరావు చొరవతో వైయస్ ఆర్ ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలు అందజేశారు. మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేలు చేతికి అందించి మిగిలిన 4,90,000 ఇరవై రోజుల లోపే ఆయన భార్య కొలుసు సత్యవతి ఖాతాలో జమ చేయించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు.

## వరాల వెంకన్నను దర్శించుకున్న భక్తులు



అత్తిలి - సెప్టెంబర్30 (ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల వరాల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేశారు. దూరప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్న సమారాదన జరిపారు. అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడవల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , తోమాల సేవ,విష్ణు సహస్ర నామ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు

## స్వచ్ఛతా హీ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : కమిషనర్ వెంకటకృష్ణ



ప్రభాతవార్త-ఏలూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని నగర కమిషనర్ సంక్రాంతి వెంకటేశ్వర తెలిపారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై కమిషనర్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీన గాంధీజీ 154వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఏఎన్ఆర్ స్టేడియంలో స్వచ్ఛత హే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ నగరం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేస్తూ సంపూర్ణ పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తామన్నారు. నగరంలోని ప్రతి పౌరుడు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సీనియర్ సిటిజన్స్ తన మన బేధం లేకుండా ఒక గంట పాటు శ్రమదానం కార్యక్రమం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పారిశుధ్యంపై అవగాహన, డ్రైనేజీల నిర్వహణ, చెత్త తొలగింపు, చెత్త నుండి సంపదను సృష్టించడం వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత అనేది మన జీవన శైలిలో భాగం కావాలన్నారు. గాంధీ జయంతి రోజు నిర్వహించే కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కమిషనర్ వెంకటకృష్ణ కోరారు.

## భక్తులతో పోటెత్తిన పారిజాతగిరి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో అయ్యప్ప, భవానీ దీక్షాధారులు పారిజాతగిరి దేవస్థానానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు కొత్త వెంకటసత్యనారాయణ (పొంగుటూరు), పోలిన శ్రీనివాస్ (జంగారెడ్డిగూడెం) కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. దాతలను అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు వేదాశీస్సులతో, స్వామివారి శేష వస్త్రాలతో, ప్రసాదాలతో సన్మానించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కంది బాలకృష్ణారెడ్డి, రెడ్డి రంగప్రసాద్, వాసవి సాయినగేష్ పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## పోషక అభియాన్ పథకం ఒక వరం

అత్తిలి-సెప్టెంబర్ 30( ప్రభాత వార్త):చిన్నారులకు పోషక అభియాన్ పథకం ఒక వరమని ఆరవల్లి అంగన్వాడీ కార్యకర్త ఉండ్రాజవరపు రాణి అన్నారు . ఆరవల్లి అంగన్వాడీ కేంద్రం లో పోషక మహోత్సవాలు ముగింపు సందర్భంగా సమావేశం నిర్వహించారు.సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం మాతా శిశు సంరక్షణకోసం కృషి చేస్తోందన్నారు .రక్త హీనత నివారణ కోసం సమతుల్యాహారం వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమం లో గర్భిణీలు , బాలింతలు పాల్గొన్నారు .

## పోలీసుస్టేషన్ కు విచారణ నిమిత్తం హాజరైన కొమ్మారెడ్డి పట్టాభి



అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త ):రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలకు గతంలో తణుకు పోలీస్ స్టేషన్లో వైసీపీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పట్టాభికి 41ఎ నోటీసు జారీ చేశారు. నోటీసుకు సమాధానం ఇవ్వకపోవడంతో పోలీసులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు పట్టాభి తణుకు పట్టణ పోలీసుల ముందు విచారణ హాజరయ్యారు. సుమారు గంటన్నర సేపు పోలీసులు పట్టాభిని విచారణ చేశారు. విచారణ అనంతరం పట్టాభి మీడియాతో మాట్లాడుతూ చట్టాన్ని న్యాయస్థానాలను గౌరవించే వ్యక్తిగా గతంలో తను పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసుకు సంబంధించి విచారణకు హాజరయ్యానని చెప్పారు. పోలీసులు విచారణలో తను ఎక్కడ ఇబ్బంది పెట్టలేదని, చట్ట ప్రకారం అడగవలసిన ప్రశ్నలు అడిగారని వాటికి సమాధానం ఇచ్చానని ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని పట్టాభి అన్నారు

## నేడే పుచ్చలపల్లి స్థూపావిష్కరణ

అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త ): వేల్పూరు వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘాన్ని స్థాపించిన పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప పోరాట యోధుడని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోవేల్పూరు సాలిపేటలో నూతనంగా నిర్మించిన పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య స్మారక స్థూపాన్ని ఆదివారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ఆవిష్కరిస్తారని తెలిపారు. సాలిపేటలో పార్వతి దేవి గుడి వద్ద సభ జరుగుతుందని వీరభద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. రవి. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి. జక్కం శెట్టి సత్యనారాయణ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఉపాధి కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో అన్నదానం

అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 382 వ రోజు కు చేరుకుంది.అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు తల్లిదండ్రులు ఆనాల ధర్మారావు,సూర్యవతి ల జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి ఛైర్మన్ పోలిశెట్టి చంటి, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్, కందుల చైతన్య,వర్రీ శ్రీను, గొనగాల సూర్యరాజు, చేకూరి రవి,కొరిపల్లి విజయకుమార్,కొత్తపల్లి సతీష్,తులసే చిరంజీవి, చిట్టాల పార్వతి, బడేటి సత్రామూర్తి,మన్యం దానయ్య , తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షకు సహకరించాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది పూర్తిగా సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి కోరారు. శనివారం జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయం వద్ద కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పురపాలక సంఘ పరిధిలోని రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అక్టోబరు 4న స్థానిక ఏలూరు రోడ్డులోని సెయింట్ జోసఫ్ స్కూలులో, 18న సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, కౌన్సిలర్లు అయినాల రమణమూర్తి, పిపిఎన్.చంద్రరావు, చిటికల అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఏఎంసీకి రూ.2.40కోట్లు మంజూరు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఈ ఏడాది రూ.2.40కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని ఏఎంసీ ఛైర్‌పర్సన్ జగ్గవరపు జానకీరెడ్డి తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని మార్కెట్ యార్డు వద్ద శనివారం ఆమె విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నిధులతో రూ.80లక్షలను జంగారెడ్డిగూడెం మార్కెట్ సబ్ యార్డును అభివృద్ధి పరుస్తున్నామన్నారు. కామవరపుకోట యార్డు వద్ద రూ.43లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు.నిమ్మకాయల షెడ్లను ఆధునీకరించామన్నారు. జంగారెడ్డిగూడెంలో ప్రస్తుతమున్న కార్యాలయ భవనాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడానికి నిర్ణయించామన్నారు. రాబోయే కాలంలో మార్కెట్ యార్డు పరిధిలోని రైతాంగానికి పుంత రోడ్లు అభివృద్ధికి ప్రత్యేకంగా గ్రాంట్లు మంజూరు చేయించామని సీఎం జగన్మోహన్‌రెడ్డిని కోరానని తెలిపారు.

## కొమ్మర లో నీటిసమస్య అధికం విడివాడ



జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం లో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు పాల్గొన్నారు. విడివాడ ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల్ని ముందుకు తీసుకువెళ్లి పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలు ప్రతి ఇంటికి తెలియజేశారు .ఆయన మాట్లాడుతూ కొమ్మర గ్రామంలో రోడ్లు సరిగా లేవని నీటి సమస్య ఎక్కువ ఉందని అన్నారు. సరైన పారిశుధ్య చర్యలు లేవని జనం వాపోయారు . అత్తిలి మండల అధ్యక్షులు దాసం ప్రసాద్, అత్తిలి మండల కమిటీ , అత్తిలి టౌన్ కమిటీ , కొమ్మర

## నేడే ధ్యానంపై శిక్షణ

అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త ):ఆదివారము అత్తిలి లో ధ్యానం పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ప్రతినిధులు దాసం ప్రసాద్ , మాణిక్యాలరావు తెలిపారు .దాసం వెంకట ప్రసాద్ ఇంటి వద్ద తణుకు సీనియర్ పిరమిడ్ మాస్టర్ పి. మణికుమార్ ధ్యానం పై శిక్షణ ఇస్తారని తెలిపారు. సోమవారం సీనియర్ పిరమిడ్ మాస్టర్ గీత ఇంటి వద్ద అఖండ ధ్యానం కార్యక్రమం నిర్వహిస్తామని ధ్యానులందరు ఈ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన దినోత్సవం




నల్లజర్ల ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ దూబచర్ల పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ నల్లజర్ల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని ఎలైట్ విద్యాసంస్థలు దూబచర్ల లో ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో కాలేజీ విద్యార్థులు 30 మంది రక్తదానం ఇచ్చారని క్యాంప్ ఆర్గనైజర్ అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, కోశాధికారి నెక్కంటి వెంకటేష్, ఎలైట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కె శ్రీలక్ష్మి, డైరెక్టర్ సుదర్శన్, దూబచర్ల గ్రామ సర్పంచ్ తాడిగడప బాలయ్య, సెక్రటరీ బి రత్నం, పార్డ్ ఇండియ నల్లజర్ల శాఖ అధ్యక్షులు ఎం.డి షరీఫ్, సోమిశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ని విడుదల చేయాలి తెలుగు మహిళా శ్రీ సంధ్య



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ నుండి తెలుగుదేశం పార్టీ మహిళా నాయక కార్యకర్తలు ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టించారు. అక్రమ కేసులనుండి వెంటనే విడుదల చేయాలని ఆ చిన్న తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధికి తిమ్మాపురం నుండి తెలుగుదేశం పార్టీ మహిళా నాయక కార్యకర్తలు పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చనలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ కార్యనిర్వహణ కార్యదర్శి పొనుకుమాటి శ్రీ సంధ్య తిమ్మాపురం గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ జన్మభూమి కమిటీ సభ్యురాలు కొత్తపల్లి విజయదుర్గ గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు తదితర మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లవరం లంక లో పోస్ట్ కార్డు ఉద్యమం



నరసాపురం ప్రభాతవార్త : దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి (సేవ్ డెమోక్రసీ, సేవ్ ఆంధ్రప్రదేశ్ ) అంటూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టు కార్డు ఉద్యమానికి పట్టణంలో, గ్రామాలలో పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు నుండి మంచి స్పందన వస్తుంది. ఈ ఉద్యమంలో భాగంగా మండలం లో మల్లవరం లంక గ్రామంలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు తంగెళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ కు పోస్ట్ కార్డులు తపాలా ద్వారా పంపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ నాగేశ్వరరావు, యాండ్ర బాలకృష్ణ, కౌరు ఏసురాజు, కవురు గోపాల్, గుత్తుల కాళిదాసు, యాండ్ర పెద్దిరాజు, గూడూరి లక్ష్మి, పాల పార్వతి, పితాని జ్ఞానేశ్వరి, బొక్క విజయలక్ష్మి, కడలి లక్ష్మి, గూడూరి రేఖ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అనంతబాబును పదవి నుండి తొలగించాలి



కైకలూరు సెప్టెంబర్ 30 (ప్రబాతవార్త) : దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబును పదవి నుంచి తొలగించి,కఠినంగా శిక్షించాలని కైకలూరు నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆటపాకలోని కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి యస్.సి సెల్ ఆధ్వర్యంలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దిష్టి బొమ్మను తగలబెట్టి అనంతబాబు ని పదవి నుంచి తొలగించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ నాయకులు యాళ్ళ కృపారావు, ఈదా వెంకటస్వామి, చాబత్తిన విజయ్,మండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ),కురేళ్ళ ఏడుకొండలు, కురేళ్ళ ఇస్సాకు, వీరాబత్తిన సుధ,కూర్మ నవీన్,పళ్ళెం ఏడుకొండలు,గాలి ప్రసాద్,మండల తెలుగుమహిళా కార్యదర్శి శీలం కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## 13 శక్తి కేంద్రాలు 50 పోలింగ్ బూతులు పూర్తి



లింగపాలెం ప్రభాతవార్తసెప్టెంబర్ 30 : భారతీయ జనతా పార్టీ రథసారధి శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుమేరకు ప్రవసయోజన లో భాగంగా ఈరోజు మన లింగపాలెం మండలం మట్టంగూడెం గ్రామానికిమొదటిసారిగా వచ్చిన భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఇన్చార్జి ఏపీ ఆర్ చౌదరి కి ఏలూరుజిల్లా అధ్యక్షులు గా సేకరించిన మొదటిసారిగా లింగపాలెం మండలానికి వచ్చిన చౌటుపల్లి విక్రమ్ కిషోర్ గారు కి ఇరువురికి ఘనంగా స్వాగతం పలకడమైనది లింగపాలెం మండలం లో 13 శక్తి కేంద్రాలు పూర్తి చేయడమైనది 50 పోలింగ్ బూత్ లో గాను 50పోలింగ్ బూత్ లు పూర్తి చేయటమైనది దీనికి సంబంధించి న పత్రాలు జిల్లా ఇంచార్జి ఏపీఎస్ చౌదరి గారికి అందజేయడం అయినది ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల ఇంచార్జి యాంజిలో దిడ్ల జిల్లాకిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాయకుల చక్రధర్ రావు గారు లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు తాతనసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలందరూ ఐక్యంగా ఉండాలి



జీలుగుమిల్లి, సెప్టెంబర్-30, ప్రభాతవార్త: ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అందరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం సమాజాన్ని అనేక వర్గాలగా విభజించిందని అన్నారు. ఇది నేటి సమాజంపై ప్రభావం చూపిస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు వారి వారి హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పరిస్థితి ఎలా ఉండేదో గుర్తు చేసుకోవాలని అన్నారు. చదువు ద్వారా సంస్కారం కలిగి విచక్షణ జ్ఞానం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు వర్గాలుగా కాకుండా కలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్, బొగ్గవరపు బాబురావు, ఉమ్మడి పశ్చిమగోదావరి ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ చాగంటి సంజీవరావు, కెవిపిఎస్ నాయకులు అందుగుల ఫ్రాన్సిస్, నక్క శ్రీను, స్థానిక అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తలారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యం జగనన్న లక్ష్యం



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 30: అందరికీ ఆరోగ్యం జగనన్న లక్ష్యమని, ఈ లక్ష్య సాధన కోసమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ వైద్య శిబిరం నిర్వహణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రెండు పీహెచ్సీలో ఎక్విప్మెంట్లతో ప్రారంభించి రోగులకు పరీక్షలు నిర్వ హించి పరిశీలించారు అనంతరం గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే ఎలిజా దృష్టికి తీసుకెళ్లారు సమస్యలను పరిష్కరించాలని సెక్రెటరీకి సూచించారు ఈ కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక అధికారి జై ప్రకాష్ మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు సర్పంచ్ గుర్రం కృష్ణకుమారి జడ్పీటిసి వడ్లని హరినాథరాజు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ బాబు తాసిల్దార్ మురళీకృష్ణ ఎంపీడీవో ఆశీర్వాదం గోకవరం పీహెచ్సీవైదాధికారి కృష్ణ కిషోర్ లింగపాలెం పీహెచ్సీ వైద్యాధికారిని సంధ్యారాణి లింగపాలెం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కొటారి మోహన్రావు వైసిపి సీనియర్ నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు నాయకులు కొత్తపల్లి సచివాలయం కన్వీనర్ పొనగంటి గణేష్ గుర్రాల సత్యనారాయణ మందడపు నరసింహారావు ముత్యాల రాధాకృష్ణ మందపాటి కృష్ణ కేగోకవరం సూపర్వైజర్ అబ్రహార్ హుస్సేన్ కటికం నేని రఘు పి హెచ్ గ్రామస్తులు పాల్గొన్నారు సి సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం...



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్30.... కమిషనరేట్ ఆఫ్ కాలేజీ యూత్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాలను అనుసరించి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు మరియు విద్యార్థులు హరితహారం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి కళాశాల ప్రాంగణాన్ని మరియు తరగతి గదులను శుభ్రం చేశారు అదేవిధంగా ప్రతి నాలుగవ శనివారం కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు పరిశుభ్రతకు తమ వంతు కృషిని అందజేస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు కార్యక్రమంలో ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితర విద్యార్థులందరూ పాల్గొని శుభ్రపరచడం జరిగింది

## గ్రామాలు ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు పాత్ర వెలకట్టలేనిది



గణపవరం ప్రభాతవార్త సెప్టెంబరు30: గ్రామాలు, వార్డులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు పాత్ర వెలకట్టలేనిదనిపశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.కాఫీ విత్ క్లాప్ మిత్రాస్ కార్యక్రంలో పాల్గొన్నారు. శనివారం గణపవరం గ్రామ పంచాయతీ వద్ద కాఫీ విత్ క్లాప్ మిత్రాస్ (పారిశుద్ధ్య కార్మికులు) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో జిల్లా కలెక్టరు కాసేపు ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, జ్ఞాపిక, శానిటేషన్ కిట్లు, శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టరు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం క్రింద జిల్లా వ్యాప్తంగా డస్ట్ బిన్లు ప్రతి కుటుంబం ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మరుగు దొడ్లు, తడి చెత్త, పొడి చెత్త, మురుగు నీటి నిర్వహణ మొదలైన అంశాలను ఎప్పటి కప్పుడు పరిశీలనచేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లికార్జునరావు, సిపివో బి.శ్రీనివాసరావు, తహశీల్దార్ పి.లక్ష్మి, యంపిడివో జి.జ్యోతిర్మయి, గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ దండు వెంకటరామరాజు, మండల కన్వీనర్ దండు రాము, కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రేడ్1 డి ఎస్ ఆర్ ప్రసాద్, సచివాలయం, ఐసిడియస్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాపా ఆధ్వర్యంలో మోత మోగిద్దాం



నూజివీడు, సెప్టెంబరు30 ప్రభాతవార్త: నూజివీడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఏ.ఎం.సి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కీ వ్యతిరేకంగా పార్టీ పిలుపు మేరకు మోత మోగ్గిద్దం కార్యక్రమమునకు నూజివీడు ఎన్టీఆర్ భవన్ లో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి నల్ల రిబ్బన్ లు ధరించి విజిల్ వేసి, బండి హరాన్ లు మ్రోగించి నిరసన తెలియజేశారు . కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొల్లులో మోత మోగించిన దేశం శ్రేణులు



అత్తిలి -సెప్టెంబర్ 30( ప్రభాత వార్త) మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అద్వర్యం.లో కొవ్వొత్తిలతో ప్రదర్శన నిర్వహించారు .చేతిలో కొవ్వొత్తిలతో పాటు విజిల్ తో శబ్దం చేస్తూ ప్రదర్శన చేసారు .వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు .బాబు తో తాము అంటూ నినాదాలు ఇచ్చారు .ఎఎంసి మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి , దాసం బాబ్జి , అనాల ఆదినారాయణ , పోలిశెట్టి రంగారావు , బోడపాటి సూర్యచంద్రరావు , ఆల్తి సత్యనారాయణ , చేకూరి చేకూరి , బలుసువెంకటేశ్వరరావు , వర్రీ శ్రీను , కొరిపల్లి ప్రసాద్ , హరి తదితరులు పాల్గొన్నారు .
%శ21:33, 30/09/2023ర ఋఉతీష్ఠు దీబతీశ%:

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బైక్ ర్యాలీ



చాట్రాయి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన చాట్రాయిలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి ఆధ్వర్యంలో చాట్రాయిలో భారీగా ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన వైసీపీ ప్రభుత్వం పై మందపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు పుల్లారావు, గోగుల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొని చంద్రబాబు జిందాబాద్, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. మండలంలోని చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చనుబండ సెంటర్లో భారీ ఎత్తున నినాదాలు చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని ఆరుగొలను పేట,జనార్ధన వరం గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేస్తూ కంచాలు గరిటలు తో మోత పుట్టించారు. ఈ కార్యక్రమంలో ఆరుగొలను పేట మాజీ సర్పంచ్ ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ పానుగళ్ళ కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా అక్టోబరు 1,2 తేదీల్లో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ: డిఆర్డిఏ పిడి



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ పెన్షన్ కానుక అక్టోబర్ నెల 2,80,413 మందికి రూ.77.83 కోట్లు విడుదల చేశారని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఆర్.విజయరాజు శనివారం తెలిపారు. జిల్లాలో అక్టోబరు 1వ తేదీ ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి పెన్షన్లు పంపిణీ ప్రారంభం అవుతాయని ఆయన తెలియజేశారు. ఆక్టోబర్ 1వ తేదీ ఆదివారం, 2వ తేదీ సోమవారం గాంధీ జయంతి వరుస సెలవు దినములు అయినప్పటికి యధావిధిగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా జిల్లాలో పింఛను పంపిణీ జరుగుతుందన్నారు.

## వైసీపీ పట్టణాధ్యక్షుడిగా అచ్యుతరామయ్య

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ అధ్యక్షుడిగా నియమింపబడిన కౌన్సిలర్ చిటికెల అచ్యుతరామయ్య (అచ్చిరాజు)ను శనివారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరం వద్ద పురపాలక సంఘం పాలకవర్గం, వైసీపీ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రెసిడెంట్ అచ్చిరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో వైసీపీ పార్టీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి, పార్టీ అధికారంలోకి రావడానికి, జగన్ తిరిగి సీఎం కావడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. అచ్చిరాజును పలువురు కౌన్సిలర్లు సత్కరించారు.

## జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ పోటీలో పాల్గొన్న మరియా జోషిను, వ్యాస రచనలో రాష్ట్ర స్థాయిలో 15 వేల రూపాయలు నగదు బహుమతి అందుకున్న తరుణ్, చరణ్, మహేష్ లను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు. శనివారపుపేట జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. విజేతలతో ముచ్చటించి వారిలో మరింత స్ఫూర్తిని కలెక్టర్ నింపారు. జిల్లా స్థాయిలో ఆరోగ్య శాఖ నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రధమ బహుమతి అందుకున్న వైష్ణవి, తనూషలను కలెక్టర్ అభినందించారు. డ్రాయింగ్ పోటీల్లో విశేష ప్రతిభను కనపరుస్తున్న ఎతికరిమి ప్రత్యూషలను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు జి.ప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, ఇర్షద్ అహ్మద్, ఉమామహేశ్వరీ, జయసుభ, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలు ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చు.




ఆగిరిపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త. : స్త్రీనిధి రుణాలు అక్టోబర్ నెల నుంచి ఏటీఎం మిషన్లో ఆన్లైన్లో గూగుల్ పే ఫోన్ పే టీఎం పేటి ఏటీఎం ద్వారా ఆన్లైన్లో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా స్త్రీనిధి ఏజిఎం శశి కుమార్ తెలియజేశారు. శనివారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పదం కార్యాలయంలో ఎంఎంఎస్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీవోల పనితీరును గురించి తెలుసుకున్నారు. ప్రతినెల తమ పరిధిలో ఉన్న ఎస్సిహెచ్ గ్రూపుల అన్ని బ్యాంకులో కట్టించి , ధృవీకరణ చేయాలన్నారు. బీసీలు వద్ద నగదు కట్టించినట్టయితే వీఓ ఐలపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బొలగాని రామ కృష్ణ ఏంస్ కోశాధికారి మున్సీ,సిసిలు, విఓ లు వివో ఏ తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు పట్టణ అభివృద్ధికి రూ 375 కోట్లు ఖర్చు చేశాం. మున్సిపల్ చైర్మన్ - భూపతి ఆదినారాయణ.



నిడదవోలు సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) : నిడదవోలు పట్టణ అభివృద్ధికి తమ కౌన్సిల్ 375.71 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా తమ ప్రభుత్వం నిడదవోలు పట్టణ పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 221 కోట్ల రూపాయలు ప్రజలకు వివిధ పథకాల ద్వారా అందజేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం సుమారు రూ 600 కోట్లు పట్టణ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో సుమారు 6.53 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు 63 లక్షల రూపాయలతో పార్కుల అభివృద్ధి 10.50 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి 6.24 కోట్ల రూపాయలతో డ్రైనేజీల క్రమబద్ధీకరణ తాగునీటి సరఫరాకు 2.23 కోట్ల రూపాయలు పట్టణంలో సుందరీ కరణ లైటింగ్ ఏర్పాటు నిర్వహణకు 67.28 లక్షలు చిన కాశీ రేవులో బ్రిడ్జి నిర్మాణానికి 4.65 కోట్ల రూపాయలు నాడు -నేడు ఫస్ట్ పేజ్ లో పాఠశాలల అభివృద్ధికి 2. 21 కోట్ల రూపాయలు సెకండ్ పేజీలో 5.91 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ఫర్నిచర్ సాంకేతిక పరికరాల కొనుగోలుకు 7.45 లక్షలు అర్బన్ హెల్త్ సెంటర్ అభివృద్ధికి 1.1 కోట్లు నిడదవోలు పట్టడానికి గోదావరి జలాలను అందించేందుకు గాను 58.9 కోట్లతో పనులు వివిధ దశలలో ఉన్నాయని ఆయన తెలిపారు. మాలకోడు అభివృద్ధి జగనన్న కాలనీలలో మంచినీటి సరఫరా రోడ్ల అభివృద్ధి డంపింగ్ యార్డ్ అభివృద్ధి తదితర పనులు సంబంధించి వివిధ రూపాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## నవుడూరు సెంటర్లో మోత మోగిద్దాం



వీరవాసరం, ప్రభాతవార్త ,సెప్టెంబర్ 30: టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు కు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శనివారం రాత్రి మండలంలోని నవుడూరు సెంటర్లో మ్షెత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ప్లేటు గరిటతోనూ, మోటార్ సైకిల్ విజిల్స్ తోను ఐదు నిమిషాలు మ్షెత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కౌరు శివకృష్ణ, బొల్లంపల్లి ప్రసాదు, పాలా రామచంద్రుడు, పితానికోటి, యరకరాజు శ్రీనివాసరాజు, కౌరు వెంకటేశ్వరరావు, కౌరు సత్యనారాయణ, మైగాపుల నాయుడు, వాసంశెట్టి తాతారావు,కోడి తాతారావు, సంబలదీవి కనకం, బొట్టా చంద్ర రావు, మామిడిశెట్టి రామకృష్ణ,అడబాల రవి, యలబండి వెంకటేశ్వరరావు, లింగం వెంకట్రావు, గెద్దాడ మందులు, గెద్దాడ గోవిందరావు, అయినపూడి జయరావు, దిగమర్తి సత్యనారాయణ, వీరవల్లి దామోదరం, కడల్ నాని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించండి :

### -ఏలూరు డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ప్రశాంతి




ప్రభాతవార్త-ఏలూరు :రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇందులో భాగంగా రోడ్డుపై ఇసుకతో నింపిన డ్రమ్ములను పెట్టి వేగాన్ని నిరోధించాలని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఏలూరులోని డిఎస్పీ కార్యాలయాన్ని ఎస్పి ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని కేసుల స్థితిగతులు, దర్యాప్తుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నివారణకు బ్లాక్ స్పాట్ లలో, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వాహనాలపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని తద్వారా మరణాల రేటు దాదాపుగా తగ్గుతాయని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో నేరాలు అదుపునకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు సబ్ డివిజన్ లో ఉన్న గత 4 సంవత్సరాల పెండింగ్ కేసుల క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపులు, ఎస్సి, ఎస్టీ, పోక్సో యాక్ట్ కేసులలో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన పలు సూచనలు సలహాలు అందించారు. పోలీస్ అధికారులు ఉద్యోగ నిర్వహణలో అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటు సారాయి, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. దొంగతనం జరిగిన కేసులలో రికవరీ, ముద్దాయిల అరెస్ట్, దర్యాప్తును పరిశీలించి, త్వరితగతిన బృందాలతో చేధించాలని ఆదేశించారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ లు, సస్పెక్ట్ లు మరియు పాత నేరస్తుల పై నిఘా పెంచాలని చెప్పారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాసులును ఎస్పీ ఆదేశించారు. ముందుగా ఎస్పీ ప్రశాంతి సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి డిఎస్పీ కార్యాలయంలో ఉన్న చుట్టుపక్కల ప్రక్కల పరిసరాలు పరిశీలించి పచ్చదనం పెంచాలని సూచించారు.

## కైకలూరులో వారాహి విజయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



కైకలూరు సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అక్టోబర్ 5వ తేదీన కైకలూరు నియోజకవర్గం రానున్న సందర్భంగా శనివారం కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు కొల్లి వరప్రసాద్ (బాబి) ఆధ్వర్యంలో వారాహి విజయయాత్ర పోస్టర్ ను కాకినాడ జనసేన పార్టీ ఇంచార్జ్, కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముత్తా శశిధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదీన కైకలూరు నియోజకవర్గంలో జరగనున్న వారాహి విజయ యాత్రలో జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పాస్టర్ ను ఆవిష్కరించి జై జనసేన, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు తోట లక్ష్మి, సొంటి రాజేశ్వరి, మైగాపుల రామాంజనేయులు, కడిమి శివ బాబు, దుర్గం శ్రీనివాస్, తోట కార్తికేయ, బావి శెట్టి మణికంఠ, ముత్యాల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల యంత్రాలకు ఆక్సెప్టెన్స్ పరీక్షలు నిర్వహించండి : వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాకు అందిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిపాట్ లను అక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఈవిఎం గోదాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకు కేటాయించిన 5560 బ్యాలెట్ యూనిట్లు, 4340 కంట్రోల్ యూనిట్లు, 5210 వివిపాట్ యంత్రాల పనితీరును అక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ పద్ధతిలో స్కానింగ్ విధానం ద్వారా పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతంలో జిల్లాకు కేటాయించిన 10 వేల 564 ఈవిఎం మిషన్లను దశల వారీగా హైదరాబాద్ లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా జిల్లాకు అందించిన ఈ వి ఎం యంత్రాల స్కానింగ్ అనంతరం ఫస్ట్ లెవెల్ చెకింగ్ పనులను అక్టోబర్, 16వ తేదీ నుండి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ విధానాన్ని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థకు చెందిన ఇంజినీర్లు మోనిష్, హర్షవర్ధన్ లు సిబ్బందికి తెలియజేసారు. కలెక్టర్ వెంట బిజెపికి చెందిన నెరుసు నెలరాజా, బిఎస్పి పార్టీకి చెందిన సిర్రా భారత్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ చల్లన్న దొర, ప్రభృతులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ ఆరోగ్యం పివిఎల్ నరసింహారాజు



కాళ్ల, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం మెరుగ్గా ఉచిత వైద్యం, ఆరోగ్య పరీక్షలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమ, లో ని వైసిపి ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పి. వి. ఎల్. నరసింహరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పివిఆర్ నరసింహారాజు మాట్లాడుతూజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజులపాటు జరుగుతుందన్నారు. వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ రాజు (వాసు) మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఇంటికి మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా ఆరోగ్య సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు మాట్లాడుతూప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఎంపీపీ పి. శిరీషవిశ్వనాధ రాజు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి ఎటువంటి సర్వీస్ ఛార్జీ లేకుండా 7 రకాల వైద్య పరీక్షలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను టెస్ట్ చేసి ఆరోగ్యశ్రీ ఆప్ ద్వారా మ్యాపింగ్ చేస్తారన్నారు. టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో వైద్య సేవలను అందిస్తారన్నారు.

# అందానికి కొబ్బరి పాలు



నోరూరించే వంటకాల తయారీలోనే కాదు.. సౌందర్య సంరక్షణలో కూడా కొబ్బరిపాలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. అదెలా అనుకుంటున్నారా? అయితే కొబ్బరి పాలను ఎలా ఉపయోగిస్తే సౌందర్యపరమైన ప్రయోజనాలు సొంతమవుతాయో తెలుసుకుందాం ..

కొబ్బరిపాలలో విటమిన్ ఎ,సి, క్యాల్షియం, ఐరన్, **సహజ ప్రొటీన్స్..** ఇలా ఎన్నో పోషకాలు ఉండటం వల్ల వీటిని సౌందర్య సంరక్షణకు నిస్సందేహంగా ఉపయోగించవచ్చు.

**స్క్రబ్‌లా..!** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడానికి మన స్క్రబ్‌ను ఉపయోగిస్తాం. కొబ్బరిపాలను ఉపయోగించి కూడా చాలా చక్కని స్క్రబ్‌ను తయారుచేసుకోవచ్చు. దీనికోసం మనం చేయాల్సిందల్లా కొద్దిగా కొబ్బరిపాలు తీసుకుని అందులో తగినన్ని ఓట్స్ వేసి 10 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని మెత్తగా చేసుకుని స్క్రబ్‌లా ఉపయోగించుకోవచ్చు. దీన్ని శరీరానికి, ముఖానికి కూడా అప్లై చేసుకోవచ్చు. మృతకణాలను తొలగించడమే కాకుండా చర్మం ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది.

**సహజ మాయిశ్చరైజర్‌గా..** పొడిచర్మం సమస్యతో బాధపడుతున్న వారికి కొబ్బరిపాలు చాలా చక్కని పరిష్కారం. వీటిని నేరుగా చర్మానికి అప్లై చేసి గుండ్రంగా మసాజ్ చేస్తూ 30 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసేసుకుంటే సరి. మృదువైన, మెత్తని చర్మం మీ సొంతం అవుతుంది.

**స్నానానికి కూడా..** స్నానానికి ఉపయోగించే గోరువెచ్చని నీటిలో ఒక కప్పు కొబ్బరిపాలు, కప్పు గులాబీపూల రేకలు, అరకప్పు రోజ్‌వాటర్ కలపాలి. 15 నిమిషాల తర్వాత ఆ నీటితో స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి తేమ అంది పొడిబారిన చర్మం సమస్య నుంచి క్రమంగా బయటపడచ్చు.

**చర్మం ప్రకాశవంతంగా మారడానికి...** కొబ్బరిపాలలో కొద్దిగా తేనె, కొన్ని కుంకుమపువ్వు రేకలు, చందనం పౌడర్ కలపాలి. ఇవన్నీ బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మానికి అవసరమయ్యే పోషణ, తేమ అంది మరింత ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ❑



# రైల్వే బోర్డుకు తొలి మహిళా సిఇఒ

మన దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. దేశంలో ఏ మూల నుంచి ఏ మూలకు ప్రయాణించాలన్నా ఎక్కువ మంది ప్రయాణికులు ఎంచుకునేది రైళ్లనే! సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ వ్యవస్థ బోర్డును 1905లో ఏర్పాటు చేశారు. ఇలా సుమారు 118 ఏళ్ల క్రితం నెలకొల్పిన ఈ బోర్డుకు ఇన్నాళ్లూ పురుషులే నేతృత్వం వహిస్తూ వచ్చారు. కానీ తొలిసారి ఈ బాధ్యతల్ని ఓ మహిళ చేతిలో పెట్టి రైల్వే శాఖ. 1988 బ్యాచ్‌కు చెందిన ఐఆర్‌టిఎస్ ఆఫీసర్ అయిన జయా వర్మ సిన్హా భారతీయ రైల్వే బోర్డుకు సిఇఒ, ఛైర్‌పర్సన్‌గా తాజాగా విధుల్లో చేరారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారామె. సుమారు ఏడాది పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఆమె. తన మూడు దశాబ్దాల రైల్వే కెరీర్‌లో భాగంగా రైల్వే శాఖ తీసుకున్న పలు నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు. మరి, లక్షల మంది ఉద్యోగులున్న ఈ అతి పెద్ద వ్యవస్థకు తొలి మహిళా బాస్‌గా బాధ్యతలందుకున్న జయ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బ్రిటిష్ పరిపాలన కాలంలోనే (1853) మన దేశంలో రైళ్లకు అంకుర్పారణ జరిగింది. 1905లోరైల్వే బోర్డు ఏర్పాటైన దగ్గర్నుంచి ఈ బోర్డు సిఇఒ బాధ్యతల్ని పురుషులే నిర్వర్తిస్తూ వచ్చారు. కానీ తాజాగా ఈ పదవిలో జయా వర్మను నియమించింది రైల్వే శాఖ. తద్వారా 118 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ బోర్డు సిఇఒ. ఛైర్‌పర్సన్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్రకెక్కారామె.

**35 ఏళ్ల సర్వీసులో....**

అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తిచేసిన జయ.. 1988లో భారతీయ రైల్వే శాఖలో చేరారు. తొలి పోస్టింగ్‌లో భాగంగా 'ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్'లో చేరిన ఆమె. తన 35 ఏళ్ల సుదీర్ఘ సర్వీస్‌లో ఉత్తర, ఆగ్నేయ, తూర్పు రైల్వే జోన్లలో పనిచేశారు. ఈ క్రమంలో ఆపరేషన్స్, కమర్షియల్, ఐటి, విజిలెన్స్ వంటి వివిధ శాఖల్లో విధులు నిర్వర్తించారు. ఆగ్నేయ రైల్వే జోన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా బాధ్యతలందుకున్న తొలి మహిళగా ఘనత సాధించారు. ఆపై ఉత్తర రైల్వే జోన్‌లోనూ ఇదే హోదాలో పనిచేసిన జయ.. తూర్పు రైల్వే జోన్‌కు డివిజనల్ రైల్వే మేనేజర్‌గానూ వ్యవహరించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని భారత హైకమిషన్‌లోరైల్వే సలహాదారుగా నాలుగేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ఆమె.. ఈ క్రమంలోనే కోల్‌కతా-ఢాకాను కలుపుతూ అంతర్జాతీయ ప్యాసింజర్ రైలు 'మైత్రి ఎక్స్‌ప్రెస్'ను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.

**లక్షల మంది ఉద్యోగులకు బాస్ !**

ప్రస్తుతం రైల్వే బోర్డు ఆపరేషన్స్-బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగం సభ్యురాలిగా ఉన్న జయ ఇటీవలే 'బాలాసోర్ రైలు ప్రమాదం' జరిగిన సమయంలో మరోసారి వార్తల్లోకెక్కారు. 'కాంప్లెక్స్ సిగ్నలింగ్ వ్యవస్థ'లో లోపం కారణంగానే ఈ పెనుప్రమాదం జరిగినట్లు, దాని గురించి సునిశితంగా వివరించారామె. ఇలా తన మూడున్నర దశాబ్దాల రైల్వే కెరీర్‌లో అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో విస్తృత అనుభవం గడించిన జయ.. వార్షిక సరుకు రవాణాలో భారతీయ రైల్వే 1.5 బిలియన్ల మార్కును దాటడంలో ముఖ్య భూమిక పోషించారు. ఇక తాజాగా ఆమెను ఈ బోర్డు సిఇఒ, ఛైర్‌పర్సన్‌గా నియమించింది రైల్వే శాఖ. ఇప్పటిదాకా ఈ పదవిలో ఉన్న అనిల్‌కుమార్ లహోటీ ఆగస్టు 31తో పదవీ విరమణ చేయడంతో.. సెప్టెంబరు 1 నుంచే ఈ పగ్గాలు అందుకున్నారామె. తద్వారా సుమారు 13.8 లక్షల మంది ఉద్యోగులున్న ఈ అతిపెద్ద సంస్థను ముందుండి నడిపించనున్నారు. 2024 ఆగస్టు 31 వరకు ఈ పదవిలో కొనసాగనున్న జయ. ఈ క్రమంలో రైల్వే ప్రయాణ సేవలు, సరుకు రవాణా సేవల్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారు. నిజానికి ఈ ఏడాది సెప్టెంబరు 30తోనే ఆమె పదవీ కాలం ముగియనుంది. కాగా, అక్టోబరు 1న తిరిగి ఉద్యోగంలో చేరి.. తన తాజా పదవిలో కొనసాగనున్నారీ మహిళా బాస్. ❑






# 'అతి' మంచిది కాదు !

'కంగారు' మనలో చాలా మందికి మామూలే. చిన్న చిన్న విషయాలకీ నాలుగైదు సార్లు ఆలోచించి కానీ నిర్ణయం తీసుకోం. రేపు ఇంటర్వ్యూ ఉంది! ఏం ప్రశ్నలు అడుగుతారో అని కంగారు. దీంతో తెగ చదివేస్తున్నారనుకోండి ఫర్లేదు. అలాకాక 'కచ్చితంగా రాదు' అని ముందే ఒత్తిడి, ఆందోళనలకు గురవుతున్నానుకోండి. అది మాత్రం ఇబ్బందే! ఇదే కాదు ప్రతి దానిలోనూ ఆలోచన శ్రుతి మించుతోంటే ప్రమాదమంటున్నారు నిపుణులు.

- రేపు ఏమవుతుందోనన్న ఆలోచన సహజంగా ఎక్కువయ్యేది రాత్రుళ్లే. రాత్రి సమయంలో మెదడులో తార్కికంగా పనిచేసే భాగం విశ్రాంతిలోకి వెళుతుంది. దీంతో భావోద్వేగాలు మన ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. కాబట్టి, భవిష్యత్ గురించి ఆలోచించడానికి అది సరైన సమయం కాదు. రేపు ఏమవుతుందోనన్న ఆలోచనను ఆ సమయంలో దరి చేరనివ్వ కండి. తొందరపడి నిర్ణయాలనూ తీసుకోకండి. ఉదయానికి వాటిని వాయిదా వేయడం మంచిది.
- మీకంటే చిన్నపిల్లలు రేపు పరీక్ష ఉందనో, పాఠం సరిగా చదవలేదనో కంగారు పడుతున్నారనుకోండి. ఏం చేస్తారు? ఫలానా విధంగా చదవమనో, మరోటో సలహానిచ్చి సర్ది చెబుతారు. అవునా! మీరేదైనా విషయంలో భయపడుతోంటే మీకు మీరూ అలాగే చెప్పుకోవాలి. ముందు ఎవరు ఏమనుకుంటారోనన్న భావనను పక్కన పెట్టండి, మీరెంత వరకూ కృషి చేశారన్న దానిపైనే దృష్టిపెట్టండి.

**గత వైఫల్యాలు..** ప్రతిదాన్నీ ప్రతికూల కోణంలో చూసేలా చేస్తాయి. నిజమే ఒకదాని తర్వాత ఒకటి వైఫల్యం ఎదురవుతోంటే మనసు గాయపడటం మామూలే కానీ ఎప్పుడైనా ఆలోచించారా? ఈ భయమే మిమ్మల్ని అటు వైపు నెడుతోందేమోనని! ఈసారి తప్పిదాలను తలచుకోక.. భవిష్యత్‌లో ఎలా చేస్తే విజయం సాధించవచ్చు అన్న దిశగా ఆలోచించండి. ఇవి మీలో సానుకూలతను నింపడంలో సాయం చేస్తాయి.

**కొంచెం తోడ్పాటు సానుభూతి..** ఇవి నిరాశ నిస్పృహాలు, ఒత్తిడి నుంచి బయటపడేసే మార్గాలు. అందుకే వాటిని అందించే వ్యక్తుల కోసం చూడండి. సమస్యను పూర్తిగా వినేవాళ్లు దొరికినా మనసులో భారం తగ్గుతుంది. వాళ్ల నుంచి సలహాలు అందడమే కాదు. మనసూ కొత్త దిశగా ఆలోచిస్తుంది. ❑

# అందరి గురించి ప్రార్థిద్దాం

'నేను ఏకాకిని, బాధపడువాడను నా వైపు తిరిగి నన్ను కరుణింపుము, నా హృదయవేదనలు అతివిస్తారములు ఇక్కట్టులో నుండి నన్ను విడిపింపుము...నా బాధను నా వేదనలు అతివిస్తారములు' (కీర్తన 25:16,17,18). దావీదు తన బాధలను, కష్టాలను, వేదనలు దేవుడికే చెప్పుకున్నాడు. దావీదు యుద్ధాల్లో నేర్పరి. ఎన్నో యుద్ధాలు చేసి, చాలామందిని హతమార్చాడు. అయినా కూడా తన శత్రువుల విషయంలో దావీదు పగతీర్చుకోలేదు కానీ, వారిని శిక్షించమని దేవుడికి విన్నవించుకున్నాడు. నిజమే దేవుడిపై అపారమైన విశ్వాసం ఉన్నవారు తమను ద్వేషించేవారిపట్ల దయ చూపిస్తారు. క్షమిస్తారు. వారివిషయంలో దేవుడే తమకు న్యాయం చేయాలని ఆశిస్తారు. మన అనుదినజీవితంలో ఎంతోమంది మనల్ని ద్వేషిస్తుంటారు. ఎందుకంటే మన భక్తి, విశ్వాసం చాలావిషయాల్లో రాజీపడకుండా నమ్మకంగా జీవించాలని ప్రేరేపిస్తుంటుంది. తద్వారా మనకు తెలియకుండానే శత్రువులు పెరిగిపోతుంటారు.



అయితే ఇది అన్నివేళలో ఒకేలా ఉండదు. కొన్నిసార్లు మన ప్రవర్తన కూడా సరిగ్గా ఉండని కారణంతో కూడా శత్రువులు పోగైపోతుంటారు. ఎందుకంటే 'ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వానికి మిత్రులుగా చేయును' (సామె 16:7). మన ప్రవర్తన దేవునిపట్ల యదార్థంగా ఉన్నప్పుడు తప్పకుండా మన శత్రువులను మనకు మిత్రులుగా చేస్తాడు. అలాగని మనం ఎవరినీ ద్వేషించకూడదు. మనల్ని శత్రువులుగా భావించేవారు రక్షించబడాలని బహుశా వారిగురించి ప్రార్థించాల్సిన అవసరం ఉందేమో! అందుకే వారిని మనకు వ్యతిరేకంగా చేస్తుంటాడు. అయితే దావీదులా మనం కూడా ప్రతివిషయంలో దేవుడికే విన్నవించుకోవడం అన్నింటికంటే శ్రేష్టమైనది. దావీదు ప్రాణాలను తీసేందుకు శత్రువులు తరుముతున్నా కూడా వారిపై ఎలాంటి ప్రతీకారానికి పూనుకోలేదు. 'దేవా! నీవే వారిని శిక్షించు' అని వేడుకున్నాడు. మన ప్రాణాలను తీసేంత శత్రువులు మనకు లేరు. కొన్ని అపార్థాల వల్ల మనల్ని ద్వేషించవచ్చు, మనకు దూరం కావచ్చు. మనకు హానితలపెట్టవచ్చు కూడా. అయితేనేం మన యుద్ధ వీరుడు యేసుప్రభువే ఉన్నాడు. ఆయనే మననిమిత్తం యుద్ధాలు చేస్తాడు, పోరాడుతాడు. కాబట్టి అందరూ మారుమనసు పొందాలని మనవంతు కర్తవ్యంగా ప్రార్థిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పండ్ల పచ్చళ్ల రుచులు

దోర వెలక్కాయకి కాసింత జీలకర్ర, ఇన్ని పచ్చి మిరపకాయలు చేర్చి రోట్లో దంచితే.. నోరూరకుండా ఉంటుందా? పైనాపిల్‌ని ముక్కలుగా కోసి ఎవరైనా తింటారు. అదే ఎండుమిర్చి వేసి పచ్చడి చేసి చూడండి. ఇన్ని రోజులూ ఇలా ఎందుకు తినలేదా అనిపిస్తుంది. ఇవే కాదు పండ్లతో చేసే పచ్చళ్లు ఇంకా బోలెడు ఉన్నాయి. అందులో ఇవి కొన్ని..

మెదడు చురుగ్గా ఉండటానికీ, కిడ్నీలో ఏర్పడిన రాళ్ల నుంచి ఉపశమన పొందడానికీ దానిమ్మ గింజలు సాయపడతాయి. పచ్చి బొప్పాయి నెలసరి సమయంలో ఎదురయ్యే నొప్పిని తగ్గిస్తుంది. గొంతు ఇన్‌ఫెక్షన్ రాకుండా చూస్తుంది. పైనాపిల్ ఆర్థరైటిస్ సమస్య ఉన్న వారికి ఉపశమనం కలిగిస్తుంది.

## వెలక్కాయ పచ్చడి

**కావాల్సినవి :** పచ్చి వెలక్కాయ-ఒకటి, జీలకర్ర-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతి గింజలు-నాలుగు, పచ్చిమర్చి-రెడు, ఎండు మిరపకాయలు-నాలుగు, ఇంగువ-పావుచెంచా, ఉప్పు-తగినంత, బెల్లం-కొద్దిగా, పసుపు-పావుచెంచా, నూనకె-రెండు చెంచాలు, కరివేపాకు-రెబ్బ.

**తయారీ :** వెలక్కాయ గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో నూనె పోసి అందులో ఎండు మిర్చి మెంతి గింజలు, ఇంగువ, జీలకర్ర, పచ్చిమర్చి, మినపప్పు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. నూనె తప్పించి తక్కిన తిరగమోత గింజలని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ మిగిలిన నూనెలో వెలక్కాయ గుజ్జువేసి మూతపెట్టి మగపెట్టుకోవాలి. పచ్చిగా ఉంటే కొద్దిగా నీళ్లు, ఉప్పు వేస్తే త్వరగా మగ్గిపోతుంది. మిక్సీ లేదా రోట్లో ముందుగా తిరగమోత గింజలని దంచి ఆ తర్వాత వెలక్కాయ గుజ్జు వేసి రుబ్బుకోవాలి. నెఇయ్య వేసుకుని తింటే అన్నంలోకి చాలా బాగుంటుంది.



## పచ్చి బొప్పాయితో..

**కావాల్సినవి :** పచ్చి బొప్పాయి-ఒకటి, నిమ్మరసం- అరకప్పు, కారం-అరకప్పు, ఉప్పు-పావుకప్పు, ఆవపిండి-పావుకప్పు, తాలింపుకోసం, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లిరెబ్బలు-ఐదారు, కరివేపాకు-రెబ్బ, నూనె-అరకప్పు, మెంతులు-చెంచా.

**తయారీ :** పచ్చి బొప్పాయిని చెక్కుతీసి తడిలేకుండా తుడిచి చిన్నముక్కలుగా కోసి ఎండోల పదినిమిషాలపాటు పెట్టుకోవాలి. తర్వాత స్టౌ వెలిగించి కడాయిలో మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించి మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక పాత్రలో తరిగిన బొప్పాయి ముక్కలు, నిమ్మరసం, కారం, ఆవపిండి, ఉప్పు వేసికలపాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి కడాయి పెట్టి, మొత్తం నూనె వేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు, పసుపు వేసి వేగనివ్వాలి. ఇందులోనే.. వెల్లుల్లి రెబ్బల్ని కచ్చానపచ్చాగా దంచి వాటిని కూడా ఇదే నూనెలో వేసి బాగా వేగనివ్వాలి. ఆ తర్వాత స్టౌ కట్టేసి పోపుని చల్లారనివ్వాలి. దీన్ని మనం ముందుగా కలిపి పెట్టుకున్న మిశ్రమంలో వేసుకుని బాగా కలపాలి. ఇది వెంటనే కన్నా.. రెండు రోజులు ఊరితే బాగుంటుంది.



## జామకాయతో....

**కావాల్సినవి :** దోర జామకాయలు-మూడు, పచ్చిమర్చి-ఆరు, చింతపండు గుజ్జు-చెంచాన్నర, ఎండు మిరపకాయలు-నాలుగు, ఉప్పు-తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఇంగువ పావుచెంచా చొప్పున, నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లిరెబ్బలు-నాలుగు.

**తయారీ :** ముందుగా జామకాయల్ని శుభ్రం చేసి సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక అంఉలో నిలువుగా చీల్చిన పచ్చిమర్చి వేసి వేయించుకోవాలి. ఇందులోనే జీలకర్ర, మినపప్పు, ధనియాలు కూడా వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో రెండు చెంచాల నూనె వేసి అదులో జామ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఇందులోనే చింతపండు గుజ్జు కూడా వేసి మగ్గనివ్వాలి. ఇప్పుడు రోట్లో ముందుగా వేయించి పెట్టుకున్న జీలకర్ర, పచ్చిమర్చి, ధనియాలు, మినపప్పు మిశ్రమాన్ని రుబ్బుకోవాలి. అవి నలిగాక మగ్గిన జామకాయ ముక్కల్ని వేసి రుబ్బుకోవాలి. అప్పుడు స్టౌపైన కడాయి పెట్టి అందులో ఎండుమిర్చి, ఆవాలు, ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు వేసి తాలింపు పెట్టుకుంటే సరిపోతుంది. అన్నలోకి బాగుంటుంది.



## దానిమ్మ ఊరగాయ..

**కావాల్సినవి :** దానిమ్మ గింజలు - కప్పు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, జీలకర్ర-అరచెంచా, కారం- అరచెంచా, నూనె-రెండు చెంచాలు, ఆవాలు-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా కడాయిలో జీలకర్రని పొడిగా వేయించుకోవాలి. రోట్లో లేదా మిక్సీలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్రని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో దానిమ్మ గింజలు, జీలకర్ర-వెల్లుల్లిపొడి, ఉప్పు, కారం వేసి కలపాలి. స్టౌ వెలిగించి. ఒక పాన్‌లో నూనెపోసి వేడయ్యాక ఆవాలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తాలింపు చల్లారాక సిద్ధం చేసుకున్న దానిమ్మ గింజలపై వేసుకుంటే పచ్చడి సిద్ధం. దోసెల్లోకి బాగుంటుంది.



## పైనాపిల్‌తో..

**కావాల్సినవి :** పైనాపిల్-ఒకటి, ఉప్పు,కారం, మిరియాలపొడి-తగినంత, వేయించిన చిల్లీఫ్లేక్స్-చెంచా, కాల్చిన వెల్లుల్లి రెబ్బలు-ఐదు, ఆవనూనె-చెంచా, కొత్తమీర తరుగు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమర్చి-రెండు చెంచాలు, పంచదార-చెంచా (పైనాపిల్ మరీ పుల్లగా ఉంటే అవసరం అవుతుంది), చాట్‌మసాలా-చెంచా, దానిమ్మ గింజలు-చెంచా.

**తయారీ :** పైనాపిల్ పచ్చగా ఉంటే ఒకటిరెండు రోజుల ఎండలో పెడితే పండిపోతుంది. దాని చెక్కుతీసి ముక్కలుగా కోసం పక్కన పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై నుండే పొట్టు తీసేసి గ్యాస్‌పొయ్యమీదకాని గ్రిల్‌మీద కాల్చుకోవాల. దీనివల్ల పచ్చడికి చక్కని స్మోకీ రుచి అబ్బుతుంది. ఇప్పుడొక పాత్రలో అనాస ముక్కలు, ఉప్పు, మిరియాలపొడి, కారం, చిల్లీఫ్లేక్స్, సన్నగా తరిగిన పచ్చిమర్చి, కొత్తిమీర, చల్లార్చిన వెల్లుల్లి రెబ్బలు, చాట్‌మసాలా, దానిమ్మ గింజలు, చివరిగా ఆవనూనె వేసికలపాలి. వీటిన్నింటినీ చెంచాతోకానీ, చేత్తోకానీ మెదిపి ఓ పదినిమిషాల తర్వాత తింటే అద్భుతంగా ఉంటుంది. ❑



## పులియబెట్టే మూతలు..

కొంతమంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్టడానికి మూత అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి.



## చెలి చిట్కా

- ఎండు మిరపకాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా కోయాల్సి వచ్చినప్పుడు ముందుగా చేతులకు కొద్దిగా నూనె రాసుకుంటే చేతులు మండవు.
- పుదీనా, కొత్తమీర చట్నీ చేసేటప్పుడు అందులో కొద్దిగా పెరుగు వేస్తే రుచిగా ఉంటుంది. ❑



## మరోసారి తండ్రి కాబోతున్న కోహ్లీ

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రికాబోతున్నట్లు తెలుస్తోంది. ఆతని సతీమణి బాలివుడ్ హీరోయిన్ అనుష్కశర్మ రెండోసారి గర్భం దాల్చినట్లుప్రచారంజరుగుతోంది. తమ రెండో బిడ్డకు సంబంధించి కోహ్లీ అనుష్కశర్మలు త్వరలోనే అధికారిప్రకటన చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. ముంబయిలోని ఒక గైనకాలజీ క్లినిక్‌కు వచ్చినట్లు ఒక జాతీయ ఛానెల్ వెల్లడించింది. ఫోటోలు తీయవద్దని, త్వరలోనే అధికారిక ప్రకటనచేస్తామని జర్నలిస్టును కోహ్లీప్రత్యేకించి కోరినట్లు సమాచారం. గర్భం దాల్చడంవల్లనే అనుష్క కోహ్లీతోకలిసి క్రికెట్‌పర్యటనలకు వెళ్లడంలేదని మీడియాకుసైతం దూరంగా ఉంటున్నదని ప్రచారంజరుగుతోంది. అయితే ఈ వార్తలు రావడం ఇదే తొలిసారికాదు. గతంలోకూడా అనేకసార్లు వచ్చాయి. 2021లో పాప జన్మించింది. ఆమెకు వామికా అని పేరుపెట్టారు. వన్డే ప్రపంచకప్‌పోటీల్లో విరాట్ బిజీ కాగా అనుష్క తన కుమార్తె వామికాతో గడుపుతున్నది. సినిమాలు కూడాకొన్నింటిని వదిలేసిందని వినికిడి.




## టెన్నిస్‌లో బోపన్న,రుతుజ జోడీకి స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో టెన్నిస్ విభాగంలో భారత్ తొలి బంగారుపతకం సొంతంచేసుకుంది. మిక్స్‌డ్ డబుల్ల్సో రోహన్ బోపన్న, రుతుజ భోసలే ఫైనల్‌లో తైపీకి చెందిన సంగ్ లియాంగ్ జోడీపై 2-6, 6-3,10-4 తేడాతో విజయం సాధించి గోల్డ్‌మెడల్‌చేజిక్కించుకుంది. మొత్తంగా భారత్ ఖాతాలోకి తొమ్మిదో స్వర్ణం వచ్చిచేరింది. అంతకుముందు షూటింగ్‌లో శరబ్‌జోత్‌సింగ్, దివ్య తడిగోల్‌జోడీ రజతపతకం సాధించింద.ఇ పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో భారత్‌కు పతకం వచ్చింది. ఇప్పటివరకూ షూటింగ్‌లో పతకాల సంఖ్య 19క4 చేరుకోగా అన్నిగేమ్స్ కలిపి మొత్తం టీమిండియా 35 పతకాలను సొంతంచేసుకుంది. ఇక పురుషుల బ్యాడ్మింటన్‌కూడా సెమీఫైనల్‌కు చేరింది. వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనాలు కూడా ఇప్పటికే పతకాలు ఖాంచేసారు. వాటిని స్వర్ణం వైపు నడిపించుకుంటున్నారు. టేబుల్‌టెన్నిస్‌లో మాత్రం భారత్‌కు నిరాశే ఎదురయింది. స్టార్ ప్లేయర్ మనికా భాత్రా సింగిల్స్‌లో ఓటమి పాలయింది. సాయంత్రం పురుషుల హాకీలో పాకిస్థాన్‌తో భారత్ తలపడుతోంది.

# ఇదేనా చివరి వన్డేప్రపంచకప్



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌జట్టులోకి అనూహ్యంగా వచ్చిన సీనియర్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఇదే తనకు చివరి ప్రపంచకప్ అని సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఆలస్యంగా జట్టులోకి పిలుపు వచ్చినందుకు బాధేమీ లేదని స్పష్టంచేసాడు. ఇంగ్లండ్‌తో వార్మప్‌మ్యాచ్‌కోసం గువాహతికి చేరిన అశ్విన్ ఆమట్లాడుతు నిజాయితీగా చెప్పాలంటేనేను వరల్డ్‌కప్ పిలుపు ఆలస్యంగా రావడంపై ఆలోచించనేలేదు. ప్రతిమ్యాచ్‌ను ఆస్వాదించడమే నాకు తెలుసు. మరీముఖ్యంగా గత నాలుగైదేళ్లుగా ఇలాంటి ఆటతీరునే ప్రదర్శించానన్నాడు. కాసేపు నాముందు కెమేరా పెట్టవద్దని మీడియా వ్యక్తికి చెప్పా.అప్పుడు సదరు వ్యక్తి దినేశ్‌కార్తిక్‌మిమ్మల్ని ఇంటర్వ్యూచేస్తున్నాడని, ఆ అవకాశం నేను ఇచ్చాఅని చెప్పాడు. వరల్డ్‌కప్ జట్టులో ఉండటం సంతోషంగానే ఉన్నా ఒత్తిడికూడా అదేస్థాయిలో ఉంటుందన్నాడు. ఇపుడు ఈటోర్నీలోకూడా తాను ఆస్వాదిస్తూనే ఆడాలని,అప్పుడే మెరుగయిన ఆటతీరును ప్రదర్శించగలనని ఇదే నా చివరి వరల్డ్‌కప్ కావచ్చని అన్నాడు. అందుకే ప్రతిక్షణం ఆస్వాదించి జట్టును విజేతగా నిలిపేందుకు తన వంతుప్రయత్నంచేస్తానని అందరూ నేనేదో జోక్‌చేసానని అనుకోవచ్చని, కానీ జీవితమంటేనే ఎన్నో ఆశ్చర్యాలు ఉంటాయని, ఈరోజు నేను ఇక్కడ ఉంటానని ఎవరూ అనుకుని ఉండరేమో కూడా. పరిస్థితులు అలా మారిపోతుంటాయని, జట్టుమేనేజ్‌మెంట్ నాపై చూపిననమ్మకం నిరూపించుకోడానికి ప్రయత్నిస్తానని, ఒత్తిడిని అధిగమించి రాణించడమే ఇలాంటి మెగా టోర్నీల్లో కీలకమని అశ్విన్ అన్నాడు.

## షూటింగ్‌లో టీనేజర్ల హవా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ అయినా ఆసియా క్రీడలు అయినాసరే కామన్వెల్త్‌లో పాల్గొన్నా ప్రపంచ ఛాంపియన్‌షిప్ అయినాసరే కొన్నేళ్లుగా భారత్ విరివిగా పతకాలు తెస్తున్న ఏకైక క్రీడ షూటింగ్. అభినవ్ బింద్రా 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో ఈ గేమ్‌లో స్వర్ణం గెలిచి రికార్డు సాధించాడు. అప్పటినుంచి షూటింగ్‌లోభారత్ ఒక్కసారిగాపెరుగుతూ వచ్చింది. ఒకరివెంట ఒకరు ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. తాజాగా ఆసియా క్రీడల్లో భారత షూటర్ల ప్రదర్శన అలాగే ఉంది. ముఖ్యంగా టీనేజర్ల జోరు ఎక్కువ ఉంది. మన షూటర్లు చెలరేగిపోతున్నారు. ప్రపంచ రికార్డుస్థాయి పతకాలను సాధిస్తున్నారు. పోటీల ఆరోరోజునాటికి భారత్ సాధించి పతకాల్లో సగం పతకాలు షూటింగ్ లోనే వచ్చాయి. నెగ్గిన 18 పతకాల్లో ఆరు స్వర్ణం, ఏడు రజతం, ఎనిమిది కాంస్యం ఉన్నాయి.

ఇషాసింగ్, పాలక్, మనుబాకర్, రమితజిందాల్, రుద్రాంక్ష పటేల్, పాలక్ లాంటి షూటర్లు ఈపతకాలుసాధించినవారిలో ఉన్నారు. తెలంగాణ యువతి ఇషాసింగ్ ఈగేమ్‌లో చెలరగిపోతోంది. ఆమె ఏకంగా నాలుగు పతకాలుసాధించింది. 25 మీటర్ల పిస్టల్ టీమ్‌లో స్వర్ణం గెలిచిన ఆమెఓ ఇదే ఈవెంట్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించింది. తర్వాత పది మీటర్ల ఎయిర్‌పిస్టల్‌టీమ్ వ్యక్తిగత విభాగాల్లో రజతం గెలిచింది. గతంలోకూడాప్రపంచకప్‌లో అదరగొట్టేప్రదర్శనచేసింది. ఇక ఒలింపిక్స్ తన లక్ష్యం అని చెపుతోంది.

## పాక్‌క్రికెటర్ షాదాబ్ ఇంటవిషాదం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌క్రికెటర్ షాదాబ్‌ఖాన్ ఇంట్లో విషాదంచోటుచేసుకుంది. ఆయన మేనత్త కన్నుమూసింది. ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌వచ్చిన షాదాబ్ తన మేనత్త చనిపోయిందనే సమాచారం తెలిసిందని ఎక్స్ ఖాతాలో తెలిపాడు. ఆమె ఆత్మశాంతికోసం ప్రార్థనలు చేయాలని అభిమానులను కోరాడు.

ఆమె ఎలా చనిపోయిందన్న వివరాలను షాదాబ్ వెల్లడించలేదు. మీ మేనత్త ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటున్నామనంటూ షాదాబ్ ట్వీట్‌పట్ల ఫ్యాన్స్ విరివిగా స్పందించారు. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌చేరుకుంది. ప్రస్తుతం పాక్ క్రికెటర్లు హైదరాబాద్‌లోనే ఉన్నారు.

నవంబరు 19వరకూ షాదాబ్ భారత్‌లోనే ఉండే అవకాశం ఉంది. కొద్దిగంటల్లోనే హైదరాబాద్‌లోనిర్వహించినన రపపంచకప్ ఈవెంట్‌లో సంజూశాంసన్‌తోకలిసి షాదాబ్‌ఖాన్ పాల్గొన్నాడు.

అలాగే న్యూజిలాండ్ జట్టుతో పాకిస్థాన్ జట్టు పోటీపడిన వార్మప్ మ్యాచ్‌లోకూడా షాదాబ్ పాల్గొన్నాడు. ఈమ్యాచ్‌లో షాదాబ్ ఖాన్ స్పిన్ ఆల్‌రౌండర్ బౌలింగ్‌కు రాలేదు.

## స్క్వాష్‌లో పాక్‌పై భారత్ గెలుపు

### భారత్ ఖాతాలో మరో స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో భారత పతకాలజోరు కొనసాగుతోంది. పురుషుల స్క్వాష్ విభాగంలో చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. దీనితో స్క్వాష్‌లో తొలి స్వర్ణం గెలిచింది ఒకానొకదశలో భారత్ రజతానికే పరిమితం అవుతుందనిపించింది. కీలక రౌండ్‌లో భారత ప్లేయర్ అభయ్‌సింగ్ చివరివరకూ పోరాడి గెలిపించాడు. ఐదు గేమ్‌లలో భారత్ పాక్ చెరో రెండేసి విజయాలు సాధించడంతో చివరి రౌండ్ కీలకం అయింద.ఇ చివరిపోరాటంలో పాక్‌ప్లేయర్ నూర్‌జమాన్‌పై అభయ్ 12-10 పాయింట్లతో గెలిచాడు. దీనితో భారత్ 3-2 తేడాతో పాక్‌ను ఓడించి స్వర్ణం సాధించింది. భారత్ చివరిసారిగా స్క్వాష్‌లో 2014 ఆసియాక్రీడల్లో గెలిచింది. మొత్తంగా ఇవాళ టీమ్ ఇండియాకు ఇది రెండో బంగారుపతకం. టెన్నిస్‌లో రోహన్, రుతుజ జోడీమిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణం సాధించారు. ప్రస్తుతం భారత్ ఖాతాలో మొత్తం 36 పతకాలున్నాయి. ఇందులో పది స్వర్ణం, 13 రజతం, 13 కాంస్యపతకాలున్నాయి. దీనితోపతకాల పట్టికలో నాలుగోస్థానంలో కొనసాగుతోంది. భాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాలు మరింతగాపెరిగే అవకాశం ఉంది.

# వాణిజ్యం

## కస్టమర్లకు నచ్చిన బ్యాంకు కార్డులు జారీ

**ముంబై, సెప్టెంబరు 30:** అక్టోబరు 1 నుంచి బ్యాంకు కార్డుల ఎంపికలో వినియోగదారులు వారి ఇష్టం ప్రకారం పేమెంట్ నెట్‌వర్క్‌ను ఎంచుకోవచ్చు. డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డుల కోసం వీసా, మాస్టర్ కార్డు, రూపే వంటి నచ్చిన వారిని పేమెంట్ ఆప్షన్‌గా ఎంచుకునే సదుపాయాన్ని ఇచ్చారు. దీనికి సంబంధించిన నిబంధనల గురించి భారతీయ రిజర్వ్ బ్యాంకు గతంలో నోటిఫికేషన్ జారీ చేయగా, తాజాగా ఇది అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. ఇక మీదట వినియోగదారులకు ఇవ్వాల్సిన కార్డులను బ్యాంకులు నిర్ణయించవు. వినియోగదారులు వారు నచ్చిన కార్డులను ఎంపిక చేసుకోవచ్చు. ఇంతకుముందు బ్యాంకులు, కార్డులు జారీ చేసేటప్పుడు ఒకే విధమైన కార్డులను ఇవ్వడానికి కొన్ని ప్రత్యేక ఒప్పందాలను చేసుకున్నట్లు సమాచారం. కస్టమర్లకు నచ్చినటువంటి పేమెంట్ కార్డును ఎంచుకునే అవకాశం ఇవ్వాలని పలువురి నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దీంతో ఆర్‌బిఐ ఈ కొత్త రూల్స్‌ను తెచ్చింది. దీని ప్రకారం, బ్యాంకులు ఒకటి కంటే ఎక్కువ కార్డులను జారీ చేయాలి. అందులో నుంచి కస్టమర్లకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోవచ్చు. కార్డు నెట్‌వర్క్ పోర్టబిలిటీ ప్రకారం, బ్యాంకులు తమ వ్యాపార నమూనాలలో మార్పులు చేయాల్సి ఉంటుందనినిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పెద్ద బ్యాంకులు ఈ మార్గదర్శకాలకు




అనుగుణంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ నెట్‌వర్క్‌లలో కార్డులను జారీ చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే దారిలో మిగతా బ్యాంకులు కూడా పయనించనున్నాయి.

## ఇక చౌక ధరకే పచ్చి శనగపప్పు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం దగ్గర బియ్యం, గోధుమలే కాదు, ఇంకా చాలా రకాల ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు స్టాక్ ఉన్నాయి. కొన్నింటిని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. అయినా ఇంకా చాలా ఉంటున్నాయి. అందుకే కేంద్రం అలాంటి వాటిని ప్రజలకు కాస్త తక్కు ధరలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఆ క్రమంలో స్టాక్ బాగా ఎక్కువగా ఉన్న పచ్చి శనగపప్పును కేంద్రం సబ్సిడీకి ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ బాధ్యతను హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం (హెచ్‌ఎసిసి)కు అప్పగించింది. అక్టోబరు 1 నుంచి హాకా తక్కువ ధరకు పచ్చి శనగపప్పును అమ్మబోతోంది. భారత్‌దాల్ పేరుతో పచ్చిశనగపప్పు అమ్మకాలను హాకా చేపట్టనుంది. కేజీ రూ.60కి అమ్మనుంది. అదే 30 కేజీల బస్తా కొంటే 55కే ఇవ్వబోతోంది. ముందుగా తెలంగాణలో అమ్మనుంది. ముందుగా 20 శాతం సబ్సిడీపై అమ్మేందుకు హాకా రెడీ అయ్యింది. అక్టోబర్ 1న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ సేల్స్ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో కేజీ పచ్చి శనగపప్పు ధర రూ.90 దాకా ఉంది. ఈ హాకా తెలంగాణలో మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో



సంచార వాహనాల ద్వారా పచ్చి శనగపప్పును అమ్మనుంది. తెలంగాణలో అమ్మేందుకు 200 ట్రాలీ ఆటోలను రెడీ చేసుకుంది. సామాన్య ప్రజలే కాదు, ట్రస్టులు, జైళ్లు, ధార్మిక సంస్థలు, పోలీసులకు కూడా తక్కువ ధరకు అమ్మనుంది. అలాగే ఎన్జీవోలు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, ఆస్పత్రులు, ఇ-కామర్స్ సైట్లు, షాపింగ్ మాల్స్, ప్రైమరీ కోపరేటివ్ సొసైటీలకు, సామూహిక కిచెన్‌లకు 30 కేజీల సంచులు అమ్మబోతోంది. ధర తగ్గుతుంది, కేజీకి రూ.30 దాకా సేవ్ అవుతుంది కాబట్టి దేశంలో ప్రజలు ఇప్పుడు పచ్చి శనగపప్పు వాడకాన్ని పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా శనగల పంటలు వేసే రైతులకు కూడా మేలు జరగనుంది.

## వేదాంత షేర్లకు డీమెర్జర్ ఎఫెక్ట్!

**ముంబై, సెప్టెంబరు 30:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా గ్రూప్ తన అల్యూమినియం, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, స్టీల్, ఫెర్రస్ మెటీరియల్స్, వేదాంత బేస్ మెటల్‌లను ఆరు వ్యాపారాలుగా విడదీసి మార్కెట్లో లిస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇలా డీమెర్జర్‌చేయడం ద్వారా సంస్థ వాల్యూయేషన్‌ను పెంచడం, వేగవంతమైన వృద్ధి, సామర్థ్యాన్ని




మరింతపెంచేందుకు వీలవుతుందని ఛైర్మన్ అనిల్ అగర్వాల్ ఓ ప్రకటనలో చెప్పారు. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని కంపెనీ భావిస్తోంది. అయితే వేదాంత తన కంపెనీలను విడదీయడం వల్ల సెగ్మెంట్-ఆధారిత పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. కంపెనీలను విడదీసినప్పటికీ, దాని వాటి ప్రాథమికఒక అంశాలు అలాగే ఉంటాయని కూడా వారు తెలిపారు. ప్రాఫిట్‌మార్ట్‌సెక్యూరిటీస్ రీసెర్చ్ హెచ్ అవినాష్ గోరక్షకర్ మాట్లాడుతూ, స్వల్పకాలానికి, స్టాక్‌లో కొంత కదలిక ఉండవచ్చు, కానీ మధ్యస్థం నుంచి దీర్ఘకాలికంగా చూస్తే వేదాంత షేర్లపై ప్రభావం ఉండదని అన్నారు. మార్కెట్ ముగిసిన తర్వాత వేదాంత నుంచి ఈ ప్రకటన రావడం వల్ల దీని ప్రభావం శుక్రవారం నాటి మార్కెట్లో పెద్దగా కనిపించలేదు. అయితే మంగళవారం మాత్రం ఈ నిర్ణయం కంపెనీ షేర్లలో ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ వ్యాపార సంస్థ వేదాంత గ్రూపుకు ప్రముఖ అనంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ గట్టి షాక్ ఇచ్చింది. దాని మాతృ సంస్థ వేదాంత రిసోర్సెస్ సీనియర్ అన్ సెక్యూర్డ్ బాండ్స్‌పై రేటింగ్ డౌన్ గ్రేడ్ చేసింది. రానున్న రోజుల్లో రుణ పునర్నిర్మాణం విషయంలో హై రిస్క్ ఎదుర్కోనుండడమే ఇందుకు కారణమని తెలిపింది. దీంతో షేర్ వాల్యూ తీవ్రత ఒడుదుడుకులకు గురైంది. ప్రస్తుత కమొడిటీ ప్రైసెస్ దృష్ట్యా వేదాంత రిసోర్సెస్ ఆపరేటింగ్ సబ్సిడరీలు క్యాష్ ఫ్లోస్ జనరేట్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేసింది. వేదాంత రిసోర్సెస్ అన్ సెక్యూర్డ్‌బాండ్స్ రేటింగ్‌ను మూడీస్ సిఎఎ3 నుంచి సిఎఎ2కు డౌన్ గ్రేడ్ చేసింది. వ్యవస్థాపకులు అనిల్ అగర్వాల్ కంపెనీ కార్పొరేట్ ఫ్యామిలీ రేటింగ్ కూడా సిఎఎ2 నుంచి సిఎఎ1కెజి తగ్గిస్తూ, నెగిటివ్ అవుట్ లుక్ కలిగి ఉన్నట్లు పేర్కొంది. దీంతో నిఫ్టీ100ఇండెక్స్‌లో వేదాంత టాప్ లూజర్‌గా మిగిలింది. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్లలోనూ వేదాంత స్టాక్ భారీ క్షీణత నమోదు చేసింది. తద్వారా ఫిబ్రవరి తర్వాత ఈ స్థాయిలో వరుసగా ఇన్ని రోజుల పాటు నష్టాలు మూటగట్టుకోవడం ఇదే తొలిసారి.


## ధరలు పెంచిన 'హీరో'

**ముంబై, సెప్టెంబరు 30:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటో కార్ప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ఎక్స్-షోరూం ధరల్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు అక్టోబరు 30 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే ఎంత శాతం మేర పెరుగుతుందనే అంశంపై పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వెహికల్స్‌ను మార్కెట్లో ఉన్న డిమాండ్, మోడల్స్ ఆధారం గా ఒక శాతం పెరిగే అవకాశం ఉందని సమా చారం. పెరిగిపోతున్న ధరలు, కాంపిటీషన్, ద్రవ్యోల్బణం కారణంగా వాహనాల ధరల్ని పెరుగుదలకు కారణ మని హీరోమోటోకార్ప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ తెలిపింది. ఇంతకుముందు కొత్తగా ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ కరిజ్మా ఎక్స్ఎంఆర్ ప్రమోషనల్ ఆఫర్ ముగిసిందున అక్టోబర్ 1 నుంచి ఎక్స్ షోరూం ధరను రూ.7వేలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హీరో కరిజ్మా ఎక్స్ ఎంఆర్ ప్రస్తుత బుకింగ్ విండక్ష రూ.1,72,900 ప్రారంభ ధరతో అందుబాటులో ఉంది. ఇది సెప్టెంబరు 30తో ముగియనుంది. ఇకపై పెంచిన ధరలతో సేల్స్ నిర్వహిస్తామని హీరో కంపెనీ ప్రతినిధులు తెలిపారు.




## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** క్యాసినోలు, బెట్టింగ్, గుర్రపు పందాలు, ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం పన్ను విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ గతంలో నిర్ణయించిన విషయం విదితమే. దీని అమలు తేదీని అక్టోబర్ 1గా పేర్కొంది. దీనికి సంబంధించి గేమింగ్ కంపెనీలకు నోటీసులు కూడా పంపారు. ఇకమీదట జిఎస్‌టి చట్టానికి అనుగుణంగా ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఇండియాలో రిజిస్ట్రేషన్ తీసుకోవడం, అలాగే 28శాతం పన్ను చెల్లించడం తప్పనిసరి. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందెం, క్యాసినోలపై 28శాతం జిఎస్‌టి విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ జులైలో ప్రకటించింది. కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేసేందుకు కేంద్ర జిఎస్‌టి, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి చట్టాలకు సవరణలను పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. ఈ నిబంధనలను అమలు చేయడానికి అక్టోబరు 1 అపాయింటెడ్ డేట్ అని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఇది అమల్లోకి వచ్చిన 6 నెలల తర్వాత ఫలితాలు ఎలా ఉన్నాయో సమీక్ష చేయనున్నారు. ఇంతకు ముందు ఆన్‌లైన్ గేమింగ్‌పై 18శాతం జిఎస్‌టి ఉండగా, ఇక అది 28శాతానికి చేరింది. భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల ఎక్కువ ఆదరణ ఉంది. 2025 నాటికి పరిశ్రమ రూ.41 వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా.




## టిసిఎస్ ఉద్యోగులకు షాక్

**ముంబై, సెప్టెంబరు 30:** ఉద్యోగులకు ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) భారీ షాక్ ఇచ్చింది. అక్టోబర్ 1, 2023 నుంచి హైబ్రిడ్ వర్క్‌కు స్వస్తి చెబుతున్నట్లు ఆ సంస్థ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్స్ పంపినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. హైబ్రిడ్ వర్క్‌కు గుడ్‌బై చెప్పిన టిసిఎస్ కార్యాలయాలకు వచ్చి పనిచేయాలని కోరింది. ఈ పరిణామంతో దేశీయంగా ఐటి విభాగంలో పనిచేస్తున్న మొత్తం 50 లక్షల మంది వర్క్‌ఫోర్స్ ఆఫీస్ నుంచి వర్క్ చేయాల్సి ఉంటుందని తెలిసింది. అయితే ఈ హైబ్రిడ్ వర్క్‌కు పూర్తి స్థాయిలో ముగింపు పలికే వరకు ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఈ సౌకర్యం కల్పిస్తుంటే పలు విభాగాల్లో మేనేజర్లుగా పనిచేస్తున్న పై స్థాయి సిబ్బంది మాత్రం వారానికి 5 సార్లు ఆఫీస్‌కు రావాల్సిందేనని టిసిఎస్ చెప్పినట్లు వెలుగులోకి వచ్చిన పలు నివేదికలు చెబుతున్నాయి. కంపెనీ ఫ్లెక్సిబిలిటీ/హైబ్రిడ్ పాలసీలను అలాగే కొనసాగించి అవసరమైన చోట మినహాయింపులు ఇస్తుంది. చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్ పంపగా, ఆ మెయిల్స్ ఏముందనే అంశంపై స్పష్టత వచ్చింది. యాజమాన్యం ఉద్యోగులకు పెట్టిన మెయిల్స్ అన్నీ విభాగాల ఉద్యోగులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. సెప్టెంబరు 1 నుంచి ఈ కొత్త నిబంధనల్ని అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు. అదే టిసిఎస్ సెప్టెంబరు 2022 నుంచి ఉద్యోగులు వారానికి మూడురోజులు కార్యాలయంలో పని చేయాల్సి ఉంటుంది. కాదు కూడదు అంటే సదరు సిబ్బందిపై తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని టిసిఎస్ హెచ్చరించింది. కాగా హైబ్రిడ్ వర్క్ ముగింపుపై పలు మీడియా సంస్థలు టాటాను సంప్రదించాయి. కానీ ఎలాంటి స్పందన రాలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.